సంపుటి 3, సంచిక 3

# న్యూ ఇండియా సమాచార్


ఆగస్టు 1-15, 2022
ఉచిత పంపిణీ కోసం

@NISPIBIndia ని అనుసరించండి




# సంప్రదాయానుగుణంగా జరుగుతున్న అభివృద్ధి, వారసత్వం


స్వాతంత్ర్య 75వ వార్షికోత్సవాన్ని అమృత మహోత్సవం రూపంలో నిర్వహించుకుంటున్న మన దేశం స్వర్ణశకం దిశగా ముందడుగు వేస్తున్నది. సుసంపన్న వారసత్వం, శరవేగంగా జరుగుతున్న అభివృద్ధి భారతదేశాన్ని ప్రపంచానికి సరికొత్త ఆశాజ్యోతిగా అగ్రస్థానాన నిలుపుతున్నాయి



# త్రివర్ణ పతాక రూపకర్తకు జాతి రుణపడి ఉంది

భారత జాతీయ జెండా – అదే త్రివర్ణ పతాకం. భారతదేశానికి గర్వకారణం, సముజ్వలం అయిన జాతీయ పతాకం మూడు వర్ణాలతో కూడినది. అంతేకాదు.. అది 130 కోట్లకు పైగా ప్రజానీకం ధైర్యం, పరాక్రమం, ప్రతిష్ట, ఆకాంక్ష, స్వచ్ఛతలకు సంకేతం. తొలినాళ్లలో ఈ జెండా రూపం ఇది కాదు. కాలక్రమంలో అది అనేక మార్పుచేర్పులకు లోనైంది. మనం ఇవాళ చూస్తున్న త్రివర్ణం పతాకం రూపకర్త పింగళి వెంకయ్య. ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణా జిల్లాలోగల ఒక గ్రామంలో 1876 ఆగస్టు 2న జన్మించిన పింగళి వెంకయ్యకు జాతీయ పతాకాన్ని రూపొందించే బృహత్తర బాధ్యతను మహాత్మాగాంధీ అప్పగించారు. ఆ తర్వాత 1921లో ఆయన పతాకం సిద్ధం చేశారు. అటుపైన 1931లో దీనికి కొన్ని మార్పులు చేశారు. చివరకు 1947 జూలై 22న భారతదేశం వాస్తవ పతాకానికి ఆమోదం తెలిపింది.

## త్రివర్ణ పతాక ప్రగతి రూపొందిన విధానం






"వీరులు, దేశభక్తులకు పుట్టినిల్లు ఆంధ్రప్రదేశ్. దేశం కోసం జాతీయ పతాకం రూపొందించిన పింగళి వెంకయ్య వంటి దేశభక్తులు ఎందరికో అది జన్మభూమి. అలాగే కన్నెగంటి హనుమంతు, కందుకూరి వీరేశలింగం పంతులు, పొట్టి శ్రీరాములు వంటి స్వాతంత్ర్య సమర యోధుల పోరుగడ్డ ఇది. - నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

# న్యూ ఇండియా సమాచార్

సంపుటి 3, సంచిక 3 ఆగస్టు 1-15, 2022

సంపాదకుడు
జైదీప్ భట్నాగర్,
ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్,
పత్రికా సమాచార కార్యాలయం,
న్యూఢిల్లీ

సీనియర్ కన్సల్టింగ్ ఎడిటర్
సంతోష్ కుమార్

సీనియర్ అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్
విభార్ శర్మ

అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్
అఖిలేష్ కుమార్
చందన్ కుమార్ చౌదరి

లాంగ్వేజ్ ఎడిటర్లు
సుమిత్ కుమార్ (ఇంగ్లీష్),
జయ్ ప్రకాశ్ గుప్తా (ఇంగ్లీష్)
అనిల్ పటేల్ (గుజరాతీ)
నదీమ్ అహ్మద్ (ఉర్దూ),
పౌలమి రక్షిత్ (బెంగాలీ)
హరిహర్ పాండా (ఒడియా)

సీనియర్ డిజైనర్
శ్యామ్ శంకర్ తివారి
రవీంద్ర కుమార్ శర్మ

డిజైనర్స్
దివ్యా తల్వార్, అభయ్ గుప్తా




13 భాషల్లో అందుబాటులో ఉన్న న్యూ ఇండియా సమాచార్ చదవడానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి
https://newindiasamachar.pib.gov.in/news.aspx

న్యూ ఇండియా సమాచార్ పాత సంచికలను చదవడానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి:
https://newindiasamachar.pib.gov.in/archive.aspx


'న్యూ ఇండియా సమాచార్' పై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేందుకు ట్విట్టర్ పై @NISPIBIndia అనుసరించండి.

## లోపలి పేజీల్లో

### అమృత మహోత్సవం నుంచి స్వర్ణశకం దాకా...










**కవర్ పేజీ కథనం**

స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రధాని అమృతోత్సవాన్ని ప్రజా భాగస్వామ్యంతో ఒక సంకల్పంగా మార్చి దేశాభివృద్ధికి ఎలా ఉత్తేజమిచ్చారో తెలుసుకుందాం. | 16-36


**గతంతో భవిష్యత్తు సంధానం**




7 దశాబ్దాలకు పైబడిన సుసంపన్న భారతీయ వారసత్వాన్ని ప్రతిబింబిస్తున్న ప్రధానమంత్రి సంగ్రహాలయ | 38-42


**నా మిత్రుడు షింజో అబె**




జపాన్ మాజీ ప్రధాని పద్మవిభూషణ్ షింజో అబె కన్నుమూతపై ప్రధానమంత్రి సంతాప సందేశం | 51-52

**సంక్షిప్త సమాచారం** | 4-5

**జాతిపిత ఆయనను 'జాతీయ కవి'గా కొనియాడారు**
ఈసారి 'వ్యక్తిత్వం' విభాగంలో మైథిలీ శరణ్ గుప్త్ పై కథనం చదవండి | 6-7

**ప్రగతి నవోదయం**
జమ్ము, కశ్మీర్: 3 సంవత్సరాల మార్పు | 8-11

**నమఃశివాయ**
దేవఘర్ ఎయిర్ పోర్ట్ సహా ఝార్ ఖండ్ కు అనేక పథకాలు | 12-13

**సెమీ కండక్టర్ చిప్ తయారీ కూడలి కానున్న గుజరాత్**
గాంధీనగర్ లో డిజిటల్ భారత వారోత్సవం నిర్వహణ | 14-15

**ముందు జాగ్రత్త ఆరోగ్య టీకా సహా మౌలిక వసతులకు-విద్యకు ప్రాధాన్యం**
మంత్రిమండలి సమావేశం కీలక నిర్ణయాలు | 37

**సార్వజనీనం, అణగారిన వర్గాలకు అభివృద్ధి పథం**
అరుణ్ జైట్లీ స్మారకోపన్యాసంలో ప్రధానమంత్రి ప్రసంగం | 45-46

**అభివృద్ధికి మరో కోణం అనుసంధానం**
బుందేల్ ఖండ్ ఎక్స్ ప్రెస్ వే కు ప్రధాని ప్రారంభోత్సవం | 47-48

**నైపుణ్యం నుంచి ఉపాధి దాకా..**
ఏడాదిలో ప్రధానమంత్రి దక్ష్ యోజన విజయం | 49-50



**ప్రచురణ, ముద్రణ సత్యేంద్ర ప్రకాష్,** ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్, బిఒసి బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్ & కమ్యూనికేషన్ తరఫున **ముద్రణ** ఇన్ఫినిటీ అడ్వర్టైజింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎఫ్‌బీడీ–వన్ కార్పొరేట్ పార్క్, 10వ ఫ్లోర్, న్యూఢిల్లీ–ఫరిదాబాద్ బోర్డర్, ఎన్‌హెచ్–1, ఫరిదాబాద్–121003.

**కమ్యూనికేషన్ చిరునామా, ఈ–మెయిల్ :** రూమ్ నెంబర్ –278, బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్ & కమ్యూనికేషన్, 2వ ఫ్లోర్, సూచనా భవన్, న్యూఢిల్లీ-110003 response-nis@pib.gov.in, **ఆర్ఎన్ఐ దరఖాస్తు నంబర్ :** DELTEL/2020/78829

# సంపాదకీయం

నమస్కారం,

"ఉత్స వేన్ బినా యస్మాత్ స్థాపనం నిష్ఫలం భవత్" అంటే- "వేడుకలేని కృషి, సంకల్పం విజయవంతం కావు" అని అర్థం. ఏదైనా సంకల్పం వేడుక రూపం దాల్చినపుడు.. లక్షలు, కోట్ల మంది సంకల్పాలు దానికి తోడైనపుడు వాటి శక్తి సమీకృతం అవుతుంది. ఆ తరహాలోనే స్వాతంత్ర్య అమృత మహోత్సవం ప్రజా భాగస్వామ్యాన్ని.. అంటే- "ప్రతి ఒక్కరి పాత్రను" ప్రోత్సహిస్తుంది. ఏ వేడుకకైనా ఈ స్ఫూర్తే కీలకం. ఇదే స్ఫూర్తితో భారత ప్రగతి పయనానికి ఊపునివ్వడం ద్వారా భారత స్వర్ణ శకం స్వప్నాన్ని సాకారం చేసే ప్రతిష్ఠాత్మక లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75వ స్వాతంత్ర్య వార్షికోత్సవానికి 'అమృత మహోత్సవం'గా నామకరణం చేశారు. ఒక పసివాడి మనసులో స్వాతంత్ర్య ఉద్యమ పోరాట స్ఫూర్తిని నింపితే, భారత దేశాభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేయగలడు.

ఆ దిశగానే మహోన్నతమైన మన దేశం ముందడుగు వేయడంలో ఈ 75వ స్వాతంత్ర్య వార్షికోత్సవాన్ని భారత ప్రభుత్వం ఒక విశిష్ట మైలురాయిగా మలచింది. ఇందులో భాగంగా సరికొత్త పథకాలు, కార్యక్రమాలు, పోటీలకు శ్రీకారం చుట్టింది. వీటి ద్వారా భవిష్యత్తు భారతం కోసం వివిధ పథకాలకు కొత్త రూపం ఇవ్వాలని సంకల్పించింది. మనం 25 ఏళ్ల తర్వాత అంటే- 2047లో స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాలు నిర్వహించుకునే నాటికి భారతదేశం ప్రతి రంగంలోనూ ప్రపంచంలో అగ్రస్థానంలో ఉండాలన్నదే దీని లక్ష్యం. రాబోయే 25 ఏళ్ల అమృత కాలంలో ఈ లక్ష్య సాధన కోసం అమృత యాత్ర ప్రారంభమైంది. అలుపెరుగని ఈ పయనంలో సరికొత్త స్వావలంబన ప్రమాణాల సృష్టికి భారతదేశం దీక్షబూనింది. రేపటి నవ భారతానికి సుసంపన్న, ఉజ్వల వారసత్వం దిశగా ఈ ప్రగతి ప్రయాణం ఇప్పటికే తనదైన ముద్రవేసింది.

ఈ ఆగస్టు 15న మనం 75 వారాల అమృత మహోత్సవం పూర్తి చేసుకుంటున్నాం. ఈసారి స్వాతంత్ర్య వేడుకలను అమృత సంకల్ప కాలంగా మార్చడంలో భారతదేశం ప్రతి ఒక్కరి భాగస్వామ్యాన్ని ఎలా ప్రోత్సహించిందో వివరించడమే ఈ స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక సంచిక ముఖపత్ర కథనం ధ్యేయం.

ఈ సంచికలో జాతీయ కవి, సాహితీ దిగ్గజం మైథిలీ శరణ్ గుప్త్, ప్రధానమంత్రి సంగ్రహాలయంపై కథనాలను చదవండి. వీటితోపాటు ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్ము, కశ్మీర్ లో గత మూడేళ్లుగా ప్రగతి వికాసం, భయానక విభజన సంస్మరణ దినం, ప్రధానమంత్రి దేశానికి అంకితం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు... తదితరాల గురించి కూడా చదవండి.

రండి... 75 సంవత్సరాల స్వాతంత్ర్యం, ఐక్యత, అభివృద్ధి, ప్రజాస్వామ్యాలను వేడుక చేసుకుందాం!

**హిందీ, ఇంగ్లీషు సహా 11 భాషల్లో పత్రికను**
**చదవండి/డౌన్ లోడ్ చేసుకోండి.**

**https://newindiasamachar.pib.gov.in/**

**(జైదీప్ భట్నాగర్)**

# మెయిల్ బాక్స్




నేను న్యూ ఇండియా సమాచార్ క్రమం తప్పకుండా చదువుతాను. ఎంతో పొందికతో, అద్భుతంగా అందించే ఈ కథనాలు చదివితే మన రచనా సామర్థ్యం కూడా మెరుగుపరచుకోగలం. సామాజిక, ఆర్థిక, రాజకీయ, చారిత్రక, విదేశీ సంబంధాల్లోని భిన్న కోణాలపై వర్తమాన అంశాల పరిజ్ఞానం ఇందులో లభిస్తుంది.

**హన్వంత్ సింగ్ రాథోడ్**
hanwantsinghrathore0@gmail.com

మొదటిసారిగా 'న్యూ ఇండియా సమాచార్' చదివే అవకాశం లభించింది. ఇది గొప్ప, ప్రత్యేక శైలితో ముద్రించబడింది. సందర్భోచితం కాని కథనం ఈ మొత్తం సంచికలో ఒక్కటి కూడా లేదు. పత్రికలో సంపాదకత్వ నైపుణ్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ పత్రిక తప్పకుండా మరింత ప్రశంసలు పొందగలదని నేను విశ్వసిస్తున్నాను. ఇదే నాణ్యతను సదా కొనసాగించాలని కోరుతున్నాను.

**వినయ్ తట్టే**
vinay.thattey@gmail.com

గౌరవనీయులైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రగతిశీల నాయకత్వాన ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభాగల భారతదేశం నైపుణ్యాభివృద్ధికి కొత్త దిశను నిర్దేశించింది. దేశంలోని యువతరం తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకుంటూ తమ అభివృద్ధికి, ముందడుగుకు తామే బాటలు వేసుకుంటున్నారు. 'నైపుణ్య భారతం పథకం' ఏడేళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఆ ప్రయాణాన్ని "న్యూ ఇండియా సమాచార్" జూలై 1-15 సంచిక ముఖపత్ర కథనం రూపంలో సంపాదక బృందం అందంగా ప్రచురించింది. రక్షణ రంగంలో నియామకాలకు బాటలు వేసే కొత్త వ్యవస్థకు మంత్రిమండలి ఆమోదం, అమృత మహోత్సవం, కోవిడ్ పై యుద్ధం, ప్రధాని మోదీ బహూకరించిన వివిధ అభివృద్ధి పథకాల సమాచారం కూడా ఈ సంచికలో చేర్చబడింది. ఈ దిశగా సంపాదక బృందం చేసిన కృషిని అభినందిస్తున్నాను.

**చౌదరి శక్తి సింగ్**
shaktisinghadv@gmail.com

న్యూ ఇండియా సమాచార్ జూలై 1-15 సంచిక అందింది. ఇది గొప్ప పత్రిక.. దీన్ని ఆద్యంతం చదవడానికి ప్రయత్నిస్తాను. ఈ సంచికలో నైపుణ్యాభివృద్ధిపై ప్రధానంగా దృష్టి సారించిన ముఖపత్రం కథనం నాకెంతో నచ్చింది. దీంతోపాటు 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' విభాగంలో స్వాతంత్ర్య సమర యోధుల గాథను చదవడం ద్వారా కొత్త శక్తి పొందినట్లు అనిపించింది. డిజిటల్ ఇండియాసహా పత్రికలోని అన్ని కథనాలూ అద్భుతంగా ఉన్నాయి.

**సురభి స్నేహ**
snehasurabhi5@gmail.com

**@NISPIBIndia** అనుసరించండి

**ఉత్తర ప్రత్యుత్తరాల చిరునామా: రూమ్ నంబర్-278, బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్ అండ్ కమ్యూనికేషన్, సెకండ్ ఫ్లోర్, సూచనా భవన్, న్యూఢిల్లీ - 110003**

**e-mail Address: response-nis@pib.gov.in**



## అంతర్జాతీయ విపణిలో భారత్ బొమ్మలు

# ఫలించిన ప్రధాని విజ్ఞాపన; భారత్ బొమ్మల ఎగుమతులు 61 శాతం పెరుగుదల

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2020 ఆగస్టు నాటి తన 'మన్ కీ బాత్' ('మనసులో మాట') కార్యక్రమంలో- "ప్రపంచవ్యాప్త బొమ్మల పరిశ్రమ విలువ రూ.7 లక్షల కోట్లు. కానీ, ఇందులో భారతదేశం వాటా చాలా స్వల్పం. గొప్ప వారసత్వం, సంప్రదాయం, వైవిధ్యంతోపాటు యువ జనాభా అధికంగాగల మన దేశం వాటా ఇంత తక్కువగా ఉండటం మనకెంతో విచారకరం. ఈ విషయంలో మనం మరింత ముందడుగు వేయాలి" అంటూ ప్రజల్లో కదలిక తెచ్చారు. ప్రధాని విజ్ఞాపనతో భారత బొమ్మల పరిశ్రమ స్వావలంబనలో కొత్త అధ్యాయం మొదలైంది.

దేశంలో తొలిసారి ఏర్పాటు చేసిన 'బొమ్మల కొలువు' (టాయ్ కాథాన్) ప్రదర్శన నెల రోజులపాటు సాగింది. అలాగే 100 శాతం విదేశీ పెట్టుబడులకు ఆమోదం లభించింది. బొమ్మల తయారీ సముదాయాలు, విదేశీ బొమ్మల దిగుమతిపై అనివార్య ధ్రువీకరణ, భారత బొమ్మల తయారీలో ఆవిష్కరణలు, డిజిటల్ క్రీడల రంగంలో నవోదయం వంటి పరివర్తనాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి. ఈ చర్యల ఫలితాలు ఇప్పుడు ప్రస్ఫుటం అవుతున్నాయి. ఈ మేరకు 2018-19లో భారతదేశం 371 మిలియన్ డాలర్ల విలువైన బొమ్మలు దిగుమతి చేసుకోగా, 2021-22కల్లా ఇది 70 శాతం పతనమై కేవలం 110 మిలియన్ డాలర్లకు దిగివచ్చింది. మరోవైపు 2018-19లో 202 మిలియన్ డాలర్లుగా ఉన్న భారత బొమ్మల ఎగుమతులు 2021-22 నాటికి 61 శాతం పెరిగి, 326 మిలియన్ డాలర్ల స్థాయికి దూసుకెళ్లాయి.

# జాతీయ భద్రతను బలోపేతం చేసిన కృత్రిమ మేధస్సు

## 75 కృత్రిమ మేధ ఆధారిత ఉత్పత్తులు ప్రారంభం

భవిష్యత్తు యుద్ధాలలో కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత రక్షణ ఉత్పత్తులు కీలకం కానున్నాయి. ఈ వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుని 2018లో కృత్రిమ మేధస్సుపై కార్యాచరణ బృందం ఏర్పాటు చేయబడింది. రక్షణ రంగంలో కృత్రిమ మేధస్సును ప్రోత్సహించే వ్యూహం రూపకల్పన ఈ బృందం బాధ్యత. రక్షణ రంగంలో స్వావలంబన దిశగా భారతదేశంలో తయారీకి ప్రాధాన్యం ఇవ్వబడింది. అటుపైన ఆవిష్కరణలకు ప్రోత్సాహంలో భాగంగా అంకుర సంస్థలకు, విదేశీ పెట్టుబడులకు అవకాశం కల్పించబడింది. ఫలితంగా భారత రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు పెరిగాయి. దీంతోపాటు భారత సైన్యానికి అత్యాధునిక ఆయుధ పరికరాల కొరత తీరింది. దేశం నుంచి 2021-22 ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఎగుమతులు అత్యధికంగా నమోదై రూ.13,000 కోట్లకు చేరాయి. ఈ ఎగుమతులలో ప్రైవేటు రంగం వాటా 70 శాతం కాగా, ప్రభుత్వ రంగం వాటా 30 శాతంగా ఉంది. ఈ నేపథ్యంలో జులై 11న కృత్రిమ మేధస్సు ఆధారిత 75 ఉత్పత్తులు లేదా సాంకేతిక పరిజ్ఞానాలను రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ప్రారంభించారు. వీటిలో కృత్రిమ మేధ వేదికగాగల స్వయంప్రతిపత్తి/మానవరహిత/రోబోటిక్ వ్యవస్థలు, బ్లాక్ చైన్ ఆధారిత యాంత్రీకరణ, కమ్యూనికేషన్లు, కమాండ్, కంట్రోల్, కంప్యూటర్-నిఘా-అంతరిక్ష నిఘా, సైబర్ భద్రత, మానవ ప్రవర్తన విశ్లేషణ, మేధో పర్యవేక్షక వ్యవస్థలు, స్వయంప్రతిపత్తిగల మారణాయుధ వ్యవస్థలు, రవాణా-సరఫరా వ్యవస్థల నిర్వహణ ఉత్పత్తులు, వ్యవస్థలు వగైరాలున్నాయి.





## కొత్త పార్లమెంటు భవనం పై జాతీయ చిహ్నం అశోక స్తంభం ఆవిష్కరణ

భారత్ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం కాగా, పార్లమెంటు దానికి ఆలయం. ఈ కొత్త పార్లమెంటు భవనం, సెంట్రల్ విస్టా రూపురేఖలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సూచించారు. నవ, స్వయం సమృద్ధ భారతదేశం మౌలిక ఆలోచన విధానాన్ని ప్రతిబింబించే రీతిలో ఈ భవన నిర్మాణం ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో జూలై 11న ఈ కొత్త భవనం పైకప్పుమీద ఏర్పాటు చేసిన భారత జాతీయ చిహ్నం అశోక స్తంభాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. కాంస్యంతో తయారు చేసిన ఈ జాతీయ చిహ్నం 21 అడుగుల పొడవు, 9500 కిలోల బరువు, 3.3-4.3 మీటర్ల చుట్టుకొలతతో ఉంటుంది. నవ భారతం ఆకాంక్షలు ఈ కొత్త పార్లమెంట్ భవనం ద్వారా నెరవేరుతాయి. మరోవైపు ఈ జాతీయ చిహ్నం భారతదేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమాధికారాల పరిరక్షణ దిశగా మనకు సదా ఉత్తేజమిస్తూనే ఉంటుంది.


## భారతదేశంలో మధుర విప్లవం: అత్యధికంగా తేనె ఉత్పత్తి చేసే 10 దేశాలలో భారత్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన దేశంలోని రైతుల ఆదాయం పెంచడంలో భాగంగా సంప్రదాయక వ్యవసాయంతోపాటు అనేక ఇతర వ్యవసాయ ఉత్పత్తుల సాగుకూ ప్రోత్సాహం లభిస్తోంది. వీటిలో తేనెటీగల పెంపకం కూడా ఒకటి. దీనివల్ల రైతులకు ఉపాధి లభించడమేగాక విదేశాలకు తేనె ఎగుమతి చేసే అవకాశం లభిస్తుంది. తేనె, తేనె ఉత్పత్తులకు అంతర్జాతీయంగా గిరాకీ బాగా పెరిగిందన్నది వాస్తవం. ఏటా దేశంలో ఉత్పత్తయ్యే తేనెలో సగందాకా ఎగుమతి అవుతుండటం ఇందుకు నిదర్శనం. ముఖ్యంగా దేశంలో 'మధుర విప్లవాన్ని' ప్రోత్సహించేందుకు చేపట్టిన చర్యల ఫలితంగా 2013లో రూ.124 కోట్లుగా ఉన్న తేనె ఎగుమతులు 2022కల్లా రూ.309 కోట్లకు చేరి, 149 శాతం పెరుగుదల నమోదైంది. ఇప్పుడు భారతదేశం ప్రపంచంలో 9వ అతిపెద్ద తేనె ఎగుమతిదారు కావడం గమనార్హం.

# అంకుర సంస్థల ర్యాంకులలో గుజరాత్, కర్ణాటకలకు అగ్రస్థానం

'భారత్ లో తయారీ, స్వావలంబన భారతం'వంటి పథకాలు కొన్నేళ్ల కిందట ఊహల్లో కూడా ఉండేవి కావు. కాబట్టి 'అంకుర సంస్థ'లాంటి మాట సామాన్యుడి పదజాలంలో కూడా లేదు. అలాంటి పరిస్థితుల నుంచి గత ఎనిమిదేళ్లలోనే భారతదేశం ప్రపంచ అంకుర సంస్థల రాజధానిగా అవతరించింది. ఈ మేరకు భారత్ ఇవాళ 73,079 అంకుర, 101 యూనికార్న్ (రూ.100 కోట్లకు పైగా పెట్టుబడి) సంస్థలతో ప్రపంచంలో మూడో అతిపెద్ద అంకుర సంస్థల పర్యావరణ వ్యవస్థగా రూపొందింది. రాష్ట్రాల్లో అంకుర పర్యావరణ వ్యవస్థ వృద్ధి దిశగా 2018లో ప్రభుత్వం ర్యాంకుల విధానాన్ని ప్రవేశపెట్టింది. దీనికి అనుగుణంగా 2021కిగాను ఈ రంగంలో అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న రాష్ట్రాల జాబితాను ప్రకటించగా గుజరాత్, కర్ణాటక అగ్రస్థానంలో నిలిచాయి. అంకుర సంస్థల వెబ్ సైట్ ప్రకారం... గుజరాత్ లో 14,200 సంస్థలు నమోదవగా, దేశమంతటా నమోదైన వాటిలో ఇవి 6.70 శాతంగా ఉన్నాయి. కేంద్రపాలిత, ఈశాన్య భారత ప్రాంతాల స్థాయిలో మేఘాలయ ప్రథమ స్థానంలో నిలిచింది. సంస్థాగత సహకారం, ఆవిష్కరణ, వ్యవస్థానకు ప్రోత్సాహం, మార్కెట్ లభ్యత, పోషణాత్మక సహకారం, ఆర్థిక మద్దతు, మార్గదర్శకత్వం వగైరా కొలబద్దల ఆధారంగా ఈ ర్యాంకులు ఇవ్వబడ్డాయి. దీనిపై https://www.pib.gov.in/PressReleasePage.aspx? PRID=1839259లో పూర్తి వివరాలను చూడవచ్చు. ■

# మహాత్మాగాంధీ 'జాతీయ కవి'గా అభివర్ణించిన సాహితీవేత్త



**జననం: 1886 ఆగస్టు 3; మరణం: 1964 డిసెంబరు 12**

మైథిలీ శరణ్ గుప్త్... హిందీ సాహిత్య వినీలాకాశంలో సగౌరవంగా మెరిసే తార. ఆయన రచనలు స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాటానికి పౌరులను పురిగొల్పాయి. మహాత్మాగాంధీ ఆయనను 'జాతీయ కవి' బిరుదుతో సత్కరించారు. అంతటి గొప్ప కవి మైథిలీ శరణ్ గుప్త్ 136వ జయంతి సందర్భంగా ఆయనకిదే నివాళి.

ఝాన్సీ జిల్లాలోని చిర్ గావ్ పట్టణం నేడు కోట్లాది హిందీ ప్రేమికులకు పుణ్యక్షేత్రం అనడంలో అతిశయోక్తి లేదు. చైతన్యవంతమైన రచనలతో స్వాతంత్ర్య ఉద్యమాన్ని ఉత్తేజితం చేసిన జాతీయ కవి మైథిలీ శరణ్ గుప్త్ 1886 ఆగస్టు 3న ఇక్కడే జన్మించారు. సేఠ్ రామ్ చరణ్ కనక్నే, కౌసల్యాబాయి దంపతుల సంతానంలో ఆయన మూడోవారు. తండ్రి రామభక్తుడు మాత్రమేగాక కవితాప్రియుడు కూడా. మైథిలీ శరణ్ గుప్త్ పాఠశాలలో ఆటల్లో పడి చదువు మీద పెద్దగా దృష్టి పెట్టకపోవడంతో విద్యాభ్యాసం అర్ధాంతరంగా ఆగిపోయింది. ఆ పరిస్థితులలో పాఠశాలకు బదులు, ఇంటిలోనే ప్రైవేట్ మాస్టారు ద్వారా హిందీ, సంస్కృతం, ఆంగ్లం, బెంగాలీ భాషల్లో జ్ఞానార్జన చేశారు. ఆయన ఓసారి- "అసలు నేనెందుకు చదువుకోవాలి? నేను పుట్టింది చదువుకోవడానికి కాదు... జనమే నన్ను చదువుకుంటారు" అన్నారు. తెలిసీతెలియని వయసులో ఆయన అలా అన్నప్పటికీ జీవన చరమాంకంలో ఆ మాటలే నిజమయ్యాయి.

'రసికేంద్ర' నుంచి మైథిలీ శరణ్ గుప్త్ దాకా ప్రయాణం

సాహిత్యం.. ముఖ్యంగా కవిత్వంపై 'బ్రజ్' భాష ఆధిపత్యం కొనసాగుతున్న రోజులవి. ఆ సమయంలో స్థానిక మాండలికం 'ఖరీ బోలీ'కి ప్రాచుర్యం కల్పించడంపై దృష్టి సారించిన పండిట్ మహావీర్ ప్రసాద్ ద్వివేది హిందీ భాషావ్యాప్తి కోసం దేశవ్యాప్త ఉద్యమం నడిపారు. ఆయన ఝాన్సీ రైల్వేలో పనిచేస్తూ అక్కడి నుంచే 'నగ్రీప్రచారణి' సభ ప్రచురించే 'సరస్వతి' పత్రిక సంపాదకుడుగానూ బాధ్యతలు నిర్వర్తించేవారు. ఈ పత్రిక అలహాబాద్ (ఇప్పుడు ప్రయాగ్రాజ్) నుంచి ప్రచురితమవుతూండేది. ఈ పత్రికలో తమ రచన ప్రచురితం కావడం ఎంతో గౌరవంగా రచయితలందరూ పరిగణించేవారు. ఈ నేపథ్యంలో మైథిలీ శరణ్ గుప్త్ ఒకనాడు ధైర్యంచేసి, మహావీర్ ప్రసాద్ గారిని కలవడానికి వెళ్లారు. అక్కడ వారి మధ్య ఆసక్తికర సంభాషణ సాగింది- "నా పేరు మైథిలీ శరణ్ గుప్త్... నేను కవిత్వం రాస్తాను... వాటిని 'సరస్వతి'లో ప్రచురించాలని ఆకాంక్షిస్తున్నాను" అన్నారు. దీనిపై మహావీర్ ప్రసాద్ ద్వివేది స్పందిస్తూ- "సరస్వతి పత్రికలో రచనలు ప్రచురితం కావాలని చాలామంది ఆకాంక్షిస్తూంటారు. కానీ, అవకాశం అందరికీ లభించదు. అంతేగాక మీరంతా 'బ్రజ్' భాషలో రాస్తారు. మేం 'ఖరీ బోలి' మాండలికంలో మాత్రమే రచనలు ప్రచురిస్తాం" అని చెప్పారు.

దీంతో మైథిలీ శరణ్- "అలాగైతే మీరు ప్రచురిస్తానని హామీ ఇవ్వండి...

నేను 'ఖరీ' భాషలోనే కవిత్వం రాస్తాను. నేను రాసినవన్నీ మీకు 'రసికేంద్ర' పేరుతో పంపుతాను" అని ఆత్మవిశ్వాసంతో బదులిచ్చారు. దీంతో- "అలాగే పంపించు... అవి ప్రచురణార్హమైతే తప్పకుండా ముద్రిస్తాం" అని మహావీర్ ప్రసాద్ భరోసా ఇచ్చారు. అయితే, కలం పేరుతో కాకుండా అసలు పేరుతోనే రచనలు పంపాలని స్పష్టం చేశారు. ఆ విధంగా మహావీర్ ప్రసాద్ ద్వివేది చెప్పడంతో మైథిలీ శరణ్ గుప్త్ తొలిసారి 'హేమంత్' శీర్షికన ఖరీ బోలీ మాండలికంలో ఒక పద్యం రాసి పంపగా, మహావీర్ ప్రసాద్ ద్వివేది అందులో కొన్ని మార్పుచేర్పులు చేసి, దాన్ని 'సరస్వతి' పత్రికలో ప్రచురించారు. అలా 'హేమంత్' ప్రచురితమైన నాటి నుంచీ ఆయన రచనలు తరచూ 'సరస్వతి' పత్రికలో క్రమం తప్పకుండా ప్రచురితమవుతూ వచ్చాయి. అలా హిందీ భాషావ్యాప్తికి అంకితం కావడంతో కాలక్రమంలో ఆయన 'దద్దా'గా ప్రసిద్ధులయ్యారు.

**హిందీ భాష సేవలో 'దద్దా' అంకిత భావం**

సరస్వతి పత్రికలో మైథిలీ శరణ్ గుప్త్ కవితల ప్రచురణ 1905-1925 మధ్య కొనసాగుతూ వచ్చింది. తొలి ఆయన రచనలన్నీ పుస్తక రూపంలోకి రావడానికి ముందు తొలి కవిత 'హేమంత్' నుంచి 'జయద్రథ, భారత-భారతి, సాకేత్ వరకు సరస్వతి పత్రికలో ప్రచురితమయ్యాయి. ఈ నేపథ్యంలో మహావీర్ ప్రసాద్, సరస్వతి పత్రికతో అనుబంధం గురించి గుప్త్ తన రచన 'సాకేత్'లో ముందుమాట రాస్తూ- "మహావీర్ ప్రసాద్ వంటివారి అండలేకపోతే తులసీదాస్ కూడా 'మానస-నాద్' ఎలా రచించి ఉండేవారు?" అని వ్యాఖ్యానించారు. మైథిలీ శరణ్ గుప్త్ రచనలన్నీ నిత్యసత్యాలైనప్పటికీ, 1910లో రాసిన 'రంగ్ మే భంగ్' ఎంతో శక్తిమంతమైనది, ఉత్సాహంతో కూడుకున్నది కావడం గమనార్హం. మహావీర్ ప్రసాద్ ద్వివేది 1921లో సరస్వతి పత్రిక సంపాదకత్వానికి రాజీనామా చేయగా, మైథిలీ శరణ్ గుప్త్ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని బహిరంగంగా విమర్శిస్తూ రచనలు సాగించారు.

**'నేటి చితోడ్ పేరు వింటేనే మదిలో మెరుపులు మెరుస్తాయి'**

'రంగ్ మే భంగ్' తర్వాత ఆయన రచన జయద్రథ్-వధ్ వెలువడగా, 1905లో బెంగాల్ విభజన గురించి ఈ రచన ద్వారా ఆయన తన ఆవేదనను వ్యక్తం చేశారు.

**ముందుగా 'జై జానకీ జీవన్' అని ఎల్లెడలా నినదించండి. అప్పుడు నిరాడంబరత్వంపై పూర్వీకుల బోధనా తరంగాలు ప్రవహించనివ్వండి. దుఃఖం, వేదన ఎదురైనపుడల్లా ఓరిమి వహించాలి. విజయం ఎందుకు వరించదో చూద్దాం. కర్తవ్య నిర్వహణలో దృఢంగా ఉండండి. హక్కులు వదులుకుంటూ మౌనంగా అంగీకరించడంకన్నా గొప్ప దుర్మార్గం ఏదీ లేదు. తప్పుచేసిన తమ్ముడిని శిక్షించడం కూడా ధర్మమే.**

జయద్రథ్-వధ్ రచన తర్వాత మైథిలీ శరణ్ గుప్త్ పేరు మార్మోగినప్పటికీ 1914లో వెలువడిన రచన 'భారత-భారతి' దేశంలో అగ్రగణ్యులైన కవులలో ఆయనకు స్థానం కల్పించింది. 'భారత-భారతి' ఎంత ప్రజాదరణ పొందిందంటే- ముద్రించిన ప్రతులన్నీ తక్షణం పూర్తిగా అమ్ముడుపోగా, రెండు నెలల వ్యవధిలోనే రెండో ముద్రణ ప్రచురించాల్సి వచ్చింది. జాతీయ ఉద్యమాలలో, విద్యాసంస్థలలో, ప్రాతఃకాల ప్రార్థనల్లో 'భారత-భారతి' గేయాలాపన ఆనవాయితీగా మారింది. చివరకు గ్రామీణ నిరక్షరాస్యులు కూడా దీన్ని విని, కంఠస్థం చేసుకున్నారు. మహాత్మాగాంధీ సహాయ నిరాకరణోద్యమం తర్వాత, నాగ్ పూర్ లో జెండా సత్యాగ్రహం చేపట్టినపుడు సత్యాగ్రహులందరూ ఆ ఊరేగింపులో 'భారత-భారతి'లోని గేయాలు ఆలపిస్తూ నిరసన కార్యక్రమంలో పాల్గొనేవారు. తర్వాతి కాలంలో బ్రిటిష్ ప్రభుత్వం 'భారత-భారతి'ని నిషేధించింది. దాని ప్రతులన్నిటినీ స్వాధీనం చేసుకుంది. ఆ విధంగా 'భారత-భారతి' సాహితీ ప్రపంచంలో సాంస్కృతిక పునరుజ్జీవనాన్ని చాటే చారిత్రక పత్రంగా ఖ్యాతికెక్కింది.

**मानस भवन में आर्य्जन जिसकी उतारें आरती भगवान् ! भारतवर्ष में गूँजे हमारी भारती।**

**हो भद्रभावोद्भाविनी वह भारती हे भवगते ! सीतापते। सीतापते !! गीतामते! गीतामते !**

ఇక 1914లో శకుంతల, తర్వాత రెండేళ్లకు 'కిసాన్' కవితా సంపుటి వెలువడ్డాయి. భారత రైతుల కష్టాలను ఆయన ఇందులో ఎంతో వాస్తవికంగా చిత్రించారు. అటుపైన 1933లో 'ద్వాపర్', 'సిద్ధరాజ్' వంటి ఐతిహాసిక, చారిత్రక కవితా సంకలనాలు వెలువరించారు. అప్పటివరకూ ఆయన దాదాపు 10 వేల రకాల కథలు, నవలలు, కవితలు, వ్యాసాలు, ఆత్మకథలు, ఇతిహాసాలు రాశారు. ఇదంతా ఆయనకు 50 ఏళ్లు పూర్తయ్యేసరికే సాధించిన ఘనత. ఈ నేపథ్యంలో మైథిలీ శరణ్ గుప్త్ 50వ జన్మదిన వేడుకలను బనారస్ నుంచి చిర్గావ్ దాకా దేశవ్యాప్తంగాగల సాహితీ ప్రేమికులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మైథిలీ శరణ్ గుప్త్ ను జాతిపిత మహాత్మాగాంధీ 'జాతీయ కవి' బిరుదుతో సత్కరించారు. అప్పటి నుంచి మైథిలీ శరణ్ గుప్త్ జాతీయ కవిగా ప్రసిద్ధికెక్కారు. ఆయన రచిన 'సాకేత్'కు 1937లో ప్రతిష్టాత్మక హిందీ సాహిత్య సమ్మేళన్ పురస్కారం లభించింది. ఆ తర్వాత 1954లో కేంద్ర ప్రభుత్వం ఆయనను పద్మభూషణ్ పురస్కారంతో సత్కరించింది.

కరోనా సమయంలో అందివచ్చిన అవకాశాల గురించి రాజ్యసభలో ప్రసంగించిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మైథిలీ శరణ్ గుప్త్ ను ఉటంకిస్తూ- "నేనిప్పుడు అవకాశాల గురించి చర్చిస్తున్న నేపథ్యంలో మైథిలీ శరణ్ గుప్త్ కవితను ప్రస్తావించాలని భావిస్తున్నాను- "అవకాశం నీ చెంతకొచ్చింది... అయినా, నువ్వు మౌనం వహిస్తున్నావ్... నీ కార్యాచరణ రంగం బహు విస్తృతం.. అందునా క్షణక్షణం ఎంతో అమూల్యం.. ఓ భారత దేశమా! మేలుకో... కళ్లు తెరువు" ఇదీ మైథిలీ శరణ్ గుప్త్ ప్రబోధం. ఈ సందర్భంగా నాకు ఆశ్చర్యం కలిగిస్తున్న విషయం ఏమిటంటే- ఆయన ఎప్పుడో 21 శతాబ్దారంభంలో ఈ కవిత రాశారు. అదే ప్రస్తుత కాలంలో రాయాల్సి వస్తే ఏమి రాసి ఉండేవారు? బహుశా- "అవకాశం నీ దరిచేరింది... నువ్వు ఆత్మవిశ్వాసంతో ఉన్నావు.. ప్రతి అడ్డంకిని, ప్రతి నిర్బంధాన్ని ఛేదించుకుంటూ వెళ్లు.. ఓ భారతదేశమా! స్వావలంబన పథకంలో పరుగులెత్తు" అని రాసి ఉండేవారేమో! ■



# జమ్ము-కశ్మీర్-లద్దాఖ్ ప్రగతి పథాన నవోదయం

ఇప్పటికి మూడేళ్ల కిందట ఆగస్టు 5 నాడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం దశాబ్దాల అంతరాన్ని అంతం చేస్తూ ప్రగతి పరుగులో వెనుకబడి ఉన్న జమ్ము, కశ్మీర్, లద్దాఖ్ లకు ఆర్టికల్ 370 నుంచి విముక్తి కల్పించింది. దీంతో 'ఏక్ భారత్ - శ్రేష్ఠ భారత్' భావన మరింత బలం పుంజుకుంది. ఈ నేపథ్యంలో గడచిన మూడేళ్లుగా ఈ ప్రాంతం దేశంలోని ఇతర ప్రాంతాల వల్లే సమానంగా ప్రగతి పథంలో వేగంగా పరుగులు తీస్తోంది. ఆ మేరకు దేశంతోపాటు జమ్ము, కశ్మీర్, లద్దాఖ్ లలో ప్రగతి పథంలో నవోదయం ప్రస్ఫుటంగా కనిపిస్తోంది.

జమ్ము, కశ్మీర్ లో నవ్యాభివృద్ధి శకం ప్రారంభమైంది. అంతేకాకుండా, ఈ ప్రగతి శాంతి పథంలో వేగంగా దూసుకెళ్తోంది. ఆర్టికల్ '370, 35ఎ' రద్దు తర్వాత ఈ ప్రాంతంలో ఉపాధి, సౌభాగ్యాలకు కొత్త ఉత్తేజం లభిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మూడేళ్ల కిందట ఆగస్టు 5 నుంచి జమ్ము, కశ్మీర్, లద్దాఖ్ లలో అభివృద్ధి పర్యావరణ వ్యవస్థకు ఇతోధిక ప్రోత్సాహం లభిస్తోంది. తదనుగుణంగా అపార ఉపాధి అవకాశాలు అందివచ్చాయి. అలాగే జమ్ము, కశ్మీర్ కు 7 కొత్త వైద్య కళాశాలలు, 5 కొత్త నర్సింగ్ కళాశాలలు మంజూరు చేయబడ్డాయి. వైద్య కోర్సులలో సీట్ల సంఖ్య 500 నుంచి దాదాపు రెట్టింపు అయింది.

జమ్ము, కశ్మీర్ లో అనేక జలవిద్యుత్ ప్రాజెక్టులు ఉత్పాదన ప్రారంభించాయి. వీటిద్వారా పరిశ్రమలకు ప్రయోజనంతోపాటు ఈ ప్రాంతాలకు రాబడి పెరుగుతుంది. వ్యవసాయ రంగం ప్రగతితో ప్రజల ఆదాయం పెరగడమే కాకుండా ఆర్థిక వ్యవస్థకు ఊపునిస్తుంది. జమ్ము, కశ్మీర్ లో 'ఒకే దేశం - ఒకే రేషన్ కార్డు' పథకం అమలు చేయబడుతోంది. అంతేకాకుండా ఉజ్వల, డిబిటి, సౌభాగ్య వంటి అనేక ఇతర పథకాలు కూడా 100 శాతం అమలు చేయబడుతున్నాయి. వీటితోపాటు ప్రధానమంత్రి మోదీ ఒక ప్రతిష్ఠాత్మక ప్రణాళికను ప్రకటించారు.

దీనికింద ప్రతి కుటుంబానికీ 2024కల్లా సురక్షిత తాగునీరు అందించాలని

సంకల్పించారు. అయితే, జమ్ము, కశ్మీర్ ప్రభుత్వం 2022 ఆగస్టు 15కల్లా ఈ లక్ష్యాన్ని నెరవేర్చనుంది. ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ యోజన కింద ప్రతి వ్యక్తీ లబ్ధి పొందిన దేశంలోని ఏకైక రాష్ట్రం లేదా కేంద్ర పాలిత ప్రాంతం జమ్ము, కశ్మీర్ మాత్రమే కావడం గమనార్హం. అలాగే ప్రధానమంత్రి ఆవాస్ యోజన.. పట్టణ-గ్రామీణ పథకాల కింద ప్రజలకు పక్కా ఇళ్లు మంజూరు చేయబడుతున్నాయి.

జమ్ము, కశ్మీర్ లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత చోటు చేసుకున్న మార్పులేమిటో తెలియాలంటే గత 70 సంవత్సరాల్లో ప్రజల జీవన ప్రమాణాలను, అభివృద్ధి వేగాన్ని ఒకసారి పరిశీలించాలి. ఈ 7 దశాబ్దాల్లో జమ్ము, కశ్మీర్ లోని దాదాపు 2,20,000 కుటుంబాలకు కనీసం ఇళ్లు, మరుగుదొడ్లు, విద్యుత్, మంచినీరు వంటి ప్రాథమిక సౌకర్యాలు కూడా దక్కలేదు. అయితే, కేవలం 2, 3 ఏళ్లలోనే ప్రజలందరికీ ఈ నిత్యావసర సౌకర్యాలను ప్రధాని నరేంద్ర మోదీ కల్పించారు. జమ్ము, కశ్మీర్ లో ప్రజాస్వామ్యం ప్రతి గ్రామానికీ చేరువైంది. పర్వత ప్రాంత ప్రజలకు ఎన్నడూ లభించని రిజర్వేషన్ సౌకర్యం ఇప్పుడు అందుబాటులోకి వచ్చింది. జమ్ము, కశ్మీర్ లోని ప్రతి ఇంటికీ విద్యుత్ సదుపాయం అందుతోంది.

జమ్ము, కశ్మీర్ లో పారిశ్రామికాభివృద్ధికి ప్రణాళిక రూపొందించడంలో వెనుకబాటు ప్రాంతాల్లో పరిశ్రమ స్థాపించేవారికి మరిన్ని ప్రయోజనాలు లభించేలా జాగ్రత్త తీసుకోబడింది. తద్వారా జమ్ము, కశ్మీర్ అంతటా సర్వతోముఖ, సార్వజనీన అభివృద్ధి దిశగా శ్రద్ధ వహించారు. జమ్ము, కశ్మీర్ కు ఇప్పుడు కేంద్రపాలిత ప్రాంతం హోదా కూడా ఉంది. దీనివల్ల తగుమేర మానవ వనరుల లభ్యత ఉంటుంది. అలాగే ఉర్దూ, డోగ్రీల భాషలతోపాటు హిందీ, ఇంగ్లీషు భాషలకూ అధికార భాష హోదా ఇవ్వడంతో పనులు సులువుగా పూర్తవుతాయి. జమ్ము, కశ్మీర్ లో మూడంచెల పంచాయతీ వ్యవస్థకు ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఇవాళ ప్రతి ఒక్కరూ తమ హక్కులను సద్వినియోగం చేసుకుంటున్నారు. దీంతో ఈ ఎన్నికలు జమ్ము, కశ్మీర్ లో నవ్యాభివృద్ధికి నాంది పలికాయి. శాంతి భద్రతలు మెరుగుపడిన కారణంగా పర్యాటకుల తాకిడి పెరిగి, పర్యాటక రంగం సముచిత స్థానం పొందుతోంది. జమ్ము, కశ్మీర్ సహా లద్దాఖ్ లోనూ పర్యాటక ప్రదేశాలను గుర్తించిన నేపథ్యంలో అవి అగ్ర పర్యాటక కేంద్రాలు కాగలవు. హిమాలయాలలోని 137 పర్వత శిఖరాలు విదేశీ పర్యాటకుల కోసం తెరవబడ్డాయి. వాటిలో 15 జమ్ము, కశ్మీర్, లద్దాఖ్ ల పరిధిలో ఉన్నవే. ఇక లద్దాఖ్ లో బౌద్ధ అధ్యయన కేంద్రం సహా తొలి కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధమవుతోంది.

లద్దాఖ్ కు కేంద్రపాలిత ప్రాంతం హోదా కోసం చాలాకాలం నుంచి వినిపిస్తున్న డిమాండ్ నెరవేరడమేగాక ఈ ప్రాంతం ఇప్పుడు పురోగమన పథంలో సాగుతోంది.

మూడేళ్ల కిందట ఆగస్టు 5న కేంద్ర ప్రభుత్వం ఎంతో

## ఆర్థిక నిర్వహణలో ఎన్నడూలేనంత పారదర్శకత

అన్ని రకాల పనులకూ ఇ-టెండర్ లు తప్పనిసరి

జియోట్యాగింగ్ - 100 శాతం ధ్రువీకరణ అవశ్యం

ప్రజా పథకం... ప్రజా భాగస్వామ్యం కోసం సాధికారత పోర్టల్- కొనసాగుతున్న ఏ ప్రాజెక్టు సమాచారాన్ని అయినా దీని ద్వారా ప్రతి పౌరుడూ పూర్తిగా పొందవచ్చు. ప్రస్తుతం ఈ పోర్టల్ లో సుమారు 39వేల ప్రాజెక్టుల సమాచారం అందుబాటులో ఉంది.

## సుపరిపాలనలో కొత్త అధ్యాయం:

సుపరిపాలన సూచీలో దేశానికే ప్రామాణికంగా మారిన జమ్ము, కశ్మీర్

**50276**

ప్రాజెక్టులు 2021-22లో పూర్తికాగా, 2019-20లో 12367 పూర్తయ్యాయి.

## విద్యుత్ రంగంలో భారీ ముందంజ

ఇప్పటిదాకా

**3500**

మెగావాట్ల విద్యుదుత్పాదన, మూడేళ్లలో రెట్టింపు: 7 ఏళ్లలో మూడు రెట్లు చేయడం లక్ష్యం.



ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన కింద 2019-20 లో 1325 కి.మీ. రోడ్లు నిర్మించబడ్డాయి, ఇది 2021-22 నాటికి 3284 కి.మీ.లకు పెరిగింది. అలాగే మారుమూల ప్రాంతాలను కలుపుతూ 125 వంతెనలు నిర్మించనున్నారు.

నాబార్డ్ 2019-20లో 84 ప్రాజెక్టులకు ఆమోదం తెలపగా, 2021-22లో 400 ప్రాజెక్టులు ఆమోదించబడ్డాయి. ఏకగవాక్ష సౌకర్యాలను అభివృద్ధి చేయడానికి 200కు పైగా సేవలు ఆన్ లైన్ ద్వారా అందించబడుతున్నాయి.

## వ్యవసాయం, రైతుల శ్రేయస్సు

- వ్యవసాయం నుంచి నెలవారీ ఆదాయం పరంగా జమ్ము, కశ్మీర్ దేశంలో మూడో స్థానంలో ఉంది. ఇక వ్యవసాయం, అనుబంధ రంగాల పరంగా చూస్తే ఇది 5వ ఉత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రం/కేంద్రపాలిత ప్రాంతంగా రూపొందింది.
- కాశ్మీర్ కుంకుమపువ్వుకు భౌగోళిక గుర్తింపు (జిఐ ట్యాగ్) లభించింది. దీంతోపాటు ఉత్పత్తిలో పెరుగుదలవల్ల కుంకుమపువ్వు సాగుదారులకు ఆదాయాన్ని రెట్టింపు చేసింది. కిసాన్ క్రెడిట్ కార్డు, పీఎం కిసాన్ యోజన ప్రయోజనాల పరిధి వేగంగా విస్తరిస్తోంది. మొత్తం 4219 పంచాయతీలకు తలా ఒకటి వంతున వరి నూర్పిడి యంత్రం ఉచితంగా అందజేయబడింది. ఇతర స్థానిక వ్యవసాయ ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్త ప్రాచుర్యం కల్పించబడుతోంది.

## ఆరోగ్య రంగంలో శ్రేయస్సు దిశగా

మొత్తం రూ.7177 కోట్లతో 2 కొత్త 'ఎయిమ్స్', 10 కొత్త నర్సింగ్ కళాశాలలు, 2 రాష్ట్ర కేన్సర్ సంస్థలు, 7 కొత్త వైద్య కళాశాలలు, 5 నర్సింగ్ కళాశాలల ఉన్నతీకరణ చేపట్టారు. అలాగే మూలధన వ్యయం కింద 274 ఇతరత్రా ప్రాజెక్టులున్నాయి.

జిల్లాల స్థాయిలో రూ.881 కోట్లతో మౌలిక ఆరోగ్య వసతుల ఉన్నతీకరణ. మొత్తం 140 ప్రాజెక్టులలో 132 పూర్తి, మిగిలినవి 2022-23లో పూర్తి కానున్నాయి.

- ఆరోగ్యం, 'ఆయుష్'లో పెట్టుబడుల కోసం విధానం ఆమోదించబడింది. దీంతోపాటు మాదక ద్రవ్య వ్యసన విముక్తి విధానం కూడా ఆమోదించబడింది.

- ఆక్సిజన్ ప్లాంట్లు 2020లో కేవలం 24కాగా, నేడు 173కు చేరాయి. వాటి సామర్థ్యం కూడా 14916 'ఎల్.పి.ఎం' నుంచి 1,34,916 'ఎల్.పి.ఎం' కు చేరింది.
- కోవిడ్ ప్రభావిత కేసులకు సంబంధించి 'పీఎం కేర్స్ నిధి' నుంచి 418 పెన్షన్లు, 414 స్కాలర్ షిప్పులు మంజూరు చేయబడ్డాయి.
- కోవిడ్ ఫలితంగా పోషకులను కోల్పోయిన కుటుంబాలకు ప్రత్యేక సహాయ పథకం.

## విద్యారంగంలో అద్భుత విజయాలు

**600 కు పైగా** 'సమగ్ర శిక్ష' అభియాన్ కింద నిర్మాణ పనులు పూర్తి

**59** కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, 23 హాస్టళ్లు

**38000** జమ్ము, కశ్మీర్ లో ఉపాధ్యాయుల సేవలు క్రమబద్ధీకరణ

తొలిసారి 12 కోట్ల మందికి పైగా విద్యార్థులకు ఆరోగ్య కార్డులు జారీ. బదిలీ-నియామకాలకు ఆన్ లైన్ ప్రక్రియతో పారదర్శకతకు ప్రాధాన్యం.

- 4000 స్కూళ్లకు సౌరశక్తి సదుపాయం. మార్చి 2023కల్లా 500 స్కూళ్లలో అటల్ టింకరింగ్ ల్యాబ్ లు. గిరిజన ప్రాంతాల్లో 6 ఏకలవ్య ఆదర్శ ఆశ్రమ పాఠశాలలు, 200 స్మార్ట్ స్కూళ్ల ఏర్పాటు.
- రికార్డు సమయంలో ఐఐటీ-ఐఐఎం ఏర్పాటు. తొలిసారిగా 50 కొత్త కళాశాలలు ప్రారంభం; ఏటా 25 వేల అదనపు సీట్లు. కొత్త జాతీయ విద్యా విధానం అమలు.





## మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు


- 60 వేల స్వయం సహాయ సంఘాల్లోని 5 లక్షల మందికి పైగా మహిళలకు లబ్ధి.
- 'హౌస్లా' కార్యక్రమంతో మహిళా పారిశ్రామికులు తమదంటూ సముచిత స్థానం పొందే అవకాశం లభ్యం. తొలి బృందానికి రూ.1.58 కోట్ల రుణం మంజూరు ప్రక్రియ కొనసాగుతోంది.
- ఇందులో ఆర్థిక సహాయం, బ్యాంకులతో సంధానం, విధాన ప్రోత్సాహకాలు, 'మిషన్ యూత్' కింద సహాయం, ఇ-కామర్స్ వేదికలతో సంధానం వంటివి అంతర్భాగంగా ఉన్నాయి.
- "డిజి-పే సఖి, కృషి సఖి, పశు సఖి, ఉమీద్ మహిళా హాట్" వంటి కార్యక్రమాల ద్వారా వివిధ రంగాల్లో మహిళలకు కొత్త అవకాశాల సృష్టి.

### ఆకర్షణీయ పెట్టుబడుల కేంద్రం

ఇప్పటిదాకా రూ.52,000 కోట్ల మేర పెట్టుబడులు పెట్టడంపై ప్రతిపాదనలు అందాయి. దీనివల్ల 2.37 లక్షల ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. ఈ పెట్టుబడి ప్రతిపాదనల్లో కశ్మీర్ డివిజన్ కు రూ.14,500 కోట్ల విలువైన ప్రాజెక్టులు, జమ్ము డివిజన్ లో రూ.21,600 కోట్ల విలువైన ప్రాజెక్టులు వంతున ఉన్నాయి.

దూరదృష్టితో కూడిన నిర్ణయం తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన జమ్ము,కశ్మీర్ లో.. ముఖ్యంగా లోయలో నవ్యాభివృద్ధి శకం మొదలైంది. దీని ప్రభావం ఎంత విస్తృతమైనదో 2024 నాటికి మరింత స్పష్టంగా కనిపిస్తుంది. దీనిపై దేశీయాంగ వ్యవహారాల మంత్రి అమిత్ షా మాట్లాడుతూ- "కశ్మీర్ సదా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హృదయ స్పందనలో వినిపిస్తూంటుంది. ఆయన కశ్మీర్ ను ఉద్దేశించి మాట్లాడినప్పుడల్లా, 'ప్రజలకు అన్ని పథకాలు అందుతున్నాయా?' అని తప్పకుండా ప్రశ్నిస్తారు" అని గుర్తు చేశారు.

ఆ మేరకు దేశంలోని ఇతర రాష్ట్రాలతో సమానంగా జమ్ము, కశ్మీర్ కు పథకాల ప్రయోజనాలు చేరుతున్నదీ లేనిదీ వాకబు చేస్తుంటారని చెప్పారు.



## యువతరానికి కొత్త అవకాశాలు

- "ముమ్కిన్, తేజస్విని, రైజ్ టుగెదర్, వాలంటీర్ ప్రోగ్రాం" వంటివి యువత ముందుకెళ్లే అవకాశాలు కల్పిస్తున్నాయి. 'అవసర్' వంటి వేదికల సహాయంతో కార్పొరేట్ ప్రపంచంలో ఉద్యోగ నియామకాలు సాగుతున్నాయి. పాలన సర్వీసుల్లో చేరే ఆకాంక్షగల 100 మందికి తోడ్పాటు.
- గ్రామీణ స్థాయిలో వివిధ పథకాల ద్వారా ప్రజలకు కొత్త ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో సాధికారత కల్పిస్తున్నారు. అర్హులైన అభ్యర్థులకు ఉపాధి కల్పన దిశగా పారదర్శక నియామక ప్రక్రియ పెద్ద ఎత్తున సాగుతోంది.
- యువతలో 17 లక్షల మందికి పైగా క్రీడా కార్యకలాపాలతో అనుబంధం కలిగి ఉన్నారు. అలాగే 1.26 లక్షల మంది క్రీడా శిక్షణ పొందుతున్నారు. ప్రతి జిల్లాలో ఇండోర్ క్రీడా ప్రాంగణం, ప్రతి పంచాయతీలో ఆట మైదానం, రాష్ట్రంలో అంతర్జాతీయస్థాయి సౌకర్యాలతో స్టేడియం.

"మా వరకూ ఆగస్టు 5నాటి నిర్ణయం అత్యంత దృఢమైనది. అలాగే జమ్ము, కశ్మీర్, లద్దాఖ్ లను నవ్య పథంలో నడిపే సంకల్పం కూడా అచంచలమైనది. ఆగష్టు 5న జమ్ము, కశ్మీర్ అంతటా భారత రాజ్యాంగం సహా చట్ట ప్రక్రియలన్నీ అమలులోకి వచ్చాయి. ఆ మేరకు 70 ఏళ్లుగా జమ్ము, కశ్మీర్ ప్రగతికి అతిపెద్ద అవరోధాన్ని ఆగస్టు 5న తొలగించాం.

- **నరేంద్ర మోదీ**, ప్రధానమంత్రి

## అందరికీ న్యాయం, సమానత్వం

- రిజర్వేషన్ నిబంధనల మార్పు ద్వారా పరిధి విస్తరణతో 'పహరీ' భాష మాట్లాడే వారికి 4 శాతం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు 10 శాతం లభిస్తాయి.
- ఇతర సామాజిక వర్గాలకు దీని వర్తింపు 2 నుంచి 4 శాతానికి పెంచబడింది. దేశ సరిహద్దులో నియంత్రణ రేఖ సమీపంలో గల ప్రాంతాల వారికి 3 నుంచి 4 శాతానికి పెరిగింది.
- ఒబిసి రిజర్వేషన్లకు వార్షిక ఆదాయ పరిమితి రూ.4.5 లక్షల నుంచి రూ.8 లక్షలకు పెంచబడింది.
- జనాభా దామాషా ప్రకారం శాసనసభ స్థానాల్లో గిరిజనులకు రిజర్వేషన్ కల్పించబడింది.
- ఇప్పటివరకూ 53,64,336 శాశ్వత నివాస ధ్రువీకరణ పత్రాలు జారీ చేయబడ్డాయి.
- రెండు గిరిజన ప్రదర్శనశాలలు, 2 గిరిజన భవనాలు, 15 హాస్టళ్ల ఉన్నతీకరణ, 60 గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించారు.

## ప్రజాస్వామ్య వికేంద్రీకరణ

- పంచాయతీరాజ్ చట్టాన్ని మూడంచెల్లోనూ అమలు చేశారు. మొత్తం 20 జిల్లాలకు జిల్లా ప్రణాళిక ఆమోదంతోపాటు బడ్జెట్ రెట్టింపు అయి రూ.12,600 కోట్లకు చేరింది.
- ప్రజా ప్రతినిధులకు, వారి కుటుంబాలకు రూ.25 లక్షల బీమా రక్షణ.
- ప్రభుత్వం పూర్తి కాగితరహితంగా పనిచేసే కార్యక్రమం మొదలైంది. మొత్తం 1000 పంచాయతీలు భారత్ నెట్ అనుసంధానించబడ్డాయి.
- జమ్ము, కశ్మీర్ చరిత్రలో తొలిసారి 150 ఏళ్లనాటి 'దర్బార్ మూవ్' విధానం రద్దయింది. రెండు ద్వైవార్షిక రాజధానుల వల్ల లోగడ అన్ని వస్తువులనూ ట్రక్కులతో తరలించాల్సిన కారణంగా ప్రభుత్వ వ్యయం విపరీతంగా ఉండేది.

## పర్యాటక రంగానికి ఉత్తేజం

విమానయానం ద్వారా పర్యాటకులు రికార్డు స్థాయిలో రాగా, 2021 అక్టోబరు నుంచి 2022 మార్చిదాకా 79 లక్షల మంది జమ్ము, కశ్మీర్ ను సందర్శించారు. ఒక్క 2021 డిసెంబరులోనే శ్రీనగర్ విమానాశ్రయంలో దిగినవారి సంఖ్య 3.24 లక్షలకు పైగా నమోదైంది. 75 సంప్రదాయేతర పర్యాటక కేంద్రాల అభివృద్ధి చేపట్టారు. హౌస్ బోట్ వేడుకలు, సూఫీ కార్యక్రమాలు-సాహిత్యం, ఇతర పండుగల నిర్వహణ ద్వారా పర్యాటకాన్ని ప్రోత్సహిస్తున్నారు.

మరోవైపు నవోత్తేజం పెల్లుబుకుతున్న జమ్ము, కశ్మీర్, లద్దాఖ్ ప్రజలు గతకాలపు సంకెళ్లను ఛేదించి ముందడుగు వేయాలని కృతనిశ్చయంతో ఉన్నారు. ఈ మేరకు వర్తమానాన్ని బలోపేతం చేసుకుంటూ ఉజ్వల భవిష్యత్తువైపు తమను తాము సిద్ధం చేసుకుంటున్నారు. ఇంతకుముందు పుల్వామా ప్రాంతంలో ఉగ్రవాదుల ప్రాబల్యం ఉండేది. ఇప్పుడక్కడ రూ.2000 కోట్లతో కొత్త 'ఎయిమ్స్' నిర్మాణం సాగుతోంది. అలాగే లోగడ కళాశాలలు మూతపడిన నేపథ్యంలో నేడు యువత కోసం దాదాపు రూ.900 కోట్లతో 'ఐఐటీ, ఎన్.ఐ.ఎఫ్.టి' వంటి ఉన్నత విద్యాసంస్థలు అందుబాటులోకి వస్తున్నాయి. ఇవే కాకుండా రెండు 'ఎయిమ్స్', వైద్య కళాశాలలు కూడా ఏర్పాటయ్యాయి. ■



# నమఃశివాయ!

**మహాదేవుని నగరం దేవఘర్ కు శ్రావణ మాసం ఆరంభానికి కాస్త ముందు విమానాశ్రయం బహుమతిగా అందింది. అదేవిధంగా ఝార్ ఖండ్ లో రూ.16,000 కోట్ల విలువైన పథకాలు ప్రారంభమయ్యాయి.**

ఆదిదేవుడైన శివుని 12 జ్యోతిర్లింగాలలో ఒకదానికి నిలయమైన బాబా బైద్యనాథ్ నగరం బాబాధామ్ ను సందర్శించే యాత్రికులందరూ ఎంతో సంతోషిస్తారు. భారతదేశంలోని ఈ ప్రధాన మత, ఆధ్యాత్మిక కేంద్రం ఇప్పుడు నేరుగా విమానయానంతో అనుసంధానించబడింది. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జూలై 12న దేవఘర్ విమానాశ్రయాన్ని ప్రారంభించారు. అనంతరం బాబా బైద్యనాథ్ ధామ్ ఆలయాన్ని సందర్శించి, పూజలు చేసిన నేపథ్యంలో ఈ ఆలయాన్ని సందర్శించిన తొలి ప్రధానిగా చరిత్రకెక్కారు. ఈ పర్యటనలో భాగంగా ఝార్ ఖండ్ లో రూ.16,800 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఆయన ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు.

కేంద్ర పర్యాటక మంత్రిత్వశాఖ 'ప్రసాద్' పథకం కింద బాబా బైద్యనాథ్ ధామ్ లో సౌకర్యాల అభివృద్ధి పనులు చేపట్టారు. దేవఘర్ లోని ఈ విమానాశ్రయం 'ఉడాన్' పథకంలో భాగంగా నిర్మించబడింది. ఇది దేశంలోని చిన్న-మధ్య తరహా నగరాలను కలుపుతూ ప్రారంభించబడింది. ఇది ప్రారంభించిన జూలై 12 నాటినుంచే విమాన సేవలు కూడా మొదలయ్యాయి. ఇది ఝార్ ఖండ్ లో రెండో విమానాశ్రయం కాగా, కేంద్ర ప్రభుత్వ దార్శనికతలో భాగంగా అనుసంధానంతోపాటు విశ్వాసం-ఆధ్యాత్మికతకు సంబంధించిన దేశంలోని ముఖ్యమైన ప్రదేశాలలో సౌకర్యాల కల్పనపైనా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.

హై-స్పీడ్ అనుసంధానం నగరాలను పరస్పరం కలపడమేగాక వాటి వృద్ధికీ తోడ్పడుతుంది. ఇంతకుముందు విమానయానం వంటి వేగవంతమైన రవాణా మార్గాలు పెద్ద నగరాలకే పరిమితం. అయితే, "ఉడాన్" పథకంతో చిన్న-మధ్య తరహా నగరాలకు కలుపుతూ ఈ సౌకర్యం విస్తరించబడింది. ఈ మార్పు గాథ అనుసంధానం, మౌలిక సదుపాయాల రంగంలోనే కాకుండా విశ్వాసానికి ప్రతీకలైన నగరాల అభివృద్ధిని కూడా దృష్టిలో ఉంచుకుని లిఖించబడుతోంది. బుద్ధ భగవానుని నగరం కుషీనగర్ తర్వాత నేడు మహాదేవుని నగరం దేవఘర్ దీనికి ప్రత్యక్ష సాక్షిగా నిలిచింది.

# దేవఘర్ విమానాశ్రయం ఝార్ ఖండ్ లో రెండోది ప్రధానమంత్రి దీనికి 2018లో శంకుస్థాపన చేశారు



- ప్రధాని 2018 మే 25న దేవఘర్ విమానాశ్రయం అభివృద్ధికి శంకుస్థాపన చేశారు. ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా రూ.401 కోట్లతో దీన్ని నిర్మించారు. దేవఘర్ విమానాశ్రయం రన్ వే సహా 657 ఎకరాల్లో విస్తరించి ఉంది. రన్ వే 2,500 మీటర్ల పొడవు, 45 మీటర్ల వెడల్పుతో ఉంటుంది. ఇక్కడ ఎయిర్ బస్ ఎ320, బోయింగ్-737 విమానాలు కూడా దిగగలవు.
- దేవఘర్ 'ఎయిమ్స్'లో ఇన్-పేషెంట్ విభాగం, ఆపరేషన్ థియేటర్లను ప్రధాని జాతికి అంకితం చేశారు. ఈ 'ఎయిమ్స్' స్థానిక ఆరోగ్య రంగానికి వరం.
- ప్రధానమంత్రి రూ.10,000 కోట్ల విలువైన బహుళ రహదారి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు.
- ఈ ప్రాంతం కోసం దాదాపు రూ.3000 కోట్ల విలువైన వివిధ మౌలిక ఇంధన సదుపాయాల ప్రాజెక్టులకూ ఆయన ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు.
- రెండు రైల్వే ప్రాజెక్టులు గొడ్డా-హన్స్ డిహ సెక్షన్ విద్యుదీకరణ, గఢ్వా-మహురియా డబ్లింగ్ ప్రాజెక్టులను ప్రధానమంత్రి దేశానికి అంకితం చేశారు.

## నేడు సామాన్యులకూ విమాన సౌకర్యం

- 'ఉడాన్' పథకం కింద 5-6 ఏళ్లలో దాదాపు 70 కొత్త ప్రదేశాలు ఎయిర్-హెలి పోర్టులు, జల విమానాశ్రయాలతో అనుసంధానం చేయబడ్డాయి.
- 'ఉడాన్' పథకం కింద ఇప్పటిదాకా కోటి మంది ప్రయాణికులు తక్కువ ఖర్చుతో విమానాల్లో ప్రయాణించారు. వీరిలో మొట్టమొదటి సారి విమానం ఎక్కినవారు, తొలిసారి విమానాశ్రయం చూసినవారు లక్షల సంఖ్యలో ఉండటం గమనార్హం.
- నేడు సామాన్య పౌరులకు కూడా దేశంలోని 400 మార్గాల్లో విమాన ప్రయాణ సదుపాయం అందుబాటులో ఉంది.

### బీహార్ శాసనసభ శతాబ్ది వేడుకలలో ప్రసంగం

### బీహార్ శాసనసభను సందర్శించిన తొలి ప్రధానమంత్రి

భారత ప్రజాస్వామ్యంలోని అత్యంత అద్భుత అంశాలలో కేంద్ర-రాష్ట్ర సంబంధాలు ఒకటి. జులై 12నాటి బీహార్ శాసనసభ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఇక్కడ ప్రసంగించడం ద్వారా ఈ అద్భుతం సాక్షాత్కారమైంది. కాగా, బీహార్ శాసనసభ ప్రాంగణాన్ని సందర్శించిన తొలి ప్రధాని ఆయనే.

"ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లో ప్రజాస్వామ్య హక్కులపై అవగాహన ఏర్పడేనాటికే లిచ్ఛవి, వజ్జివంటి గణ తంత్రాలు ఉన్నతస్థాయికి చేరాయి. ప్రపంచంలోని అనేక ప్రాంతాలు నాగరికత, సంస్కృతివైపు తప్పటడుగులు వేస్తున్న వేళ వైశాలిలో అత్యున్నత ప్రజాస్వామ్యం నడుస్తోంది."


బీహార్ శాసనసభ శతాబ్ది వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యలివి. ప్రజాస్వామ్యంలో బీహార్ ప్రాముఖ్యాన్ని ఈ వ్యాఖ్యలు చాటిచెబుతున్నాయి. ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన వాటిని బీహార్ అంగీకరించదు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా బీహార్ అదే వైఖరిని కొనసాగించింది. కాగా, అసెంబ్లీ ప్రాంగణంలో శతాబ్ది స్మారక స్తూపాన్ని ప్రధాని జాతికి అంకితం చేశారు. అలాగే అసెంబ్లీ అతిథిగృహం, మ్యూజియానికి శంకుస్థాపన చేశారు. ఈ మ్యూజియం గ్యాలరీలు బీహార్ లో ప్రజాస్వామ్య చరిత్రను, ప్రస్తుత పౌర నిర్మాణ పరిణామాన్ని ప్రదర్శిస్తాయి.

విమానాశ్రయాన్ని ప్రారంభించిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ- "బాబా బైద్యనాథ్ ఆశీస్సులతో ఇవాళ రూ.16,000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం-శంకుస్థాపన చేశాం" అన్నారు. గత ఎనిమిదేళ్లలో హైవే, రైల్వే, వాయు-జలమార్గాల ద్వారా ఝార్ ఖండ్ ను అనుసంధానించే కృషి వెనుక ఇదే ఆలోచన, స్ఫూర్తి ప్రధానమైనవని ఆయన చెప్పారు.

దేవఘర్ విమానాశ్రయం, ఇతర అభివృద్ధి ప్రాజెక్టులు ఝార్ ఖండ్ లో ప్రారంభమైనప్పటికీ అవి బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరుస్తాయి. మరో మాటలో చెబితే- ఈ ప్రాజెక్టులు తూర్పు భారతదేశ అభివృద్ధిని వేగిరపరుస్తాయి. ఇలాంటి ఆధునిక సౌకర్యాలతో గిరిజన ప్రాంత భవితవ్యం ఉజ్వలం అవుతుంది. ■







# డిజిటల్ భారత్
# సెమీ కండక్టర్ చిప్ ల తయారీ కూడలిగా మారనున్న గుజరాత్








**సాంకేతిక పరిజ్ఞాన సమర్థ వినియోగం ద్వారా మానవాళి ప్రయోజనం దిశగా విప్లవాత్మక మార్పులు తేవడం సాధ్యమేనని భారతదేశం తన ప్రతిష్ఠాత్మక పథకం 'డిజిటల్ భారత్'తో ప్రపంచానికి చాటింది. ఎనిమిదేళ్ల కిందట మొదలైన ఈ ప్రయాణం మారుతున్న కాలానికి అనుగుణంగా విస్తరిస్తోంది. నేడు ప్రపంచవ్యాప్త డిజిటల్ లావాదేవీల్లో 40 శాతం భారతదేశంలోనే నమోదు కావడానికి కారణం ఇదే. డిజిటల్ భారతం ఫలితంగా పారదర్శకతకు ప్రాధాన్యం లభించడంతో పేద, మధ్యతరగతి ప్రజలు అనేక స్థాయులలో అవినీతి నుంచి విముక్తులయ్యారు. ఇప్పుడు భారతదేశం సెమీ కండక్టర్ చిప్ ల తయారీ కేంద్రంగా రూపొందే కృషిలో ముందడుగు వేస్తోంది. ఈ మేరకు జూలై 4న గాంధీనగర్ లో డిజిటల్ భారతం వారోత్సవాలను ప్రారంభించిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ డిజిటల్ ఇండియాకు సంబంధించిన పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.**

డిజిటల్ లావాదేవీలు వేగంగా పురోగమిస్తున్న కారణంగా నేడు భారత ఆర్థికవ్యవస్థ కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తోంది. ఇవాళ సమాజంలోని ప్రతి వర్గం మొబైల్ ఫోన్ల ద్వారా ఒకే ఒక క్లిక్ తో పూర్తయ్యే లావాదేవీల సౌలభ్యం ద్వారా ప్రయోజనం పొందుతోంది. ఈ నేపథ్యంలో వ్యాపారవేత్త గురుచరణ్ సింగ్- "ఇది మీట నొక్కే యుగం. ప్రతి వినియోగదారు ఏదైనా కొనుగోలు చేసిన వెంటనే- 'క్యూఆర్ కోడ్ ఎక్కడుంది?' అని నన్ను అడుగుతుంటారు" అని చెప్పారు. మరోవైపు డిజిటల్ భారతం పథకంలో భాగమైన సార్వత్రిక సేవా కేంద్రాల (సి.ఎస్.సి) సౌకర్యం సామాన్యులకు ఎంతో జీవన సౌలభ్యం కల్పించింది. ఇది గ్రామీణ ప్రజానీకానికి స్థానికంగా మెరుగైన జీవనోపాధిని కూడా అందించింది. బీహార్ లోని ముజఫర్ పూర్ 'సి.ఎస్.సి' డైరెక్టర్ రిషి రాజ్ ఏమంటారంటే- "దీనివల్ల ప్రజలకు ఉపాధితోపాటు గ్రామీణ ప్రాంతాలకు సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. మన గ్రామీణులు తమ పనుల కోసం లోగడ ఊరుదాటి వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు వారి ఇళ్లవద్దే పనులు పూర్తవుతున్నాయి. దీంతో వారెంతో సంతోషంగా ఉన్నారు" అని తెలిపారు. వాస్తవానికి డిజిటల్ భారతం ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తెచ్చింది. దీనికి ముందు 8-10 ఏళ్ల కిందట జనన ధ్రువీకరణ పత్రం, బిల్లుల చెల్లింపు, రేషన్, విద్యా సంస్థల్లో ప్రవేశం తదితరాల కోసం... చివరకు బ్యాంకుల వద్ద కూడా జనం బారులుతీరి కనిపించేవారు. అయితే, ఇవాళ డిజిటల్ భారతం కింద ఆన్ లైన్ మాధ్యమం అందుబాటులోకి రావడంతో ఆ బారెడు వరుసలు కట్టాల్సిన సమస్యకు పరిష్కారం లభించింది.

నేడు వృద్ధ పౌరులకు లైఫ్ సర్టిఫికేట్లు, రిజర్వేషన్లు, బ్యాంకింగ్ తదితర పలు సౌకర్యాలు డిజిటల్ రూపంలో లభ్యమవుతున్నందున ఆయా సేవలు వేగంగా, చౌకగా అందుబాటులోకి వచ్చాయి.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గాంధీనగర్ లో డిజిటల్ భారతం వారోత్సవాలు-2022ను ప్రారంభించిన సందర్భంగా ఈ పథకం ప్రాముఖ్యం గురించి చెబుతూ- మారే పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించని దేశాన్ని వెనక్కునెట్టి కాలం ముందుకు సాగిపోతుందని స్పష్టం చేశారు. మూడో పారిశ్రామిక విప్లవ సమయంలో భారతదేశం ఇలాంటి నిర్లక్ష్యం బారినపడింది. కానీ, ఇవాళ భారతదేశం నాలుగో పారిశ్రామిక విప్లవం... 'పరిశ్రమ 4.0'లో ప్రపంచానికి మార్గనిర్దేశం చేస్తోందని మనం సగర్వంగా చెప్పగలమన్నారు.



# గాంధీనగర్ లో అనేక పథకాలకు శ్రీకారం

**చిప్స్ టు స్టార్టప్ (సి2ఎస్) కార్యక్రమం**

మొత్తం 30 సంస్థలతో తొలి పరిశ్రమల సమూహాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమం కింద సెమీకండక్టర్ చిప్ ల తయారీ రంగంలో ఈ సమూహానికి సహాయం లభిస్తుంది.

**డిజిటల్ ఇండియా జెనెసిస్**

ప్రధానమంత్రి 'డిజిటల్ ఇండియా జెనెసిస్' (జెన్- నెక్స్ట్ సపోర్ట్ ఫర్ ఇన్నోవేటివ్ స్టార్ట్-అప్) పేరిట జాతీయ అత్యాధునిక సాంకేతిక అంకుర సంస్థల వేదిక'ను ప్రారంభించారు.

**వ్యవస్థీకృత 'డిజిటల్ భారత భాషిణి'**

భారతీయ భాషలను సుసంపన్నం చేసే కార్యక్రమం 'డిజిటల్ భారత భాషిణి' ప్రారంభించబడింది. ఇది భారతీయ భాషలలో ఇంటర్ నెట్ తోపాటు డిజిటల్ సేవలను సులభంగా పొందడానికి వీలు కల్పిస్తుంది.

**ఇండియా శ్టాక్.గ్లోబల్ పోర్టల్**

'ఇండియాస్టాక్.గ్లోబల్' (Indiastack.global) పోర్టల్ ప్రారంభించబడింది. ఆధార్, యుపిఐ, డిజిలాకర్, కోవిన్ టీకా వేదిక, ప్రభుత్వ ఇ-మార్కెట్ ప్లేస్ (జిఇఎం), దీక్ష వేదిక, ఆయుష్మాన్ భారత్ డిజిటల్ ఆరోగ్య కార్యక్రమం సౌకర్యాలు ఇందులో లభ్యం.

## 'మైస్కీమ్' ప్రారంభం

ప్రధానమంత్రి 'మైస్కీమ్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇది సేవల అన్వేషణ వేదిక. ప్రజలకు ప్రభుత్వ పథకాల లభ్యతను ఇది సులభం చేస్తుంది.

## 'మేరీ పెహచాన్' ప్రారంభం

ప్రధాన మంత్రి 'మేరీ పెహచాన్'- పేరిట 'జాతీయ సింగిల్ సైన్-ఆన్' సదుపాయాన్ని ప్రారంభించారు. దీంతో పౌరులు వివిధ సేవల కోసం పలుమార్లు గుర్తింపు నమోదు చేసే శ్రమ తప్పుతుంది. 'నేషనల్ సింగిల్ సైన్-ఆన్' వినియోగదారు ప్రామాణీకరణ సేవ.

## సహజ వ్యవసాయంపై సూరత్ లో కార్యక్రమం

### భూ మాత-గో మాత సేవకు సహజ వ్యవసాయం ఒక అవకాశం

**సహజ వ్యవసాయం మన రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడమేగాక మన నేలను, పర్యావరణాన్ని రక్షిస్తుంది. ఈ మేరకు జూలై 10న సూరత్ లో సహజ వ్యవసాయంపై సదస్సును ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ- రైతులు ముందుకొచ్చి సహజ వ్యవసాయం చేపట్టాలని సూచించారు.**

గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ లో ప్రకృతి వ్యవసాయంపై సదస్సు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. 'సహజ వ్యవసాయం చేయడం భూ మాతకు సేవ చేయడమే"నని ఆయన అన్నారు. వాస్తవానికి భారతదేశం సహజంగానూ, సంస్కృతి పరంగానూ వ్యవసాయాధారిత దేశమని ఆయన పేర్కొన్నారు. అందువల్ల రాబోయే రోజుల్లో సహజ వ్యవసాయంపై ప్రజా ఉద్యమాలు ఎంతో విజయవంతం కాగలవని చెప్పారు. "మీరు సహజ వ్యవసాయం చేస్తే భూమాతకు సేవ చేసినవారవుతారు... నేలను, భూసార నాణ్యతను, దాని ఉత్పాదకతను కాపాడిన వారవుతారు.. సహజ వ్యవసాయంలో మీరు భాగస్వాములైతే గోమాతకూ సేవ చేసే భాగ్యం మీకు లభిస్తుంది" అని పేర్కొన్నారు.


ప్రధానమంత్రి తన ప్రసంగం కొనసాగిస్తూ- "ఎనిమిదేళ్ల కిందట మొదలైన ఈ కార్యక్రమం మారుతున్న కాలంతోపాటు తనకుతానుగా విస్తరించడం చూస్తే నాకెంతో సంతోషంగా ఉంది" అన్నారు. 'డిజిటల్ భారత్' ద్వారా, మనదేశం "భవిష్యత్ భారతం... ఆధునిక భారతం.. సుసంపన్న-సుదృఢ భారతం"గా పరివర్తనాత్మక మార్పువైపు వేగంగా కదలడానికి సంసిద్ధమైంది. అంతేకాదు... రాబోయే మూడు నాలుగేళ్లలో ఎలక్ట్రానిక్ రంగంలో తయారీని 300 బిలియన్ డాలర్లకు పైగా పెంచడం లక్ష్యంగా భారత్ కృషి చేస్తోంది. మొత్తం మీద భారతదేశం ఇప్పుడు 'చిప్ దిగుమతిదారు నుంచి చిప్ ఎగుమతిదారు'గా రూపాంతరం చెందాలని పట్టుదలతో ఉంది. అందుకు తగినట్లే సెమీకండక్టర్ చిప్ ల ఉత్పత్తి పెంపు నిమిత్తం భారతదేశంలో పెట్టుబడులు వేగంగా పెరుగుతున్నాయి. ■

# అమృత మహోత్సవం నుంచి స్వర్ణ శకానికి











భారత 75వ స్వాతంత్ర్య దినాన్ని ఉత్సవంగా నిర్వహించుకోవాలన్న నవ భారత నిర్మాణ సంకల్పంతో ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తూ, సరికొత్త కార్యక్రమాలు, పథకాలతో దేశ వర్తమాన, భవిష్యత్ ప్రణాళికలను రూపుదిద్దింది. తద్వారా మన దేశం శతాబ్ది (100వ) స్వాతంత్ర్య వేడుక నిర్వహించుకునే నాటికి ప్రతి ఒక్కరి కృషితో స్వయం సమృద్ధ భారత స్వప్నం సాకారమవుతుంది. అయితే, స్వాతంత్ర్య పునాదులపై సాకారం కాబోయే ఈ బృహత్ నిర్మాణం ఒక్కటే మన జాతి గమ్యం కాదు... నవ భారతావని రూపుదిద్దుకోవడానికి ఇది ఆరంభం మాత్రమే!

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ 75వ స్వాతంత్ర్య వార్షికోత్సవాలను ప్రజా భాగస్వామ్యంతో ఒక సంకల్పం స్థాయికి చేర్చడం ద్వారా దేశ ప్రగతిని ఎలా ముందుకు తీసుకెళ్తున్నారో తెలుసుకుందాం. మన సుసంపన్న వారసత్వం మనకో సరికొత్త గుర్తింపు దిశగా బాటలు వేస్తుండగా, 'సబ్ కా ప్రయాస్' (సమష్టి కృషి) తారకమంత్రంతో స్వర్ణ భారతావనికి పునాదులు వేస్తున్నారు.

స్వాతంత్ర్య అమృత మహోత్సవాలలో భాగంగా ఛత్తీస్ గఢ్ రాష్ట్రం.. బిలాస్ పూర్ జిల్లాలోని లోఖండి గ్రామ మహిళలు పర్యావరణ పరిరక్షణ, గ్రామీణాభివృద్ధికి ఒక విశిష్ట ఉదాహరణగా నిలిచారు. ఇంతకూ వారేం చేశారంటే- వర్షాకాలంలో గ్రామంలోని బంజరు భూమి నిండా నీరు మడుగులు కడుతుంది. కానీ, నిర్వహణ లోపంవల్ల ఈ నీరంతా త్వరగానే ఎండిపోతూంటుంది. ఈ పరిస్థితిని చక్కదిద్దడానికి గ్రామంలోని 410 మంది మహిళలు నడుం బిగించి 'జల్ సహేలీ' (జలసఖి) స్వయం సహాయ సంఘంగా ఏర్పడ్డారు. అటుపైన సదరు బంజరు భూమిలో తటాకం తవ్వారు. తదుపరి వర్షాకాలం నుంచి ఆ తటాకం నిండుగా నీటితో కళకళలాడటం ప్రారంభించింది. అందులో వారు బాతులు, చేపల పెంపకం కూడా చేపట్టారు. ఈ జలసాగు ద్వారా వచ్చిన ఆదాయంలో 30 శాతాన్ని వారు గ్రామాభివృద్ధికి అందజేయాలని నిర్ణయించారు.

ఇదే తరహాలో హర్యానాలోని యమునా నగర్ లో స్వాతంత్ర్య అమృత మహోత్సవాల్లో భాగంగా పఠన నైపుణ్యం పెంపు కార్యక్రమం ప్రారంభించారు. బాలల్లో చదువుపై శ్రద్ధ పెంచడానికి ఉద్దేశించిన ఈ కార్యక్రమం నేడు సానుకూల ఫలితాలతో ముందుకు సాగుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లలు ఇప్పుడు బడి బయట జ్ఞానవృద్ధికి తోడ్పడే పుస్తకాలు చదువుతూ సంప్రదాయ విద్యకు అదనంగా తమ నైపుణ్యాలకు పదును పెట్టుకోవడానికి కృషి చేస్తున్నారు. దీనికి అనుగుణంగా విద్యారంగంలో ప్రభుత్వ పాఠశాలల్లోని బాలల ఉన్నతీకరణ కోసం పఠన నైపుణ్యం పెంపు కార్యక్రమం ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ మేరకు 3 నుంచి 8వ తరగతి విద్యార్థులందరూ గ్రంథాలయంలో ఉపాధ్యాయుల పర్యవేక్షణ కింద రోజూ ఏదైనా పుస్తకం చదవడానికి అరగంట సమయం ఇచ్చేవారు. ఈ క్రమంలో కొందరు బాలలు కవిత్వం మీద, మరికొందరు కథలు లేదా ఇతర పుస్తకాల పైన ఆసక్తి చూపుతున్నారు. అంతేకాకుండా, బాలలు తమకు నచ్చిన పుస్తకాలు చదివిన తర్వాత మరునాటి ఉదయం ప్రార్థన సమావేశంలో వాటి సారాంశాన్ని వివరిస్తారు.


ఈ కార్యక్రమం ద్వారా రాయడం, చదవడంలో చిన్నారుల ప్రతిభ కూడా వెలుగు చూస్తోంది. ఇక హర్యానాలోని కురుక్షేత్ర పరిధిలో గల కిర్మచ్ గ్రామంలో అమృత సరోవర పథకం ప్రారంభించగా, దీనికి రూ.1.26 కోట్ల బడ్జెటు కేటాయించారు. స్వాతంత్ర్య అమృత మహోత్సవాల నేపథ్యంలో చారిత్రక సరస్సుల పునరుద్ధరణ-సుందరీకరణలో భాగంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ప్రతి నీటి చుక్కనూ ఒడిసి పట్టుకునే ప్రయత్నం ఈ పథకంలో ఒక భాగంగా ఉంటుంది. ఈ సరస్సుల రూపంలో భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన నీటి వనరులు ఒక వరంగా లభిస్తాయి.

# సేవ, అంకితభావం, అకుంఠిత దీక్షామృతం




## ప్రపంచంలో అత్యంత భారీ, వేగవంతమైన కోవిడ్ టీకాల కార్యక్రమం

- "భారతీయులు ఒక నిర్ణయం తీసుకున్నారంటే వారికి అసాధ్యమంటూ ఏదీ లేదు" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓ సందర్భంలో అన్నారు. ఆ మేరకు దేశం 200 కోట్ల టీకాల లక్ష్యం చేరుకోవడం ద్వారా ప్రధాని నమ్మకాన్ని నిలబెట్టడమేగాక 75వ స్వాతంత్ర్య వార్షికోత్సవాలను చిరస్మరణీయం చేసింది. అలాగే 'వసుధైవ కుటుంబకం' అన్న భారతీయ విలువలు ప్రాతిపదికగా 'వ్యాక్సిన్ మైత్రి' కింద ప్రపంచానికి 24 కోట్ల టీకా మోతాదులను అందజేసింది.
- ప్రపంచంలోనే అత్యంత భారీ, వేగవంతమైన టీకాల కార్యక్రమం నమోదు చేసిన రికార్డులలో ఒకే రోజు 25 కోట్ల టీకాలు వేయడం కూడా ఒకటి. ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ రోగనిరోధకత కల్పన కార్యక్రమం నేడు 'కోవిన్' అనువర్తనం ద్వారా 110 కోట్ల టీకాల నమోదుతో సరికొత్త రికార్డు కూడా సృష్టించింది. 18 ఏళ్లు దాటిన వయోజనులలో 98 శాతం తొలి మోతాదు టీకా పొందగా- 18 ఏళ్లు పైబడినవారిలో 90 శాతం రెండో మోతాదు టీకా తీసుకున్నారు. మరోవైపు 16 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో తొలి మోతాదు 100 శాతం పూర్తికాగా, 11 రాష్ట్రాల్లో రెండో మోతాదు 100శాతం పూర్తయింది.




**భారతదేశం ఒకటిన్నర సంవత్సరంలో 200 కోట్ల టీకా మోతాదులతో సరికొత్త రికార్డు సృష్టించింది**

## 6.55 కోట్ల కుళాయి కనెక్షన్లు

జల్ జీవన్ మిషన్ కింద 2019 ఆగస్టు నుంచి నేటిదాకా మంజూరు

## ప్రధానమంత్రి గృహవసతి పథకం

ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పట్టణ-గ్రామీణ ప్రాంతాల్లో 3 కోట్లకు పైగా ఇళ్లు మంజూరు

## 11.5 కోట్ల మరుగుదొడ్లు

స్వచ్ఛభారత్ మిషన్ కింద 11.5 కోట్ల మరుగుదొడ్ల నిర్మాణం

## స్టాండ్ అప్ ఇండియా

ఎస్.సి, ఎస్.టి లబ్ధిదారులకు రూ.5,300 కోట్లకు పైగా రుణాలు మంజూరు

## 12.89 కోట్ల మంది

ప్రజలకు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ద్వారా ప్రయోజనాలు

## ఏకలవ్య ఆశ్రమ పాఠశాలలు

దేశంలో 2014నాటితో పోలిస్తే ఏకలవ్య పాఠశాలల సంఖ్యలో ఐదు రెట్లు పెరుగుదల

సుమారు

**35**

కోట్ల మంది చిన్న పారిశ్రామికవేత్తలకు వ్యాపార విస్తరణ కోసం ముద్రా యోజన కింద రుణాలు మంజూరు

అమృత మహోత్సవాల పరంపర కింద 'వాడి పారేసే ప్లాస్టిక్ నిషేధం' అమలుకు మద్దతుగా రాజస్థాన్ జీప్ క్లబ్ జూలై 1న అమర జవాన్ జ్యోతి వద్ద ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించింది. జూలై 1 నుంచి ఈ ప్లాస్టిక్ వస్తువుల తయారీ, విక్రయం, నిల్వ ఎగుమతిని ప్రభుత్వం నిషేధించిన సంగతి తెలిసిందే. ప్లాస్టిక్ వ్యర్థాలతో ఏర్పడే కాలుష్యం తగ్గింపు లక్ష్యంగా ఈ నిషేధం అమలులోకి వచ్చింది. 'సింగిల్ యూజ్' అంటే- మనం ఒకసారి మాత్రమే వాడి-పారేసే, పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వస్తువులకు సూచిక. ఈ నేపథ్యంలో ప్లాస్టిక్ సంచులకు బదులు నూలు సంచులను ఉపయోగించవచ్చు. ఇలాంటి లెక్కలేనన్ని వినూత్నమార్పుల

Azadi Ka Amrit Mahotsav

- గుర్తింపు పొందిన అంకుర సంస్థలు 73,079
- టోక్యో ఒలింపిక్స్-2020లో అత్యుత్తమ క్రీడా ప్రదర్శనతో ఒలింపిక్స్ (7 పతకాలు), పారాలింపిక్స్ (19 పతకాలు) క్రీడల్లో కొత్త రికార్డు
- 2022 చివరికల్లా 7 కొత్త 'ఐఐఎం'ల ఏర్పాటుతో మొత్తం 20 అవుతాయి.
- మరో 22 'ఎయిమ్స్'తో దేశంలో ఈ సంస్థల సంఖ్య త్వరలో మూడు రెట్లు పెరుగుతుంది.
- సాంకేతిక అంకుర సంస్థల ద్వారా 2017-2021 మధ్య 23 లక్షల ప్రత్యక్ష-పరోక్ష ఉద్యోగాల సృష్టి.
- దేశంలో 7 కొత్త 'ఐఐటి'లతో వీటి సంఖ్య 23కు చేరింది.
- 320 కొత్త విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేయబడ్డాయి.
- 1,000 ఖేలో ఇండియా కేంద్రాలు ఏర్పాటవుతున్నాయి.
- 'ఉమాంగ్' అనువర్తనం ద్వారా 20,522 కు పైగా ప్రభుత్వ సేవల లభ్యత.
- 2014 నాటికి 5 నగరాలకు మాత్రమే పరిమితమైన మెట్రో నేడు (2022) 27 నగరాలకు విస్తరించింది.
- 4,371 నగరాలకు ఒడిఎఫ్ హోదా ప్రకటించబడింది.
- 'అమృత్' కింద 4268 పట్టణాభివృద్ధి ప్రాజెక్టులు పూర్తయ్యాయి.
- 2014 నుండి 3.26 లక్షల కి.మీ. గ్రామీణ రహదారులు నిర్మితమయ్యాయి.
- జాతీయ జలమార్గాల చట్టం-2016 కింద 111 జలమార్గాలు జాతీయ మార్గాలుగా ప్రకటన.
- 2014 నుంచి రోడ్డు రవాణా- హైవే బడ్జెట్ కేటాయింపులలో 500 శాతం పెరుగుదల.
- 34 నెలల్లో రైలు ప్రయాణాల్లో ప్రాణనష్టం ఒక్కటి కూడా లేదు.
- హైవేల నిర్మాణ వేగం రోజుకు 37 కిలో మీటర్లు.
- 8,727కు పైగా జనౌషధి కేంద్రాలు.
- మిషన్ ఇంద్రధనుష్ ద్వారా 5 కోట్ల మంది తల్లులు-పిల్లలకు టీకాల రక్షణ.
- రక్షణ ఎగుమతులు 6 రెట్లు పెరిగాయి.
- ఉక్రెయిన్ నుంచి స్వదేశానికి 22,500 మంది భారతీయుల సురక్షిత తరలింపు.
- దిగ్బంధం సమయంలో 20 కోట్ల మంది మహిళల ఖాతాలకు నగదు బదిలీ.
- డిజిటల్ ఇండియా కింద 4.63 లక్షల సార్వత్రిక సేవా కేంద్రాలు పని చేస్తున్నాయి.
- ప్రపంచంలోనే అతిపెద్ద సోలార్ పార్క్ రాజస్థాన్ లోని భడ్లాలో ప్రారంభం; సామర్థ్యం: 2,200 మెగావాట్లు.
- జనౌషధి కేంద్రాల ద్వారా కేవలం ఒక రూపాయికే 21 కోట్లకు పైగా శానిటరీ ప్యాడ్లు అందించబడ్డాయి.

'ఉడాన్' పథకం కింద చౌక విమానయానం ద్వారా కోటి మందికి పైగా లబ్ధి పొందారు

'భారత్ నెట్' కింద దేశవ్యాప్తంగా 5.67 లక్షల కిలోమీటర్ల ఆప్టికల్ ఫైబర్ కేబుల్ వేయబడింది

'పిఎం గతిశక్తి' బృహత్ ప్రణాళిక సహా మౌలిక సదుపాయాల కల్పనకు రూ.100 లక్షల కోట్లు.

ఆయుష్మాన్ భారత్ కింద 17.9 కోట్ల మందికి ఆరోగ్య కార్డులు. 22 కోట్లకు పైగా డిజిటల్ ఆరోగ్య గుర్తింపు కార్డుల సృష్టి

45.21 కోట్ల జన్ ధన్ ఖాతాలు ప్రారంభం. పిఎం సురక్ష బీమా పథకం కింద 28.61 కోట్ల మందికి రక్షణ

డిజిటల్ ఇండియా కింద 4.63 లక్షల సార్వత్రిక సేవా కేంద్రాలు

పరిశుభ్ర పర్యావరణం దిశగా 2070కల్లా శూన్య ఉద్గార స్థాయి సాధిస్తామని భారత్ వాగ్దానం

సౌరశక్తి స్థాపిత సామర్థ్యం 2014 నుంచి 1,900 రెట్లు పెంపు. దాదాపు 70 శాతం దిగివచ్చిన సౌరశక్తి రేట్లు.

ఉదంతాలు స్వాతంత్ర్య అమృత మహోత్సవాలను ముందుకు నడుపుతున్నాయి. స్వాతంత్ర్య సమరంలో సామాన్య ప్రజల భాగస్వామ్యం అధికంగా ఉండేది.

చరఖా, ఉప్పు వంటివి స్వాతంత్ర్య ఉద్యమంతో ప్రజలను మమేకం చేయడానికి శక్తిమంతమైన చిహ్నాలుగా దోహదం చేశాయి. అదే తరహాలో స్వాతంత్ర్య 75 వార్షికోత్సవాన్ని అమృత మహోత్సవంగా నిర్వహించుకోవాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం కూడా ఒక సంకేతంగా మారింది. ఇదిప్పుడు అమృత యాత్ర నుంచి స్వర్ణోత్సవాల నాటికి నవ భారతం నిర్మాణం దిశగా సాగుతోంది. స్వాతంత్ర్య అమృత మహోత్సవం ఇవాళ శక్తి అమృతంగా, కొత్త ఆలోచనల అమృతంగా, కొత్త సంకల్పాల అమృతంగా, స్వావలంబన అమృతంగా

# అమృత సంవత్సరంలో కొత్త సంకల్పాలతో సరికొత్త ప్రయాణం ప్రారంభం

## ప్రధానమంత్రి గతిశక్తి



దేశంలో తొలిసారి 16 మంత్రిత్వ శాఖలు, విభాగాలను డిజిటల్ మాధ్యమాలతో అనుసంధానించడం ద్వారా ప్రభుత్వంలో మెరుగైన సమన్వయాన్ని ప్రోత్సహిస్తూ అభివృద్ధి ప్రాజెక్టులలో జాప్యానికి తావులేకుండా చూడటం లక్ష్యంగా గతిశక్తి జాతీయ బృహత్ ప్రణాళిక శ్రీకారం చుట్టుకుంది. ఇందులో భాగంగా దేశంలో ఎక్కడ, ఎలాంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టు చేపట్టినా దీని పరిధిలోకి వస్తుంది. ఈ పథకం 2024-2025 నాటికి ప్రభుత్వం సాధించాలనుకుంటున్న అనేక ప్రతిష్టాత్మక లక్ష్యాలను చేరుకోగలదు. ఇందులో రూ.100 లక్షల కోట్లకు పైగా విలువైన దశలవారీ జాతీయ మౌలిక వసతుల కల్పన ప్రణాళిక కూడా ఒక భాగంగా ఉంది.

## కొత్త శిఖరాలకు చేరనున్న సహకార సంస్థలు

దేశాభివృద్ధిలో సహకార సంఘాలకు కీలకపాత్ర కల్పించే లక్ష్యంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశంలో తొలిసారి సహకార మంత్రిత్వశాఖను ఏర్పాటు చేశారు. 'సహకారంతో స్వావలంబన' మంత్రాన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేయబడిన ఈ శాఖ నిజమైన ప్రజా భాగస్వామ్య ఆధారిత ఉద్యమానికి మద్దతిస్తుంది.

## ఆయుష్మాన్ భారత్ డిజిటల్ ఆరోగ్య కార్యక్రమం

పౌరులందరి ఆరోగ్య సమాచారం డిజిటల్ రూపంలో ఉంటుంది. ఈ పథకం 2021 సెప్టెంబర్ 27నుంచి అమలులోకి వచ్చింది. ఆధార్ తరహాలో వ్యక్తుల ఆరోగ్య సమాచారమంతా ఇందులో ఉంటుంది. ఈ ప్రత్యేక గుర్తింపుతో చిటికెలో ఆరోగ్యంపై అంచనా వీలవుతుంది. దీని కింద ఇప్పటిదాకా సుమారు 22 కోట్ల ఆరోగ్య ఖాతాలు తెరవబడ్డాయి.

## అగ్నిపథ్ పథకం

బలమైన సైన్యం, శక్తిమంతమైన దేశం స్ఫూర్తితో 2022 జూన్ 16న ఈ పథకం ప్రకటించబడింది. దేశంలో యువతరం 18 శాతంగా ఉన్న నేపథ్యంలో సైనిక బలగం కూడా యువశక్తితో నిండాల్సి ఉంది. తొలి నియామక ప్రక్రియ కింద 4 ఏళ్లకుగాను 46,000 మంది అగ్నివీరులను ఎంపిక చేస్తారు. ఈ సంఖ్య క్రమంగా పెరుగుతుంది. ఎంపికయ్యే వారిలో 25 శాతానికి సైన్యంలో శాశ్వత నియామకం లభిస్తుంది.

## పీఎం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మౌలిక వసతుల కార్యక్రమం



దేశ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను సమితి స్థాయి నుంచి జిల్లా-రాష్ట్ర/కేంద్ర స్థాయి దాకా మెరుగుపరచడం కోసం ప్రధాని నరేంద్ర మోదీ ఈ పథకానికి 2021 అక్టోబరు 25న వారణాసిలో శ్రీకారం చుట్టారు. దీనికోసం ఐదేళ్లలో రూ.64 వేల కోట్లు వెచ్చిస్తారు. ఈ పథకం కింద ఉత్తరప్రదేశ్ లోని 75 జిల్లాల్లో అత్యవసర చికిత్స విభాగాలు ఏర్పాటు చేస్తారు.

రూపుదాల్చింది. అమృత మహోత్సవ సంవత్సరంలో పునాది వేయడం ద్వారా సమున్నత, అద్భుత దేశ నిర్మాణం దిశగా భారత్ తన ప్రగతి పయనానికి శ్రీకారం చుట్టింది.

ఆ విధంగా ఈ అమృతకాల అభివృద్ధి ప్రయాణం భవిష్యత్ భారతదేశానికి సుసంపన్న, ఉజ్వల వారసత్వంగా మారుతుంది.

స్వాతంత్ర్య దినోత్సవానికి 75 వారాల ముందు- దండి యాత్ర వార్షికోత్సవం నేపథ్యంలో 2021 మార్చి 12న ప్రారంభమైన ఈ అమృత మహోత్సవం ఎంతో పవిత్ర ధ్యేయంతో కూడినది. ఈ మేరకు స్వాతంత్ర్య అమృత మహోత్సవంలో భాగస్వాములైన 130 కోట్ల ప్రజానీకం లక్షలాది స్వాతంత్ర్య సమరయోధుల నుంచి స్ఫూర్తి

## బాలికలకు సైనిక పాఠశాలల్లో ప్రవేశం



కేంద్ర ప్రభుత్వం 2021-2022 విద్యా సంవత్సరం నుంచి సైనిక పాఠశాలల్లో బాలికలకు ప్రవేశం ప్రారంభించింది. అలాగే 2021 నవంబరు నాటి 'ఎన్.డి.ఎ' పరీక్షకు తొలిసారి బాలికలు కూడా హాజరవగా, హరియాణా అభ్యర్థి షానన్ మహిళల బ్యాచ్ లో అగ్రస్థానంలో నిలిచింది.

## పిఎం పోష్టికాహార పథకం

దేశంలోని 11.20 లక్షల పాఠశాలల్లో చదువుతున్న 11.80 కోట్ల మంది బాలబాలికలు ఈ పథకం పరిధిలోకి వస్తారు. ఇది 2021 సెప్టెంబరు 29న ప్రారంభం కాగా, ఇప్పుడు పోష్టికత జోడించిన బలవర్ధక బియ్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం కోసం రూ.1.30 లక్షల కోట్లు కేటాయించారు.

## నదుల సంధానం ప్రాజెక్టు

నదుల అనుసంధానం అనేది వరద పోటెత్తే 'మిగులు' జలాల పరీవాహకం నుంచి 'లోటు'గల ప్రాంతాలకు నీటి బదిలీకి ఉద్దేశించిన పథకం. ఇందుకోసం 30 సంధాన ప్రాజెక్టులు గుర్తించగా తొలి పథకంగా కెన్-బెత్వా సంధానానికి నిధులు కేటాయిస్తూ 2021 డిసెంబర్ 8న మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

## ప్రధానమంత్రి స్వామిత్వ యోజన

గ్రామీణ ప్రాంతాల్లో భూమి హక్కుకు ఎలాంటి ఆధారాలు లేనివారికి 2021 ఏప్రిల్ 24న ప్రారంభమైన ఈ పథకం కింద యాజమాన్య కార్డులు అందజేస్తున్నారు. ఈ మేరకు డ్రోన్ల సాయంతో 1.35 లక్షలకు పైగా గ్రామాల్లో సర్వే పూర్తికాగా, 36 లక్షలకు పైగా ఆస్తి కార్డులు పంపిణీ చేయబడ్డాయి.

## ఆనకట్టల భద్రత చట్టం

దేశంలో ఆనకట్టల భద్రతకు, సజావుగా నిర్వహణకు భరోసాతోపాటు రాష్ట్రాల మధ్య వివాదాలకు స్వస్తి దిశగా కేంద్ర ప్రభుత్వం 'ఆనకట్టల భద్రత చట్టం-2021'ని తెచ్చింది. ఇది 2021 డిసెంబరు 30 నుంచి అమలులోకి వచ్చింది. దేశంలో 5,334 ప్రధాన ఆనకట్టలు ఉండగా, మరో 411 వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయి.

## మిషన్ శక్తి

ఇది మహిళల జీవితచక్రం స్థిరత్వాన్ని ప్రభావితం చేసే సమస్యలను దృష్టిలో ఉంచుకుంటూ వారి సాధికారత కల్పనకు ఉద్దేశించిన సమగ్ర కార్యక్రమం. ఈ సంయుక్త పథకం కింద 'సంబల్', 'సక్షమ్' అనే రెండు ఉప పథకాలున్నాయి. ఇందుకోసం 2021-2022 నుంచి 2025-2026 దాకా రూ.15,761 కోట్ల అంచనా వ్యయానికి ఆమోదం లభించింది.

## పిఎల్ఐ

స్వయం సమృద్ధ భారతం లక్ష్యంగా తయారీ సామర్థ్యం, ఎగుమతుల పెంపు కోసం 2021-2022 ఆర్థిక సంవత్సరంలో 13 ప్రధాన రంగాల కోసం రూ.1.97 లక్షల కోట్లతో 'పిఎల్ఐ' పథకం ప్రవేశపెట్టారు. దీన్ని 2021 సెప్టెంబరులో డ్రోన్లు, వాటి విడిభాగాలకూ విస్తరించారు. దీంతో 14 రంగాల్లోని పరిశ్రమలకు 60 లక్షల కొత్త ఉద్యోగాలను సృష్టించే సామర్థ్యం కలిగింది.

## సూక్ష్మ యూరియా అభివృద్ధి

దేశంలో సూక్ష్మ యూరియా అభివృద్ధికి 2021 జూన్ నెలలో పనులు ప్రారంభం కాగా, 2022 మే నెలలో తొలి ప్లాంటు ఏర్పాటైంది. ఇది రోజుకు 500 మిల్లీ లీటర్లుగల 1.5 లక్షల సీసాలదాకా ఉత్పత్తి చేస్తుంది. భవిష్యత్తులో మరో 8 ప్లాంట్లు ఏర్పాటై యూరియా కోసం విదేశాలపై ఆధారపడటం తగ్గుతుంది.

## ఇ-శ్రమ్ పోర్టల్

దేశంలో అసంఘటిత కార్మికుల సమాచార నిధి రూపకల్పన లక్ష్యంగా 2021 ఆగస్టు 26న ఈ పోర్టల్ ప్రారంభించబడింది. ఇంతకుముందు ఎన్నడూ ఇలా డిజిటల్ సమాచార నిధి లేదు. ఈ నేపథ్యంలో 2022 జూలై 14 వరకూ 27.98 కోట్లమంది అసంఘటిత కార్మికులు ఈ పోర్టల్లో నమోదు చేసుకున్నారు.

పొందుతారు. తద్వారా సమున్నత లక్ష్యాలను సాధించాలనే ఆకాంక్ష బలంగా ఉంటుంది. ఈ 75వ స్వాతంత్ర్య వార్షికోత్సవం ప్రస్తుత తరానికి అమృతంలాంటిది.

ఇది ఎలాంటి అమృతమంటే.. జనం కోసం, దేశం కోసం జీవితాన్ని అంకితం చేయగల స్ఫూర్తినిస్తుంది. ఈ నేపథ్యంలో స్వాతంత్ర్య అమృత మహోత్సవం తన ఏడాది సుదీర్ఘ పయనంలో చాలావరకూ పూర్తి చేసుకుంది. స్వాతంత్ర్యం కోసం ఎనలేని పోరాటాలు, త్యాగాల శక్తి ప్రభావం ఈ యాత్ర సాగుతున్న కొద్దీ భారత దేశమంతటా విస్తరించింది. ఇదంతా కేవలం ప్రజల భాగస్వామ్యంతో మాత్రమే సాధ్యమైంది. స్వాతంత్ర్య అమృత మహోత్సవం ప్రజల భాగస్వామ్యంతో

## స్వాతంత్ర్య సమరం@75

స్వాతంత్ర్య ఉద్యమ పయనం ఎలాంటిది? విస్మరణకు గురైన లేదా చరిత్ర పుటల్లో సముచిత స్థానం లభించని అజ్ఞాత వీరుల కథనాలు... అలాంటి గొప్ప ధీరోదాత్తుల ఉత్తేజపూరిత కథలను వెలుగులోకి తేవడం, వారి నుంచి స్ఫూర్తి పొందడం.

## సంకల్పం@75

నిర్దేశిత లక్ష్యాల సాధనకు కట్టుబాటు. ఆ లక్ష్యాల గురించి సమాచార వ్యాప్తి. ఆయా రంగాలకు సంబంధించిన కార్యక్రమాల నిర్వహణ. అన్ని ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో విజయపథ నిర్దేశం.

## ఆలోచనలు@75

వసుధైవ కుటుంబకం, జాతీయ భద్రత, ఆవిష్కరణలు, శాంతి-ఐక్యత, భారత భావన, అభివృద్ధి, భారతదేశాన్ని ఏకతాటిపై నిలిపే న్యాయంసహా సుస్థిర-పర్యావరణ ప్రగతి.

## విజయాలు@75

స్వాతంత్ర్య 75వ సంవత్సరం నాటికి మహిళలు, యువతరం, గ్రామీణం, పర్యావరణం, వలస కార్మికులు, రక్షణ, ఆర్థిక వ్యవస్థ వంటి వివిధ రంగాల్లో విప్లవాత్మక మార్పులు.. ఇవన్నీ స్వాతంత్ర్య అమృత మహోత్సవ సంవత్సరంలో భారీ ఉత్సవాలుగా నిర్వహించుకునేవి కావాలి. తద్వారా అమృతకాల పయనానికి నవ్యోత్తేజం లభిస్తుంది.

## కార్యాచరణ@75

ఈ 75వ సంవత్సరంలో ప్రత్యేక చర్యలు.. స్వచ్ఛ భారతం, ఆరోగ్య భారతం, స్వయం సమృద్ధ భారతం, ఒకే భారతం-శ్రేష్ఠ భారతం, ఒకే దేశం-ఒకే రేషన్ కార్డు, ఒకే వ్యవసాయ మార్కెట్, సబ్ కా సాథ్- సబ్ కా వికాస్- సబ్ కా విశ్వాస్, నైపుణ్యాభివృద్ధి, డిజటల్ భారతం, నవ్య జాతీయ విద్యావిధానం నుంచి జి.ఎస్.టి వంటి వినూత్న కృషిదాకా...

## అమృత మహోత్సవం.. స్వాతంత్ర్య నవోదయం

రెండేళ్లపాటు సాగే అమృత మహోత్సవాలు స్వాతంత్ర్య 75వ వార్షికోత్సవానికి 75 వారాల ముందు ప్రారంభమయ్యాయి. ఈ వ్యవధిలో 50 వేలకు పైగా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఇందులో 150కి పైగా దేశాలు, అన్ని రాష్ట్రాల్లోని 55 మంత్రిత్వశాఖలు-విభాగాలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమాలన్నీ ఐదు ఇతివృత్తాల కింద నిర్వహించబడ్డాయి.

స్వావలంబన దిశగా ఒక ఉద్యమాన్ని సృష్టించింది. ఇందులో కళ, సంస్కృతి, పాటలు, సంగీతం తదితర కళారూపాలు కూడా మమేమకం అయ్యాయి. అది ఆవిష్కరణల సవాలు.. జాతీయ గీతం..

స్వాతంత్ర్య సమరయోధుల సంస్మరణార్థ ముగ్గుల పోటీ వంటిది ఏదైనప్పటికీ ప్రతిచోటా పిల్లలు-యువత-మహిళలదాకా ప్రతి ఒక్కరి రూపంలో ప్రజా భాగస్వామ్యం ప్రస్ఫుటమైంది. అమృత మహోత్సవం, అమృత కాలంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికత సుస్పష్టంగా ఉంది. ఈ వేడుకలకు ఆయన ఆది నుంచీ పునాది వేశారు. ఈ మేరకు 2022 ఆగస్టు 15న ఎర్రకోట బురుజులపై ఆయన తొమ్మిదోసారి త్రివర్ణ పతాకం ఎగురవేసే నాటికి ఈ స్ఫూర్తి దేశమంతటా వ్యాపిస్తుంది. తద్వారా 'సబ్ కా సాథ్-సబ్ కా వికాస్-సబ్ కా విశ్వాస్-సబ్ కా ప్రయాస్' తారకమంత్ర సాకారానికి కృషిచేస్తూ దేశాన్ని ముందుకు నడుపుతామని ప్రతి పౌరుడూ ప్రతిజ్ఞ చేసేలా ఇదొక భారీ పండుగ కావాలి. ప్రజల ఉత్సాహం స్వాతంత్ర్య అమృత మహోత్సవాలలో ప్రజా భాగస్వామ్య వర్ణాన్ని నింపింది.

### అమృత మహోత్సవం పండుగగా మారిన వేళ!

"వేడుక లేని సంకల్పం... కృషి ఎంత గొప్పదైనా నిష్ఫలమే"నని భారతీయ సంస్కృతి మనకు బోధిస్తోంది. ఏదైనా సంకల్పం వేడుక

## స్వాతంత్ర్య అమృత మహోత్సవ కార్యక్రమాల వెనుక ఆలోచన, వ్యూహం

ఏ కార్యాన్నైనా విజయవంతం చేయడానికి ప్రభుత్వ సమీకరణ శక్తి ద్వారా ప్రభుత్వ-ప్రైవేటు రంగాలు, స్వచ్ఛంద-ఇతర సంస్థలు, సమాజంలోని అన్నివర్గాలనూ ఏకతాటిపైకి తెచ్చి 'సబ్ కా ప్రయాస్' స్ఫూర్తిని ప్రోది చేయడం దీని లక్ష్యం. ఈ దిశగా ప్రణాళిక, వ్యూహం రూపకల్పనలో స్వాతంత్ర్య సమరం, సంస్కృతి-ఆధ్యాత్మికత, పౌష్టికత, క్రీడా దారుఢ్యం, పర్యావరణం-సుస్థిర ప్రగతి, అందరికీ న్యాయం, అణగారిన వర్గాలకు సంతృప్త స్థాయిలో చేయూత, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సుపరిపాలన, ఆహారం-వ్యవసాయం, ఆవిష్కరణలు, శాస్త్ర-సాంకేతిక విజ్ఞానం వగైరాలపైనా దృష్టి సారించాల్సి ఉంది.

## అమృత మహోత్సవంలో కొన్ని ప్రత్యేక కార్యక్రమాలు

- ఇండియా గేట్ వద్ద నేతాజీ హోలోగ్రామ్
- వినియోగదారులకు సాధికారత
- విద్యార్థుల ద్వారా ప్రధానికి పోస్ట్ కార్డులు రాయించడం
- పునరుత్పాదక శక్తి
- పోషకాహార మాసం - పోషకాహార ఉద్యానం
- ఆవిష్కరణ హ్యాకథాన్
- విజ్ఞానం సర్వత్రా పూజించబడుతుంది.
- అంతర్జాతీయ ప్రదర్శన సదస్సు
- జాతీయ సాంస్కృతిక ఉత్సవం
- ఉమాంగ్, ఉడాన్- మకర సంక్రాంతి
- భారతం
- ధారా-వేద గణితం
- ఎర్రకోట వద్ద వేడుకలు



రూపం సంతరించుకున్నపుడు అది లక్షల, కోట్ల మంది ప్రజల్లో శక్తి నింపి, పట్టుదలను రగిలించి ముందడుగు వేయిస్తుంది.

ఈ స్ఫూర్తి 130 కోట్ల ప్రజల సమీకరణ, అనుసంధానం ద్వారా స్వాతంత్ర్య అమృత మహోత్సవాలు చేపట్టడంతో మొదలైంది. ఈ పండుగల ప్రధాన స్ఫూర్తి ప్రజా భాగస్వామ్యమే. ఈ 75వ స్వాతంత్ర్య వార్షికోత్సవం ఒక పండుగగా మారి స్వాతంత్ర్య సమర స్ఫూర్తి, త్యాగం, అంకితభావం తదితరాలు నేటి తరానికీ అనుభవంలోకి వచ్చాయి. తద్వారా ఇది సనాతన భారత ఆత్మవిశ్వాసం సాక్షాత్కరించే పండుగగా రూపుదాల్చింది; ఇందులో ఆధునిక భారత ప్రకాశం; మార్మిక ఆధ్యాత్మిక వెలుగు కూడా ఉన్నాయి; అంతేకాదు, భారత శాస్త్రవేత్తల ప్రతిభ-సామర్థ్యాల దూరదృష్టి ఉంది.

ఈ 75 వారాల్లో దేశవిదేశాల్లో 50 వేలకు పైగా కార్యక్రమాలు సాగాయి. ఇందులో 55 మంత్రిత్వ శాఖలు/విభాగాలు తమ భాగస్వామ్యంతో ప్రభుత్వ సమష్టి శక్తిని చాటాయి. ఆ మేరకు సామూహిక కృషి ద్వారా ఈ వేడుక ప్రజలను ఆకట్టుకుంది. వీటన్నిటినీ బట్టి ఈ కార్యక్రమాల ఘనతను, విజయాన్ని కూడా అంచనా వేయొచ్చు. అమృత మహోత్సవాల్లో సగటున గంటకు 4 కార్యక్రమాల వంతున నిర్వహించారు. ఐదు ఇతివృత్తాల కింద విభజించడం ద్వారా అమృత వేడుకలు ముందుకు సాగేందుకు ప్రణాళిక రూపొందించారు.

సదరు ఇతివృత్తాల్లో "స్వాతంత్ర సమరం, ఆలోచనలు@75, విజయాలు@75, కార్యాచరణ@75, సంకల్పం@75" భాగంగా ఉన్నాయి. స్వాతంత్ర్య అమృత మహోత్సవ వేళ కోవిడ్ రెండు, మూడు దశలు విరుచుకుపడ్డాయి. దీంతో అనేక కార్యక్రమాలు ద్వంద్వ పద్ధతిలో సాగాయి. విద్యార్థులు ప్రధానమంత్రికి పోస్టు కార్డులు రాశారు. బ్రిటిష్ పాలకులు నిషేధించిన కవితలను స్వేచ్ఛాగళం పేరిట సేకరించి ప్రదర్శించారు. అలాగే 1857నాటి ప్రథమ స్వాతంత్ర్య పోరాటాన్ని స్మరిస్తూ 'వందేభారత్ నృత్యోత్సవం' ప్రదర్శించారు. ఇంకా అనేక కార్యక్రమాల్లో భాగంగా జాతీయ గీతాలాపన, ముగ్గుల పోటీ, స్వాతంత్ర్య సమరంలోని అజ్ఞాత వీరుల అన్వేషణ, పరిశోధన-కథనాల కూర్పు చేపట్టారు. అలాగే నా గ్రామం-నా వారసత్వం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఇవన్నీ ప్రజల హృదయాల్లో కొత్త శక్తి నింపాయి.

## 75వ స్వాతంత్ర్య వార్షికోత్సవానికి 75 అంకె ఎలా సంకేతంగా మారిందంటే..

- నగరాల అభివృద్ధి లక్ష్యంగా 2021 అక్టోబరు 5న ఉత్తర్ ప్రదేశ్ లో 75 పథకాలకు శంకుస్థాపన చేయబడింది.
- ఉత్తర్ ప్రదేశ్ లోని 75 జిల్లాల్లో 75 వేల మంది లబ్ధిదారులకు పక్కా ఇళ్ల తాళాలు అప్పగించబడ్డాయి. అలాగే బ్యాటరీతో నడిచే 75 విద్యుత్ బస్సులు ప్రారంభించబడ్డాయి
- దేశంలో 18 ఏళ్లు పైబడిన, 60 ఏళ్లలోపువారికి ప్రభుత్వ ఆస్పత్రులలో 75 రోజులపాటు కోవిడ్-19 ముందు జాగ్రత్త టీకా ఉచితంగా వేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

### విభజన బీభత్స సంస్మరణ దినం నిర్వహణ

స్వాతంత్ర్య 75వ వార్షికోత్సవాల నేపథ్యంలో దేశ విభజన నాటి భయానక సంస్మరణ దినం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. నాటి బీభత్స బాధితులకు ప్రతి భారతీయుడి తరఫునా నివాళిగా ఈ నిర్ణయం తీసుకోబడింది.

### 75 వందేభారత్ రైళ్లు

75 వారాల అమృత మహోత్సవాలలో దేశం నలుమూలలను కలిపేలా 75 వారాల్లో 75 వందేభారత్ రైళ్లు నడపడంపై ప్రకటన

### 75 మంది యువ రచయితలు

అమృత వేడుకల్లో స్వాతంత్ర్య యోధులపై పుస్తకం రాసేందుకు 75 మంది యువ రచయితల ఎంపిక



**"ఈ 21 వ శతాబ్దంలో ప్రపంచం వేగంగా మారిపోతోంది. కొత్త అవసరాలకు అనుగుణంగా భారతదేశ ప్రజానీకం, యువతరంలో ఆశలు, ఆకాంక్షలు పెరిగిపోతున్నాయి. అందుకు తగినట్లు మన ప్రజాస్వామ్య వ్యవస్థలు వేగంగా పని చేయవలసి ఉంటుంది. ఇవాళ మన 75వ స్వాతంత్ర్య వార్షికోత్సవం సందర్భంగా నవ భారతం సంకల్పంతో మేం ముందుకు సాగుతున్న సమయాన ఈ సంకల్పాలను ముమ్ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మన పార్లమెంటు, శాసనసభ సమావేశాల పైన కూడా ఉందనడంలో సందేహం లేదు. ఈ దిశగా మనం నిజాయితీగా, చిత్తశుద్ధితో రాత్రింబవళ్లు నిర్విరామంగా కృషి చేయాల్సి ఉంది"**

**- నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

ఇప్పుడిక ఆగస్టు 11 నుంచి 17 వరకూ 'ఇంటింటా త్రివర్ణం' కార్యక్రమం నిర్వహించబడుతుంది. కాగా, అంతర్జాతీయ యోగా దినోత్సవం, డిజిటల్ జిల్లా భాండాగారం, నా గ్రామం-నా సంస్కృతి వంటి కార్యక్రమాలు ప్రజా భాగస్వామ్యానికి దోహదం చేశాయి.

### స్వాతంత్ర్య సమరం నుంచి స్ఫూర్తి, భవిష్యత్ నిర్మాణం

భారత స్వాతంత్ర్య చరిత్ర ఎంతో ఉజ్వలమైనది. కానీ, ఆ ఉద్యమంలో సామాన్య ప్రజానీకం పాత్రకు పెద్దగా ప్రాధాన్యం లభించలేదు. అందులో పాల్గొన్నవారికి దక్కాల్సిన గుర్తింపు లభించలేదు. ఈ పరిస్థితిలో గాంధీజీ వాడిన చరఖా చక్రం, ఉప్పు వంటివాటితోపాటు అమృత మహోత్సవాలను స్వాతంత్ర్యోద్యమ చరిత్రకు సంకేతాలుగా ప్రజాస్వామ్యీకరించడం ప్రారంభమైంది. తద్వారా ఈ దేశ పౌరులు ప్రతి ఒక్కరూ స్ఫూర్తి పొందుతారు. అలాగే అమృత మహోత్సవాలలో ప్రజా భాగస్వామ్యానికి వీలు కల్పిస్తూ ప్రత్యేక సందర్భాలు, మహనీయుల జయంతులు వంటివి నిర్వహించబడ్డాయి.

దేశాన్ని పరిశుభ్రం చేయడం లక్ష్యంగా మహాత్మాగాంధీ 150వ జయంతితో పరిశుభ్రత ఉద్యమాన్ని జోడించి ఒక ప్రజా విప్లవం ప్రారంభించబడింది.

మన 75 స్వాతంత్ర్య వేడుకలకు అమృత మహోత్సవంగా నామకరణం చేయడంతోపాటు నిర్వహణ కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయబడింది. అజ్ఞాత వీరుల కథలు రాయడం కోసం దేశ యువతరంలో ఉత్తేజం నింపబడింది. ఏటా నవంబరు 15న భగవాన్ బిర్సా ముండా జయంతిని 'గిరిజన ఆత్మగౌరవ దినోత్సవం'గా నిర్వహించుకోవడం ప్రారంభమైంది. అలాగే నేతాజీ సుభాస్ చంద్రబోస్ 125వ జయంతి కూడా ఘనంగా నిర్వహించబడింది. రాజా సుహేల్దేవ్, రాజా మహేంద్ర ప్రతాప్ వంటి ఎందరో మహానుభావుల సేవలను స్మరించుకోవడం ద్వారా స్వాతంత్ర్య ఉద్యమానికి కొత్త ప్రధాన్యం ఏర్పడింది. రాబోయే తరానికి అవసరమైన సమాచారాన్ని చరిత్ర ఒక్కటే అందించలేదు కాబట్టి 1857 నుంచి 1947దాకా సాగిన పోరాటంతో వారి పునఃసంధానం అవసరమని కేంద్ర ప్రభుత్వం విశ్వసిస్తోంది. ఆ మేరకు ధీరోదాత్తుల వీరోచిత గాథలను, వారి కీలక పాత్రను యువత హృదయాల్లో నాటాలి. తద్వారా వారు స్వాతంత్ర్యం కోసం సాగిన ఆనాటి సమరంతో స్వీయ సంధానం చేసుకోగలరు. ఇవాళ ఒక బాలుడు స్వాతంత్ర్య పోరాటంలో తననుతాను సంధానితుడు కాగలిగితే అతడు జీవితాంతం భారత దేశాభివృద్ధికి అంకితం కాగలడు. ఈ మేరకు నవతరం భారతీయులను స్వాతంత్ర్యంతో, దేశంతో అనుసంధానించడానికి అమృత మహోత్సవాలు ఒక సువర్ణావకాశం కల్పించాయి.

అమృత్ మహోత్సవాల నిర్వహణ వాస్తవానికి గత 75 ఏళ్లలో సాధించిన విజయాలను రాబోయే 25 ఏళ్లపాటు ప్రపంచం ముందు ఉంచడానికి ఒక మార్గ ప్రణాళిక.. ఓ సంకల్పం. భారతదేశం 2047లో స్వాతంత్ర్య శతాబ్ది వేడుకలు నిర్వహించుకోవడానికి ఇది స్ఫూర్తిదాయకం కాగలదు. మనం దేశాన్ని ఎక్కడికి నడిపిస్తామో, ప్రపంచంలో భారతదేశం స్థానం ఏమిటో ఈ ఉత్సవాలు రుజువు చేస్తాయి. ఇందుకోసం అమృత మహోత్సవం ఒక వేదికను సిద్ధం చేస్తోంది. ఆ వేదిక ఆధారంగా భారత స్వాతంత్ర్య శతాబ్ది వైపు సాగే కృషికి ఈ 75 ఏళ్ల పండుగ స్ఫూర్తినిస్తూ దృఢమైన దిశను నిర్దేశిస్తుంది.

## నేటి ప్రగతి, రేపటి వారసత్వం

భారతదేశ చరిత్ర దాదాపు కాలం తరహాలో పురాతనం, సూర్యుడిలా ఉజ్వలం, ఆకాశంలా విశాలమైనది. జ్ఞానం-



## దార్శనిక పత్రం

ప్రధానమంత్రి 2021 ఫిబ్రవరి 19న ఒక దార్శనిక పత్రం రూపొందించాల్సిందిగా విశ్వభారతి విద్యార్థులను కోరారు. ఈ మేరకు 2047లో భారత స్వాతంత్ర్య శతాబ్ది వేడుకల నాటికి విశ్వభారతి నిర్దేశించుకున్న అత్యంత కీలక లక్ష్యాలేమిటో అందులో పొందుపరచాలని సూచించారు.

## 75 కీలక ఆవిష్కరణలు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2021 ఫిబ్రవరి 23న ఐఐటి-ఖరగ్‌పూర్ విద్యార్థులకు 75 కీలక ఆవిష్కరణలను కూర్చాల్సిందిగా సూచించారు. అలాగే గత సంవత్సరాల్లో ఐఐటీ ఖరగ్ పూర్ రూపొందించిన కీలక పరిష్కారాలను గుర్తించి, వాటిని దేశంతోపాటు ప్రపంచం ముందుంచాలని కోరారు.

## 75 ఏళ్ల రికార్డులను బద్దలుకొట్టిన బ్యాంకులు

దేశం నిర్దేశిత లక్ష్యాలను సాధించడానికి ముందుగానే మరింత చురుగ్గా పని చేయాలని భారత బ్యాంకింగ్ రంగానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2021 డిసెంబరు 12న చెప్పారు. ప్రతి బ్యాంకు శాఖ 75 ఏళ్లలో తాము సాధించినవాటిని పక్కనబెట్టి, ఈ స్వాతంత్ర్య అమృత మహోత్సవాల్లో వాటిని ఒకటిన్నర లేదా రెండు రెట్లు పెంచాలని నిర్దేశించారు.

## క్రీడాకారులు 75 పాఠశాలలు సందర్శించాలి

టోక్యో ఒలింపిక్స్, పారాలింపిక్స్ క్రీడాకారులందరూ 2023 ఆగస్టు 15నాటికి దేశంలోని 75 పాఠశాలలను సందర్శించాలని ప్రధానమంత్రి మోదీ సూచించారు. పౌష్టికత లోపం నివారణ దిశగా ఆరోగ్యకరం, రుచికరమైన ఆహారం తీసుకోవడం గురించి ఈ సందర్భంగా బాలలతో చర్చించాలని, వారితో ఆటలాడాలని కోరారు. ఈ మేరకు నీరజ్ చోప్రా ఇప్పటికే పాఠశాలల సందర్శన ప్రారంభించారు.



## 75 గ్రామాల దత్తత

స్వాతంత్ర్య అమృత మహోత్సవ లక్ష్యాలపై స్వీయ నిర్దేశం చేసుకోవాలని దేశంలోని అన్ని విద్యా, వ్యవసాయ సంస్థల విద్యావేత్తలు, వ్యవసాయ శాస్త్రవేత్తలను ప్రధాని కోరారు. ఇందులో భాగంగా 75 గ్రామాలను దత్తత తీసుకుని పరివర్తనాత్మక మార్పు తేవాలని సూచించారు. అలాగే 75 పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు దేశంలోని ప్రతి జిల్లా స్థానిక పాలక మండలి స్థాయిలో ఇటువంటిది ప్రారంభించాలని చెప్పారు.

## 75 సంవత్సరాలు - మాధ్యమాలు

సంసద్ టివిని ప్రారంభించిన సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ- మనకు గర్వకారణమైన గతంతోపాటు భవిష్యత్తు సంకల్పం కూడా ఉందన్నారు. ఈ రెండు అంశాల్లోనూ మాధ్యమాల పాత్ర చాలా ఎక్కువగా ఉంటుందన్నారు. స్వచ్ఛ భారత్ అభియాన్ వంటి అంశాన్ని మాధ్యమాలు ప్రస్తావిస్తే అది ప్రజల్లోకి వేగంగా వెళ్తుందని చెప్పారు. స్వాతంత్ర్య అమృత మహోత్సవాల్లో దేశ ప్రజల కృషిని మాధ్యమాలు గొప్పగా ప్రచారం చేయగలవని తెలిపారు. ఉదాహరణకు॥ టీవీ ఛానెళ్లు స్వాతంత్ర్య పోరాట సంబంధిత 75 సంచికల ప్రసారానికి ప్రణాళిక రూపొందించగలవని గుర్తు చేశారు. అలాగే డాక్యుమెంటరీలు తయారు చేయగలరని పేర్కొన్నారు. వార్తాపత్రికలు కూడా అమృత మహోత్సవాలపై అనుబంధాలు ప్రచురించవచ్చునని తెలిపారు. క్విజ్ పోటీ వంటి కార్యక్రమాలతో డిజిటల్ మాధ్యమాలు యువతను నేరుగా మమేకం చేయగలవని వివరించారు.

## 75 సంవత్సరాలు - ఎగుమతులు

విదేశాల్లోని భారత దౌత్య కార్యాలయాల అధిపతులు, వాణిజ్య-వ్యాపార రంగంలోని భాగస్వాములతో ప్రధాని సంభాషించారు. మన ప్రస్తుత ఎగుమతులను మరింత పెంచాలని, కొత్త ఉత్పత్తుల కోసం కొత్త మార్కెట్ల సృష్టికి కృషి చేయాలని సూచించారు. స్వాతంత్ర్య 75వ వార్షికోత్సవాల నాటికి దౌత్య కార్యాలయాలు ఐదు కొత్త ఎగుమతి గమ్యాలను జోడించేలా కృషి చేయాలన్నారు.

శాస్త్రవిజ్ఞానం, శ్రేయస్సు, శౌర్యం, ఆధ్యాత్మికత, కళలతో విలసిల్లే భారతదేశానికి బ్రిటిష్ ప్రభుత్వం సంకెళ్లు వేసినపుడు దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరులు స్వాతంత్ర్య జ్యోతిని రగిలించారు. జాతిపిత మహాత్మాగాంధీ విశిష్ట సత్యాగ్రహాన్ని ప్రారంభించారు. ఎందరో మహనీయుల నిరుపమాన త్యాగాల ఫలితంగా పరాయి పాలకులు దేశం వదిలివెళ్లారు. ఉక్కుమనిషి సర్దార్ పటేల్ దేశాన్ని సంఘటితం చేసి ఉక్కులా దృఢంగా రూపొందించారు. ఒకనాడు పాములు ఆడించేవారి దేశంగా ప్రపంచం భావించిన భారత్- నేడు తొలి ప్రయత్నంలోనే అంగారక గ్రహంపై జయకేతనం ఎగరేసింది. 'మేక్ ఇన్ ఇండియా' అనే మూడు పదాలు మన దేశం ముఖచిత్రాన్ని అంతటా ప్రస్ఫుటం చేశాయి. ఇవాళ ప్రతి ఇంటికీ విద్యుత్తు ఉంది.. ప్రతి చేతిలో మొబైల్ ఫోన్ ఉంది.. ప్రతి జేబులోనూ డిజిటల్ గుర్తింపు ఉంది.. ప్రతి ఖాతాకూ లబ్ధి నేరుగా బదిలీ అవుతోంది.. ప్రతి వంటింట్లో పరిశుభ్ర ఇంధన ఉంది.. ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి సౌకర్యం ఉంది. ఇవన్నీ కలగలసి గౌరవప్రదమైన జీవనానికి బాటలు వేశాయి. పరిశుభ్రత, యోగా నవ భారత సంప్రదాయాలుగా మారాయి.

వసుధైవ కుటుంబకం స్ఫూర్తి 'ప్రపంచమంతా మన కుటుంబం' అనే ఆలోచనగా మారింది. బ్రిటిషు పాలకులు వెళ్లిపోయాక భారతదేశం ఛిన్నాభిన్నం కాగలదని కొందరు భావించారు. కానీ, ఇదే భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లగలదని వారు బహుశా ఊహించి ఉండరు. నేడు భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా రూపుదాల్చిన ఏకీకృత దేశం. స్వావలంబన అనేది కేవలం ఒక పదబంధం కాదు; ఇప్పుడిది 130 కోట్ల భారతీయుల తారకమంత్రంగా మారింది.

దేశంలో 8-10 ఏళ్ల కిందట జనన ధ్రువీకరణ కోసం, బిల్లులు చెల్లించడానికి, రేషన్ కోసం, పేరు నమోదుకు, పరీక్ష ఫలితాలు-ధ్రువపత్రాల స్వీకరణకు జనం బారులుతీరి గంటల కొద్దీ పడిగాపులు కాయాల్సి వచ్చేది. అయితే, ఇప్పుడంతా చక్కబడింది. సాంకేతికతతో జీవన సౌలభ్య సౌకర్యాల కోసం ఆన్ లైన్ ఏర్పాట్లు చేయబడ్డాయి. వయోవృద్ధులకు జనన ధ్రువీకరణ నుంచి ఇతరత్రా జీవన ప్రమాణ పత్రాలదాకా అనేక ప్రభుత్వ సేవలు నేడు డిజిటల్ రూపంలో అందుతున్నాయి. భారతదేశం ఇవాళ ప్రపంచంలోనే అత్యుత్తమ డిజిటల్ పాలన మౌలిక సదుపాయాలున్న దేశాల్లో ఒకటిగా నిలిచింది.

దేశంలోని పేద, మధ్యతరగతి వర్గాలు జన్ ధన్-మొబైల్-ఆధార్ (జెఎఎం త్రయం) నుంచి అత్యధికంగా లబ్ధి

“ప్రపంచం దృష్టి కోణంలో ఈ 21వ శతాబ్దం భారతదేశానికి చెందినదే. పదేపదే కొందరు వల్లెవేస్తున్న ఈ మాట మనం నిరంతరం వింటూనే ఉన్నాం. కానీ, భారతదేశం గురించి నా మాటల్లో అయితే- ఇది భారత్ నిర్వర్తించాల్సిన కర్తవ్యాల శతాబ్దం. ఈ శతాబ్దంలోగా.. రాబోయే 25 ఏళ్లలోనే మనం నవ భారత స్వర్ణయుగ గమ్యం చేరాలి. మన బాధ్యతలు నెరవేర్చడమే మనలను అక్కడికి చేరుస్తుంది. అందువల్ల రాబోయే ఈ 25 సంవత్సరాలు దేశం కోసం మన కర్తవ్య నిర్వహణ కొనసాగే మార్గం. దీనికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ స్వీయ సంకల్పంతో ఈ 25 ఏళ్ల కాలంపాటు తమనుతాము అంకితం చేసుకోవాలి.”

**- నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

పొందాయి. నేడు పాఠశాల స్థాయిలో పరిశ్రమ 4.0కు అవసరమైన నైపుణ్యాలను పెంచడం పైనా దృష్టి సారిస్తున్నారు. తదనుగుణంగా దేశంలోని సుమారు 10,000 అటల్ టింకరింగ్ ప్రయోగశాలల్లో 75 లక్షల మందికి పైగా విద్యార్థులు ఆవిష్కరణల్లో నిమగ్నమై ఉన్నారు. కొత్త జాతీయ విద్యావిధానం కూడా సాంకేతిక పరిజ్ఞానానికి పెద్దపీట వేసింది. ఇందుకు తగినట్లుగా దేశంలో అటల్ ఇంక్యుబేషన్ కేంద్రాల వలయం విస్తరిస్తోంది. అదేవిధంగా పిఎం గ్రామీణ డిజిటల్ అక్షరాస్యత కార్యక్రమం ‘పిఎం దిశ’ పేరిట దేశంలో డిజిటల్ సాధికారతను ప్రోత్సహించే ప్రయత్నం జరుగుతోంది.

మరోవైపు అమృత మహోత్సవాల్లో భాగంగా స్వాతంత్ర్య సమరంలో గిరిజనులు తమవంతుగా చేసిన విశిష్ట త్యాగాలను ఇంటింటికీ వినిపించేందుకు విశేష కృషి సాగుతోంది.



## 75 కొత్త ఉత్పత్తులు జోడించండి

ప్రవాస భారతీయులు రాష్ట్రాలవారీ బృందాలుగా ఏర్పడి వర్చువల్ సమావేశాల ద్వారా తమతమ రాష్ట్రాలతో చర్చించాలని ప్రధానమంత్రి చెప్పారు. ఈ సందర్భంగా ఆయా రాష్ట్రాలకు చెందిన 5 లేదా 10 ప్రధాన ఉత్పత్తులు ప్రపంచంలోని కనీసం 75 దేశాలకు ఎగుమతి చేయడంపై దృఢ నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు 75 ఏళ్ల స్వాతంత్ర్యం తర్వాత ప్రపంచాన్ని అందుకునే కొత్త మార్గాలను అనుసరిద్దామని పిలుపునిచ్చారు.

## ‘సోదరీమణులు’ - 75 గంటలు

ప్రధానమంత్రి స్వయం సమృద్ధ నారీశక్తి సంఘాల మహిళలతో సంభాషించిన సందర్భంగా- “మనం స్వాతంత్ర్య 75వ వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నాం. మన గ్రామంలో ఏడాదికి 75 రోజులు పారిశుద్ధ్య పనిలో పాలుపంచుకుందాం. ఈ మేరకు ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి వచ్చే సంవత్సరం ఆగస్టు 15దాకా స్వయం సహాయ సంఘాల సోదరీమణులంతా ఒక సంకల్పం పూనాలి. అందులో భాగంగా జల సంరక్షణ, బావుల మరమ్మతు, గ్రామంలోని చెరువుల పునరుద్ధరణ వంటి పనులు చేపట్టవచ్చు.





## బొమ్మల ద్వారా స్వాతంత్ర్య గాథ

ప్రధానమంత్రి 2021 జూన్ 24న 'టాయ్ కాథాన్' కార్యక్రమంలో ప్రసంగిస్తూ- అమృత మహోత్సవ కాలంలో ఆటలు-బొమ్మల రంగం ఆవిష్కరణలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు స్వాతంత్ర్య ఉద్యమ కథలు, విప్లవ వీరుల సాహస గాథలు, నాయకత్వం ఎదుర్కొన్న నిర్బంధాలు వగైరాలను బొమ్మల క్రీడ రూపంలో రూపొందించాలని కోరారు.

## విద్యార్థులకు 75 ఉదంతాల అన్వేషణ పరీక్ష

ప్రధానమంత్రి విద్యార్థులతో సంభాషించిన సందర్భంగా స్వాతంత్ర్య 75వ వార్షికోత్సవం నేపథ్యంలో దేశ స్వాతంత్ర్య సమరయోధుల గురించి తెలుసుకోవాలని సూచించారు. ఈ దిశగా ప్రారంభించిన దేశవ్యాప్త కార్యక్రమంలో భాగస్వాములు కావాలని వారిని కోరారు. ఇందులో భాగంగా స్వాతంత్ర్య పోరాటానికి సంబంధించి తమ రాష్ట్రంలో చోటు చేసుకున్న 75 ఉదంతాలను విద్యార్థులు అన్వేషించాల్సి ఉంటుందని వివరించారు. ఆ సంఘటనలు ఒక వ్యక్తి పోరాటానికి లేదా ఒక విప్లవకారుడి సమరానికి చెందినవిగా ఉండవచ్చునని తెలిపారు. ఈ సంఘటనలను తమ మాతృభాషలో వివరంగా రాయాలని, అంతేకాకుండా హిందీ-ఆంగ్ల భాషలలో రాయగలిగితే బాగుంటుందని ఆయన సూచించారు.




## 75 జిల్లాల్లో 75కు పైగా జన ఔషధి కేంద్రాలు

స్వాతంత్ర్య 75వ వార్షికోత్సవాల కీలక సందర్భంలో దేశంలోని 75 జిల్లాల్లో 75కు పైగా జన ఔషధి కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి.

స్వాతంత్ర్యానంతరం తొలిసారిగా గిరిజనుల ఆత్మగౌరవం, దేశ వారసత్వాన్ని చాటేలా గిరిజన ప్రదర్శనశాలలు ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు నిరుడు నవంబర్ 15 నుంచి భగవాన్ బిర్సా ముండా జయంతిని "జాతీయ గిరిజన ఆత్మగౌరవ దినోత్సవం"గా నిర్వహించడం ప్రారంభించారు. స్వాతంత్ర్య అమృత మహోత్సవ సంవత్సరం నేపథ్యంలో గత 75 ఏళ్లలో దేశం సాధించిన విజయాలతో ప్రతి వ్యక్తి అనుబంధం కలిగి ఉండే వీలుంది. ప్రపంచ వేదికపై భారతదేశాన్ని అగ్రస్థానాన నిలపడంలో ఇటీవల దేశంలో చోటు చేసుకున్న విప్లవాత్మక, పరివర్తనాత్మక మార్పులు విజయం సాధించాయి. సమష్టి కృషి (సబ్ కా ప్రయాస్) మంత్రంతో అన్ని రంగాల్లోనూ ప్రగతికి సంబంధించి ఎన్నో రికార్డులు సృష్టించబడ్డాయి. అలాగే చరిత్ర, సంస్కృతి పరిరక్షణ, వ్యాప్తిలోనూ ఈ కృషి విజయవంతమైంది. కానీ, ఇది కేవలం ఒక దశ మాత్రమే తప్ప దేశం నిర్దేశించుకున్న గమ్యం కాదు. అందుకే స్వాతంత్ర్యం వచ్చిన ఏడాది నుంచి శతాబ్ది వేడుకల ఏడాదిదాకా రాబోయే 25 ఏళ్ల వ్యవధిని అమృత కాలం రూపంలో వేడుకలు నిర్వహించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్ణయించారు. ఈ మేరకు ఈ అమృత మహోత్సవం సందర్భంగా వేడుకలు చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశాన్ని ముందుకు నడిపించేలా మనం వ్యక్తిగతంగా కొన్ని సంకల్పాలు పూనుదామని సూచించారు. ప్రతి ప్రభుత్వ విభాగంతోపాటు పంచాయతీ నుంచి పార్లమెంటు దాకా దేశాన్ని ముందుకు నడిపే ఏదైనా లక్ష్యం నిర్దేశించుకోవాలని కోరారు. "ఇది సంకల్పాలు ప్రకటించుకునే సంవత్సరం... రాబోయే 25 ఏళ్ల అమృత కాలంలో వాటిని నెరవేర్చుకోవాల్సిన సమయం. రాబోయే 25 ఏళ్లలో దీర్ఘకాలిక ప్రణాళికల ద్వారా సంకల్పాలను సాకారం చేసుకోవడం అన్నది ఈ శతాబ్ది వారసత్వంగా మారుతుంది. నేటి భారత అభివృద్ధి పయనం రేపటి భారత దేశానికి అద్భుత, సుసంపన్న వారసత్వాన్ని అందించాలి" అని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు.

## 'సబ్ కా ప్రయాస్' – స్వర్ణ భారతం వైపు పయనం

ప్రపంచ వేదికపై నేడు భారత 'సమాచార సాంకేతిక-డిజిటల్ సాంకేతిక' పతాకం రెపరెపలాడుతోంది. ఇంటర్నెట్ డేటా వినియోగంలో మన దేశం రికార్డులు బద్దలు కొడుతోంది. ప్రపంచవ్యాప్త డిజిటల్ లావాదేవీల్లో 40 భారత్లోనే నమోదవుతున్నాయి. ఈ 21వ శతాబ్దపు నవ భారతంలో ప్రజల సాంకేతికత అనుసరణ వేగం ఎవరినైనా ఆశ్చర్యపరుస్తుంది. కొన్నేళ్లుగా సాగిన ప్రగతి పయనం భారతదేశానికి కొత్త గుర్తింపు తెచ్చిపెట్టింది. నేటి భారతంలో ఈ కొత్త గుర్తింపును- 'పని చేయడం... చేయడం.. సకాలంలో పూర్తిచేయడం'గా నిర్వచించవచ్చు. ఈ సంకల్పంతోనే భారత్ ముందడుగు వేస్తోంది. పురోగమనం, ప్రగతి సాధనకు ఎదురుచూడాల్సి రావడాన్ని ఇక భారత్ సహించదు. స్వప్న సాకారంలో ఇకపై ఎంతమాత్రం ఓపిక పట్టడానికి భారత్ సిద్ధంగా లేదు. తన కలలను దృఢ సంకల్పంతో నెరవేర్చుకోవాలని ఎంతో ఆదుర్దాతో ముందుకు దూసుకెళ్తోంది. భారత్ నేడు ఆత్మవిశ్వాసంతో ఉంది... స్వశక్తినే నమ్ముతుంది. ఈ మేరకు 2030కల్లా మొత్తం విద్యుదుత్పాదన సామర్థ్యంలో 40 శాతం శిలాజేతర ఇంధన వనరుల నుంచి సాధించాలని భారత్ 2016లోనే సంకల్పం చెప్పుకుంది. కానీ, ఆ గడువుకు ఎనిమిదేళ్లు ముందుగానే భారత్ ఆ లక్ష్యాన్ని చేరుకుంది. అలాగే గ్యాసోలిన్ లో 10 శాతం ఇథనాల్ మిశ్రమం లక్ష్యాన్ని కూడా గడువుకన్నా ఐదు నెలలు ముందే చేరింది. కోవిడ్ వంటి విపత్తును ఎదుర్కోవడం, 200 కోట్ల టీకాల స్థాయిని అందుకునే దిశగా మన పయనం ఇప్పుడు పరిశోధనాంశంగా మారింది. 'భారత్ తయారీ' టీకా స్వదేశంతో ప్రపంచంలోని కోట్లాది ప్రజల ప్రాణాలను కోవిడ్ బారి నుంచి రక్షించింది. ఇక కోవిడ్ సమయంలోనే కాకుండా రెండేళ్లుగా 80 కోట్ల మంది పేదలకు ఆహార ధాన్యాలను ఉచితంగా అందించింది. ఇవాళ భారత్ లో ప్రతి నెలలో సగటున 5,000 పేటెంట్ దరఖాస్తులు దాఖలవుతున్నాయి. అలాగే ప్రతి నెలలో సగటున 500 అత్యాధునిక రైలు బోగీలు నేడు తయారవుతున్నాయి. అదేవిధంగా 'కుళాయి ద్వారా నీరు' పథకం కింద ప్రతి నెలలో సగటున 18 లక్షల ఇళ్లకు కనెక్షన్లు ఇవ్వబడుతున్నాయి.

అంకుర భారతం పథకం ఒకప్పుడు భావనాత్మక దశలో ఉండి, చాలామందికి ఈ పదమే తెలియని పరిస్థితి ఉండేది. అయితే, ఇటీవలి కృషి ఫలితంగా భారతదేశం నేడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద అంకుర పర్యావరణ వ్యవస్థ



### 75 మంది దిగ్గజాలు - 75 ప్రదేశాలు

స్వాతంత్ర్య ఉద్యమంతో ముడిపడిన 75 మంది దిగ్గజాల జాబితాను రూపొందించండి.. వారి వస్త్రధారణను అన్వేషించడం.. వారు పలికిన ప్రతి వాక్యాన్నీ మీ మాటల్లో పలకండి.. ఈ మేరకు ఒక పోటీ నిర్వహించండి. అలాగే మీ పాఠశాలల్లోని భారతదేశ పటంలో స్వాతంత్ర్య ఉద్యమానికి సంబంధించిన 75 ప్రదేశాలను గుర్తించండి.. 'బార్డోలీ ఎక్కడుంది? చంపారణ్ ఎక్కడుంది?' అని పిల్లలను ప్రశ్నించండి.

### 75 న్యాయ పోరాట ఉదంతాలు

న్యాయ విద్య బోధించే విద్యా సంస్థలలో విద్యార్థులను స్వాతంత్ర్య సమరంలో భాగంగా న్యాయపోరాటం జరిగిన 75 ఉదంతాలను గుర్తించాల్సిందిగా కోరండి. సదరు న్యాయ పోరాటం చేసిన వారెవరు? స్వాతంత్ర్య సమరయోధుల రక్షణకు వారెలాంటి ప్రయత్నాలు చేశారు? బ్రిటిష సామ్రాజ్యం న్యాయ వ్యవస్థ వైఖరి ఎలాంటిది? వగైరా ప్రశ్నలకు జవాబులు అన్వేషించవచ్చు. మీరు దానిపై ఓ నాటకం కూడా రాయవచ్చు. లలిత కళలు అభ్యసించే విద్యార్థులు ఆ సంఘటనలపై చిత్రలేఖనం చేయవచ్చు. కవిత్వంపై ఆసక్తిగలవారు వాటిపై కవితలు, పాటలు కూడా రాయవచ్చు. ఇదంతా మొదట చేతిరాతతో ఉండాలి. అటుపైన దానికి డిజిటల్ రూపం కూడా ఇవ్వాలి. ప్రతి విద్యా సంస్థ, కళాశాలలో ఈ ప్రయత్నం చేస్తే అది ఆ విద్యాసంస్థకు వారసత్వంగా మారుతుంది. ఇదొక సంపూర్ణ భావనాత్మక పునాదిని సృష్టిస్తుంది. ఆ తర్వాత దీనిపై జిల్లా/రాష్ట్ర/దేశవ్యాప్త పోటీలు కూడా నిర్వహించవచ్చు.





## 75 అమృత సరోవరాలు

స్వాతంత్ర్య అమృత మహోత్సవాల స్మృతి చిహ్నంగా భవిష్యత్తు తరానికి ఏదైనా అందించాలనే సంకల్పంలో భాగంగా ప్రతి జిల్లాలో 75 అమృత సరోవరాల నిర్మాణం చేపట్టారు. ఆయా జిల్లాల్లో అమృత సరోవరం కొత్తదైనా లేదా పెద్దది చేయబడినా అందుకోసం ప్రభుత్వం నుంచి ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా సహాయం పొందవచ్చు. ఇలా ప్రతి జిల్లాలో నిర్మించే 75 అమృత సరోవరాలు రాబోయే తరాలకు ఎంతో ఉపయోగకరం కాగలవు. దీనివల్ల మన భూమాతకు ఎంతో మేలు కలుగుతుంది. భూ గర్భం నుంచి ఎంతో నీరు లాగేసుకున్న మనం ఈ భూమాత దాహార్తి తీర్చడం ఆ తల్లికి బిడ్డలుగా మన కర్తవ్యం. తద్వారా ప్రకృతి మనుగడలో కొత్త శక్తి నిండుతుంది. నవ్య చైతన్యం కలుగుతుంది. దీంతో చిన్న రైతులకు, మహిళలకు ఎంతో మేలు కలుగుతుంది. అంతేకాదు- ఇది భూతదయతో కూడిన కృషి కాబట్టి పశుపక్ష్యాదులకూ ఇదెంతో ప్రయోజనకరం. మొత్తం మీద ప్రతి జిల్లాలో 75 అమృత సరోవరాల నిర్మాణం మానవత్వంతో చేపట్టే బృహత్తర కార్యం.. అది మన విహిత కర్తవ్యం.

## 75 గోబర్-ధన్ బయో సి.ఎన్.జి ప్లాంట్లు

రాబోయే రెండేళ్లలో దేశంలోని 75 పెద్ద పురపాలక సంస్థల్లో గోబర్-ధన్ బయో-సి.ఎన్.జి ప్లాంట్ల ఏర్పాటు దిశగా కసరత్తు సాగుతోంది. భారతదేశంలోని నగరాలను పరిశుభ్రంగా-కాలుష్య రహితంగా తీర్చిదిద్దడానికి ఈ పథకం చాలా ఎంతగానో దోహదం చేస్తుంది.



**"స్వాతంత్ర్య శతాబ్ది నాటికి భారతదేశాన్ని మనం ఉన్నత శిఖరాలకు చేర్చాలంటే ఆ దిశగా కఠోరంగా శ్రమించడం అవసరం. కఠోర పరిశ్రమకు అడ్డదారి ఏదీ ఉండదు. స్వాతంత్ర్యం తర్వాత దేశంలో ఆధిపత్యం చలాయించిన రాజకీయ పార్టీలు అలాంటి అడ్డదారులను ఎంచుకున్నాయి."**

**-ప్రధానమంత్రి నరేంద్ర మోదీ**

కలిగి ఉంది. అంతేకాదు.. భారతదేశంలో సగటున ప్రతి 10 రోజులకు ఒక యూనికార్న్ పరిశ్రమ సృష్టించబడుతోంది.

భారత్ ప్రస్తుతం ప్రపంచంలో రెండో అతిపెద్ద మొబైల్ ఫోన్ తయారీదారుగా ఉంది. భారత బయోటెక్ ఆర్థికవ్యవస్థ ఎనిమిది రెట్లు విస్తరించి 6 లక్షల కోట్ల రూపాయలకు చేరింది. ప్రకృతి వ్యవసాయం ప్రపంచమంతటా చర్చనీయాంశం స్థాయిలోనే ఉండగా మన దేశంలో మాత్రం పాతుకుపోతోంది. వాతావరణ మార్పు సవాళ్ల పరిష్కారం దిశగా ప్రపంచ కృషిలో భారత భాగస్వామ్యం విధానాలకు మాత్రమే పరిమితం కాలేదు; భారత తరుణ విద్యుత్ వాహన తయారీకి వాతావరణ సంబంధిత సాంకేతికతలో పెట్టుబడులు పెడుతున్నాయి. సామాన్య జనజీవనంలో పర్యావరణహిత ప్రవర్తన, జీవనశైలి సాధారణ స్థాయికి మారుతున్నాయి. ఇవాళ భారతదేశంలోని ప్రతి గ్రామం బహిరంగ విసర్జన విముక్తం; ప్రతి గ్రామానికీ విద్యుత్ సౌకర్యం ఉంది; దాదాపు ప్రతి గ్రామం రహదారితో సంధానమై ఉంది; గ్రామాల్లో 99 శాతానికి పైగా వంటగదుల్లో పరిశుభ్ర ఇంధనం ఉపయోగంలో ఉంది; బ్యాంకింగ్ వ్యవస్థ ప్రతి కుటుంబానికీ అందుబాటులో ఉంది; ప్రతి నిరుపేదకూ 5 లక్షల రూపాయల విలువైన చికిత్స సౌకర్యం కల్పించబడింది. ఇక ప్రస్తుత అమృత కాలంలో నవ భారతం లక్ష్యం స్వాతంత్ర్య సమరయోధుల కలలను

# స్వాతంత్ర్య సమరం: అజ్ఞాత వీరుల సమాచార సేకరణ, జిల్లా డిజిటల్ భాండాగారాల సృష్టి

స్వాతంత్ర్య ఉద్యమంలో త్యాగాలు చేసిన ఎందరో అజ్ఞాత వీరులను స్మరించుకోవడంతోపాటు వారి ధైర్యసాహసాలపై యువతలో అవగాహన పెంచడానికే ఈ ప్రయత్నం. ఆనాడు వీరోచితంగా పోరాడినా నేటి తరానికి తెలియకుండా తెరమరుగున ఉండిపోయిన వీరులు వారు. అలాగే నాటి స్వాతంత్ర్య సమరానికి ప్రత్యక్ష సాక్షులు, తమవంత పోరాడినవారు సహా పోరాట ప్రదేశాల సంబంధిత కథనాలను సేకరించి భద్రపరచే ప్రయత్నంలో భాగమే జిల్లా డిజిటల్ భాండాగారం (డీడీఆర్) ఏర్పాటు.



## స్వాతంత్ర్య 75వ వార్షికోత్సవం నేపథ్యంలో 'ఇంటింటా త్రివర్ణ పతాకం'!

స్వాతంత్ర్య 75వ వార్షికోత్సవం నేపథ్యంలో ప్రతి పౌరుడి మదిలో జాతీయ ప్రతిష్ఠను, దేశభక్తిని పాదుకొల్పడంలో భాగంగా 2022 ఆగస్టు 11-17దాకా 'ఇంటింటా త్రివర్ణ పతాకం' కార్యక్రమం నిర్వహిస్తారు. తద్వారా దేశభక్తి భావనను వెల్లడించే అవకాశం ప్రతి వ్యక్తికీ లభిస్తుంది. ఈ మేరకు ప్రభుత్వం 2021 డిసెంబరు 30న జాతీయ పతాక స్మృతి-2002ను సవరించి అమృత మహోత్సవ ఏడాదిలో పాలిస్టర్, యంత్ర తయారీ జెండాల వాడే వీలు కల్పించింది.



## వందే భారతం - నృత్యోత్సవం:

కేంద్ర సాంస్కృతిక, రక్షణ శాఖల ప్రత్యేక కృషిలో భాగంగా జాతీయ స్థాయిలో రెండు నెలలపాటు నిర్వహించిన పోటీల ద్వారా దేశం నలుమూలల నుంచి ఎంపిక చేసిన 480 మంది నృత్య కళాకారులతో 2022 గణతంత్ర దినోత్సవం నాడు ప్రదర్శన ఇవ్వబడింది.

## స్వాతంత్ర్యోద్యమంపై రేడియో కార్యక్రమ పరంపర

భారత స్వాతంత్ర్య పోరాటంలో గణనీయ పాత్ర పోషించిన వ్యక్తుల, నాటి సమరానికి కీలకంగా తోడ్పడిన ఉద్యమాలపై ఇంటర్నెట్ ద్వారా రేడియో కార్యక్రమ పరంపర ప్రసారం చేయబడుతుంది. తద్వారా సంప్రదాయ స్వాతంత్ర్య సమర చరిత్రకు ఎక్కనివారి సమాచారం ఇవ్వబడుతుంది.

## స్వతంత్ర గళం

అన్యాయాన్ని నిరసిస్తూ అందరి హృదయాల్లో దేశభక్తి భావనను నింపి, భావోద్వేగాలను ప్రేరేపించే పాటలు, పద్యాలను నాటి బ్రిటిషు ప్రభుత్వం నిషేధించింది. వాటిని https://amritmahotsav.nic.in/swatantra-swar.htm లో చూడవచ్చు.



## నా గ్రామం - నా వారసత్వం

'నా గ్రామం-నా వారసత్వం' (ఎంజిఎండి) వాస్తవానికి 'జాతీయ సాంస్కృతిక గుర్తింపు కార్యక్రమం' (ఎన్ఎంసీఎం)లో భాగం. దేశవ్యాప్తంగా గల సాంస్కృతిక సంపద, వనరులను కనుగొని, నమోదు చేయడం దీని లక్ష్యం. ఈ మేరకు 6.5 లక్షల గ్రామాల్లో భారతీయ సాంస్కృతిక పద్ధతులు/సంప్రదాయాలను పరిరక్షించి, ప్రోత్సహించడానికి ఇది దోహదం చేస్తుంది. దీంతోపాటు స్థానిక కళాకారులను, వారు కాపాడుకుంటూ వస్తున్న నైపుణ్యాలను, వారసత్వాన్ని నిలబెడుతుంది. ఎంపిక చేసిన ప్రతి గ్రామానికీ ఒక 'వర్చువల్ మ్యూజియం' సృష్టి ఈ కార్యక్రమ ప్రాథమిక లక్ష్యం.

## డిజిటల్ జ్యోతి ద్వారా దాదాపు 27 లక్షల మంది నివాళి

మన భవిష్యత్తు నిర్మాణం కోసం తమ వర్తమానాన్ని పణంగా పెట్టిన అసంఖ్యాక స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలవల్లనే మనకు స్వాతంత్ర్యం లభించింది. ఈ స్వాతంత్ర్య అమృత మహోత్సవం సందర్భంగా కృతజ్ఞతా భావనతో ఈ దేశం వారి ధైర్యానికి, త్యాగాలకు శిరసాభివందనం చేస్తోంది. ఈ మేరకు డిజిటల్ జ్యోతి ద్వారా వారికి నివాళి అర్పించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ జ్యోతిని సెంట్రల్ పార్కు, కన్నాట్ ప్లేస్ వద్ద వెలిగించగా, ఇప్పటివరకూ దాదాపు 27 లక్షల మంది నివాళి అర్పించారు.

## అత్యధిక సంఖ్యలో జాతీయ పతాకాలను ఎగురవేసి గిన్నిస్ ప్రపంచ రికార్డులలో పేరు నమోదు చేసుకున్న భారత్

స్వాతంత్ర్య అమృత మహోత్సవంలో భాగంగా 2022 ఏప్రిల్ 23న బీహార్ లోని జగదీష్ పూర్ లో గల దులార్ మైదానంలో వీర్ కున్వర్ సింగ్ విజయోత్సవంలో 78,220 జాతీయ జెండాలను ఎగుర వేశారు. దీంతో భారత్ గిన్నిస్ ప్రపంచ రికార్డులలో పేరు నమోదు చేసుకుంది. లోగడ ఈ రికార్డు 2004లో ఒకేసారి 56 వేల జెండాలు ఎగురవేసిన పాకిస్తాన్ పేరిట ఉండేది.



## స్వయం సమృద్ధ భారతం లక్ష్యం నెరవేరుతుంది

భారతదేశం 100వ స్వాతంత్ర్య వార్షికోత్సవం నిర్వహించుకునే నాటికి స్వయం సమృద్ధి లక్ష్యం నెరవేరుతుంది. ఇందుకోసం అచంచల దీక్ష, తిరుగులేని నిబద్ధతతో కృషి చేయడం అవశ్యం. భారతదేశం మరోసారి స్వావలంబనను సాధించడం ద్వారా ప్రపంచానికి కొత్త దిశను నిర్దేశిస్తుంది. భారత్ సాధించే విజయాలు కేవలం మనకు మాత్రమేగాక ప్రపంచానికి, మానవాళికి ఆశాజనకంగా ఉంటాయి. స్వావలంబనతో నిండిన మన ప్రగతి ప్రయాణం యావత్తు ప్రపంచ అభివృద్ధి పయనాన్ని వేగవంతం చేస్తుంది.

## భారతదేశం ఇంధన స్వావలంబన సాధిస్తుంది

మనం స్వాతంత్ర్య శతాబ్ది వేడుకలు నిర్వహించుకునే నాటికి భారతదేశం ఇంధన రంగంలో స్వావలంబన సాధిస్తుంది. విద్యుత్ వాహనాల సంఖ్య పెంపు, గ్యాస్ ఆధారిత ఆర్థిక వ్యవస్థ, దేశవ్యాప్తంగా సి.ఎన్.జి-పి.ఎన్.జి నెట్ వర్క్ లు, నిర్దేశిత గడువుకు ముందే పెట్రోల్లో 20 శాతం ఇథనాల్ కలిపే లక్ష్యాన్ని సాధించడం, 2030 నాటికి నికరశూన్య కర్బన ఉద్గారిణిగా తీర్చిదిద్దే విధంగా రైల్వేలను 100 శాతం విద్యుదీకరించడం వంటివి ఈ ప్రతిష్టాత్మక ప్రణాళికలో భాగంగా ఉన్నాయి. పునరుత్పాదక ఇంధనంలో 450 గిగావాట్ల లక్ష్యాన్ని భారతదేశం నిర్దేశించుకోగా, అందులో 100 గిగావాట్ల లక్ష్యాన్ని గడువుకు ముందే సాధించింది. అలాగే అంతర్జాతీయ సౌర కూటమి ఏర్పాటుతోపాటు 'ఒకే సూర్యుడు-ఒకే గ్రిడ్' దార్శనికతను పంచుకోవడంలో భారతదేశం అగ్రగామిగా ఉంది. మరోవైపు జాతీయ హరిత ఉదజని కార్యక్రమాన్ని ప్రకటించడంతో సరిపెట్టుకోకుండా ఇప్పటికే కార్యరంగంలో దూకింది.

నెరవేర్చడమే. వారు కలలుగన్న నవ భారత నిర్మాణం పూర్తికావాల్సి ఉంది. పేదలు, రైతులు, కార్మికులు, వెనుకబడిన, గిరిజనులున్న భారతదేశంలో అందరికీ సమాన అవకాశాలున్నాయి.

గత ఎనిమిదేళ్లలో ఈ సంకల్పాన్ని నెరవేర్చడానికి ప్రభుత్వం విధానాలను రూపొందించి, అంకితభావంతో వాటి అమలుకు కృషి చేసింది. అమృత కాలంలో అందర్నీ ఏకం చేస్తూ సమష్టి కృషితో కోట్లాది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా భారత్ ఆలోచనలు సాగుతున్నాయి. ఇవాళ మన దేశం అపార అవకాశాల భారతం. బలమైన, సుస్థిర-నిర్ణయాత్మక ప్రభుత్వ నేతృత్వంలో అది కొత్త కలలు కనడంతోపాటు సరికొత్త సంకల్పాలను నిర్దేశించుకుంటోంది. అంతేకాదు... ఆ కలల సాకారానికి, సంకల్పాల సాఫల్యానికి శ్రమిస్తోంది. ప్రభుత్వ విధానాలు కూడా అందుకు తగినట్లు విస్పష్టంగా ఉన్నాయి. రాబోయే 25 సంవత్సరాల్లో స్వావలంబన సాధించడంపై





## సోమనాథ ఆలయం

ప్రధాని మోదీ నేతృత్వంలోని సోమనాథ్ ట్రస్ట్ సోమనాథాలయాన్ని నవీకరించింది. ఈ మేరకు ప్రదర్శన కేంద్రం, సముద్ర దర్శన మార్గం, పార్వతీదేవి ఆలయం నిర్మించారు.

## బాబా బైద్యనాథ్ ధామ్, దేవగఢ్

ఈ ఆలయ సందర్శనకు వచ్చే యాత్రికుల సౌకర్యార్థం ఒక విమానాశ్రయం నిర్మించబడింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దీన్ని జూలై 12వ తేదీన ప్రారంభించారు.

"నేడు జాతి అమృత సంకల్పం నెరవేర్చే దిశగా మనం ముందడుగు వేస్తున్న నేపథ్యంలో మన కర్తవ్యంలోగానీ, కృషిలోగానీ అణుమాత్రం లోపమైనా ఉండకూడదు. ముఖ్యంగా మన జాతీయ సమైకత్య మనకు అగ్రప్రాధాన్యం కావాలి"

-నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

మార్గ ప్రణాళిక కూడా సిద్ధంగా ఉంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాటల్లో- "దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 2047లో 100 ఏళ్లు పూర్తయ్యేనాటికి దేశాన్ని మనం ఏ గమ్యానికి చేర్చదలిచామో ఆ స్వప్న సాకారం దిశగా దేశం యావత్తూ ముందడుగు వేస్తుంది."

కొత్త నిర్ణయాలు, సరికొత్త ఆలోచనలు, స్వావలంబనే

## కేదార్ నాథ్ ధామ్

ప్రకృతి విపత్తులో తీవ్రంగా ధ్వంసమైన కేదార్ నాథ్ ధామ్ మళ్లీ ఘనంగా రూపొందుతోంది. ఈ మేరకు మూడంచెల భద్రత ప్రాకారం, ఆలయానికి మార్గ సౌలభ్యం, ఆస్థా మార్గం, మందాకిని వంతెన నిర్మాణం, హెలిప్యాడ్ పూర్తికాగా, అనేక ఇతర పనులు కొనసాగుతున్నాయి.

## చార్ దామ్ జాతీయ రహదారి

ఇది ఏ వాతావరణ పరిస్థితిలోనైనా గంగోత్రి, యమునోత్రి, కేదార్ నాథ్, బద్రీనాథ్ ను కలిపే సురక్షిత, సౌలభ్య జాతీయ రహదారి ప్రాజెక్టు. ఈ రహదారితో భక్తులకు అన్ని ధామాల యాత్ర సౌలభ్యం అందుబాటులోకి వస్తుంది.

## మహాకాళ కారిడార్, ఉజ్జయిని

ఉజ్జయిని మహాకాళ ఆలయ విస్తరణ పనులు 750 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో సాగుతున్నాయి. ఈ సుందరీకరణతో ఆలయ సముదాయం విస్తీర్ణం కూడా దాదాపు 8 రెట్లు పెరుగుతుంది.

# దేశంలో ఆధ్యాత్మిక వారసత్వం
# అభివృద్ధి, పరిరక్షణ, పునరుద్ధరణ



**రామ మందిరం అయోధ్య**

ఏకంగా 492 ఏళ్ల వివాదం తర్వాత చివరకు రామజన్మభూమిలో రామాలయ నిర్మాణం సాగుతోంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దీనికి శంకుస్థాపన చేశారు.



**కాశీ విశ్వనాథ కారిడార్**

కాశీ విశ్వనాథ కారిడార్ అభివృద్ధి చేయబడింది. ఆలయం చుట్టూ 2017దాకా రోడ్లు ఇరుకుగా ఉండేవి. కానీ, కాశీ నేడు దివ్యంగా, గొప్పగా రూపొందింది.

## పరిపూర్ణత సాధనకు ప్రణాళికలు

స్వాతంత్ర్య స్వర్ణోత్సవ సంవత్సరం నాటికి మనం పరిపూర్ణత సాధించాల్సి ఉంది. ఇందు కావాల్సింది ఏమిటంటే- 100 శాతం గ్రామాలకు రహదారులు, 100 శాతం కుటుంబాలకు బ్యాంకు ఖాతాలు, 100 శాతం అర్హులైన లబ్ధిదారులకు ఆయుష్మాన్ భారత్ కార్డులు, 100 శాతం అర్హులైన ప్రజలకు వంటగ్యాస్, విద్యుత్ కనెక్షన్లు ఉండాలి. ఈ అమృత కాలంలో మనం చేయాల్సింది నిద్రలో కలలు కనడం కాదు.. మేల్కొని మన సంకల్పాలను సాధించడమేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఓ కార్యక్రమంలో ప్రసంగిస్తూ స్పష్టం చేశారు. ఆ మేరకు రాబోయే 25 ఏళ్లపాటు శ్రమించాలి... 25 ఏళ్లపాటు త్యాగం, ఏకాగ్రత కావాలి.. వందల ఏళ్ల బానిసత్వంలో మన సమాజం కోల్పోయిన దాన్ని తిరిగి పొందడానికే ఈ 25 ఏళ్ల కాలాన్ని వెచ్చించాలి. కాబట్టి ఈ స్వాతంత్ర్య అమృత మహోత్సవంలో మన దృష్టి మొత్తం భవిష్యత్తు పైనే కేంద్రీకృతం కావాలి.

భారతదేశం చేస్తున్న ఈ కృషికి ప్రతిబింబం. అంతేకాదు.. ఇది మన స్వాతంత్ర్య సమరయోధుల కలలను నెరవేర్చే ప్రయత్నం కూడా; భారతదేశాన్ని సమున్నత శిఖరాలకు చేర్చాలనే ఆకాంక్షతో ఎందరో ధీరోదాత్తులు ఉరికొయ్యను ఆలింగనం చేసుకున్నారు. జీవితాంతం చీకటి నిండిన చెరసాలలో మగ్గిపోవడానికీ వారెన్నడూ వెనుకాడలేదు.

దేశ పౌరులు ప్రతి ఒక్కరి కృషి, ప్రజా భాగస్వామ్య స్ఫూర్తితో జాతీయ సంకల్పాల సాధనలో భాగస్వాములైనపుడు ప్రపంచంలోని గొప్ప శక్తుల తోడ్పాటును వారు కచ్చితంగా పొందగలుగుతారు. నేడు ప్రపంచంలోని గొప్ప శక్తులు భారతదేశంతో భుజం కలిపి నడవాలని భావిస్తున్నాయి. తన పౌరుల సంకల్పం, శక్తితో భారత్ ఇవాళ ప్రగతి

## శ్రీ మహాకాళి మాత ఆలయం, పావగఢ్

పావగడ కొండపైగల ఈ ఆలయ శిఖరాన్ని, ధ్వజస్తంభాన్ని దాదాపు 500 ఏళ్ల కిందట దురాక్రమణదారులు ధ్వంసం చేశారు. ఈ నేపథ్యంలో ఇటీవల ఈ ఆలయ శిఖరం, ధ్వజస్తంభం పునరుద్ధరణ తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జెండా ఎగురవేసి ప్రసంగించారు. "స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లయినా ఐదు శతాబ్దాల కిందట ధ్వంసమైన మహంకాళి ఆలయం పునరుద్ధరణ జరగలేదు.. శిఖరంపై జెండా ఎగురవేయలేదు. ఈ గుడిపై ఎగురవేసిన జెండా మన ఆధ్యాత్మికతకు ప్రతీక మాత్రమేగాక శతాబ్దాలు దాటినా, యుగాలు కరిగినా.. మన విశ్వాసం మాత్రం శాశ్వతమని చాటుతుంది" అన్నారు.

## 1.5 కోట్ల జాతీయ గీతం వీడియోల అప్ లోడ్


స్వాతంత్ర్య అమృత మహోత్సవాల చొరవతో భారతదేశం సహా ప్రపంచవ్యాప్తంగా నివసించే 1.5 కోట్ల మంది భారతీయులు జాతీయ గీతాన్ని ఆలపిస్తూ ఆ వీడియోను స్వాతంత్ర్య అమృత మహోత్సవాల వెబ్ సైట్ లో అప్ లోడ్ చేశారు. ముగ్గులు వేయడం, దేశభక్తి గీతాలాపన, జోల పాటలు రాయడం వంటి పోటీల్లో 5.5 లక్షల మంది పాల్గొన్నారు.

## విదేశాల్లో 6 వేలకు పైగా అమృత మహోత్సవ కార్యక్రమాలు

విదేశాల్లోని భారత దౌత్య కార్యాలయాలు స్వాతంత్ర్య అమృత మహోత్సవాల కింద 6 వేలకు పైగా కార్యక్రమాలను నిర్వహించాయి. వీటిలో ప్రవాస భారతీయులు, భారత్ నుంచి స్నేహితులు, స్థానిక ప్రభుత్వ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అమృత మహోత్సవాల్లో భాగంగా 75 చారిత్రక ప్రదేశాల్లో యోగా

జూన్ లో 8వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నాడు దేశంలోని 75 చారిత్రక ప్రదేశాలలో యోగా ప్రదర్శనలు నిర్వహించబడ్డాయి. స్వాతంత్ర్య అమృత మహోత్సవ సంవత్సరాన్ని ప్రజల భాగస్వామ్యంతో అనుసంధానించడానికి చేపట్టిన కార్యక్రమాల్లో ఇదీ ఒకటి. ఈ మేరకు మైసూరులో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, దేశంలోని ఇతర ప్రాంతాల్లో కేంద్ర మంత్రులు ఈ యోగా ప్రదర్శనల్లో పాల్గొన్నారు.



పథంలో దూసుకెళ్తోంది. ప్రజల సంకల్పం, భాగస్వామ్యంతో భారతదేశం చేస్తున్న కృషి ఇప్పుడు ప్రజా ఉద్యమంగా రూపుదిద్దుకుంటోంది.

భవిష్యత్తు తరాలకు కొత్త వారసత్వాన్ని ఇచ్చేందుకు నవ భారతం కృషి చేస్తోంది. ఇటీవలి దశాబ్దాల్లో ప్రజలు తమ కృషి ద్వారా భారతదేశానికి బలమైన ప్రతిష్టను సంపాదించి పెట్టారు. ఫలితంగా, స్వాతంత్ర్య అమృత కాలంలో అంటే- రాబోయే 25 సంవత్సరాల్లో ప్రగతిపై అంచనాలు పెరిగాయి. నేడు ప్రతి భారతీయ పౌరుడు స్వయంగా, వాహకుడుగా ఒక విజయగాథ కలిగి ఉండటమే ఇందుకు కారణం. ■

# ఆగస్టు విప్లవం

**సుదీర్ఘ బానిసత్వం తర్వాత పోరాట పథంలో సాగడం వల్ల భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. ఈ సమర యాత్రలో ఆగస్టు నెలకు చాలా ప్రాముఖ్యం ఉంది. దేశ స్వాతంత్ర్యానికి పునాదిగా పరిగణించే మూడు ముఖ్యమైన ప్రజా ఉద్యమాల వార్షికోత్సవం ఈ నెలలోనే కావడం ఇందుకు కారణం. అందుకే దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తికానున్న తరుణంలో ఈ మూడు కీలక ఉద్యమాలు, వాటి ప్రభావం గురించి మనం కూడా తెలుసుకోవడం అవసరం.**



## క్విట్ ఇండియా ఉద్యమం - విజయమో లేదా వీరస్వర్గమో.. 80 సంవత్సరాలు పూర్తి

స్వాతంత్ర్య సమరంలో ఆగస్టు 8వ తేదీకి ఎనలేని ప్రాముఖ్యం ఉంది. ఇదే రోజున- అంటే... 1942 ఆగస్టు 8-9 తేదీల మధ్య అర్ధరాత్రి, జాతిపిత మహాత్మా గాంధీ నాయకత్వంలో సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం 'విజయమో లేదా వీరస్వర్గమో' అనే నినాదంతో 'బ్రిటిష్... క్విట్ ఇండియా' (బ్రిటిషు పాలకులూ దేశం వదిలి పొండి) అని గర్జిస్తూ భారీ ప్రజా ఉద్యమం శ్రీకారం చుట్టుకుంది. ఈ నేపథ్యంలో నేటి నాయకత్వం "కరేంగే ఔర్ కర్ కే రహేంగే" (సాధిస్తాం... సాధిస్తూనే ఉంటాం) అనే తారక మంత్రాన్ని ప్రజా ఉద్యమాలకు బలంగా సంధానిస్తోంది. 'క్విట్ ఇండియా' ఉద్యమం భారతదేశానికి వెంటనే స్వాతంత్ర్యం సాధించలేకపోయినా దాని దీర్ఘకాలిక ఫలితాలు ఎంతో సంతోషకరమైనవే. అందుకే ఈ ఉద్యమాన్ని 'భారత స్వాతంత్ర్యం కోసం చేయాల్సిన చివరి గొప్ప ప్రయత్నం' అంటారు. ఇది అత్యంత తీవ్రమైన, భారీ ప్రజా ఉద్యమం.

## సహాయ నిరాకరణోద్యమం

వలసవాదాన్ని నిరసిస్తూ పరాయి పాలకులకు సహకరించవద్దని మహాత్మాగాంధీ దేశ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు 1920 ఆగస్టు 1న లాంఛనంగా ఈ ఉద్యమాన్ని ప్రారంభించిన మహాత్మా గాంధీ విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు హాజరు కావద్దని, వ్యాజ్యాల కోసం ప్రజలు కోర్టులకు వెళ్లవద్దని లేదా పన్నులు చెల్లించవద్దని పిలుపునిచ్చారు. సహాయ నిరాకరణను సవ్యంగా పాటిస్తే ఏడాదిలోపే భారతదేశం స్వరాజ్యం సాధించగలదని సూచించారు. ఈ ఉద్యమం ఆద్యంతం బ్రిటిష్ వారి క్రూరత్వాన్ని నిరసిస్తూ అహింసా మార్గంలో మాత్రమే పోరాడారు.

సహాయ నిరాకరణోద్యమం పాఠశాలలు, కళాశాలలు, కోర్టులపై అత్యధిక ప్రభావం చూపింది. కార్మికులు పనులు మానేశారు... ప్రభుత్వ నివేదిక ప్రకారం 1921లో 396 సమ్మెలు జరిగాయి. వాటిలో 6 లక్షల మంది కార్మికులు పాల్గొనగా, 70 లక్షల పని దినాల నష్టం వాటిల్లింది.

## స్వదేశీ ఉద్యమం

బెంగాల్ విభజన ప్రకటన తర్వాత 1905 ఆగస్టు 7న స్వదేశీ ఉద్యమం ప్రారంభమైంది. భారతీయులు విదేశీ వస్తువులతోపాటు ప్రభుత్వ సేవలు, పాఠశాలలు, కోర్టులను బహిష్కరించడం ద్వారా స్వదేశీ వస్తు వాడకాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించుకున్నారు. అంటే- ఇది రాజకీయ ఉద్యమంతోపాటు బ్రిటిష్ పాలకుల ఆర్థిక మూలాలను దెబ్బతీసే ఉద్యమం. స్వదేశీ ఉద్యమం ప్రధానంగా బాలగంగాధర్ తిలక్, బిపిన్ చంద్ర పాల్, లాలా లజపత్ రాయ్ వంటి నాయకుల ఆవిర్భావానికి దారితీసింది. వీరిలో ఈ ముగ్గురినీ లాల్-పాల్-బాల్ త్రయంగా పిలిచేవారు.

ఈ ఉద్యమం ఫలితంగా 1905-1908 సంవత్సరాల్లో దిగుమతులు గణనీయంగా తగ్గాయి. మరోవైపు దేశంలో స్వదేశీ జౌళి మిల్లులు, సబ్బులు-అగ్గిపెట్టెల తయారీ, చర్మశుద్ధి కర్మాగారాలు, బ్యాంకులు, బీమా కంపెనీలు, దుకాణాలు తదితరాల స్థాపనకు దారితీసింది. అలాగే భారతీయ కుటీర పరిశ్రమ పునరుద్ధరణకు దోహదం చేసింది.

# మంత్రిమండలి నిర్ణయాలు

## మౌలిక సదుపాయాలు, విద్య పై ప్రత్యేక దృష్టి
## ముందస్తు డోస్ తో ఆరోగ్యానికీ పెద్దపీట

మౌలిక సదుపాయాలకు, విద్యాభివృద్ధికి, పౌరుల మెరుగైన ఆరోగ్యానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ రకమైన అంకితభావంతోనే కేంద్ర మంత్రిమండలి తరంగా హిల్- అంబాజీ-అబూ రోడ్ కొత్త రైలు మార్గం నిర్మాణాన్ని ఆమోదించింది. జాతీయ రైలు, రవాణా సంస్థను డీమ్డ్ యూనివర్సిటీ నుంచి కేంద్రీయ విశ్వవిద్యాలయం స్థాయికి పెంచింది. అదే విధంగా జులై 15 నుంచి ఉచిత బూస్టర్ డోస్ ప్రవేశపెట్టాలని కూడా నిర్ణయించింది. తరంగా హిల్- అంబాజీ-అబూ రోడ్ కొత్త రైలు మార్గంతో గుజరాత్, రాజస్థాన్ లో పర్యాటకరంగం పుంజుకోవటంతోబాటు మౌలిక వసతులు బలోపేతమవుతాయి.



- **నిర్ణయం: తరంగా హిల్-అంబాజీ-అబూ రోడ్ కొత్త రైలు మార్గం నిర్మాణాన్ని కేంద్ర మంత్రిమండలి ఆమోదించింది.**
- ప్రభావం: 116.65 కిలోమీటర్ల పొడవున్న రైలు మార్గం వల్ల స్థానిక ప్రయాణం, వస్తువుల రవాణా, స్వయం ఉపాధి, పర్యాటకం, సామాజిక-ఆర్థిక అభివృద్ధి పెరుగుతాయి. ఈ కొత్త రైలుమార్గం రూ.2798 కోట్లతో 4 ఏళ్లలో సిద్ధమవుతుంది. ఈ నిర్ణయంతో రాజస్థాన్, గుజరాత్ ప్రజలకు మెరుగైన రైలు మార్గం అందుబాటులోకి రావటంతో బాటు ఈ ప్రాంతంలో ఆధ్యాత్మిక పర్యాటకం పెరుగుతుంది. పేరుమోసిన 51 శక్తిపీఠాల్లో అంబాజీ ఒకటి.
- ప్రాజెక్టు 2026-27 కి పూర్తవుతుంది. ఈ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో 40 లక్షల మానవ పనిదినాల ఉపాధి కలుగుతుంది. తరంగా హిల్ దగ్గర ఉన్న అజిత్ నాథ్ జైన ఆలయం (24 పవిత్ర జైన తీర్థంకరల్లో ఒకటి) కూడా ఎంతగానో ప్రయోజనం పొందుతుంది.
- **నిర్ణయం: 18 ఏళ్ళు పైబడ్డ పౌరులందరికీ ఉచితంగా కోవిడ్ టీకా బూస్టర్ డోస్ ఇవ్వాలని కేంద్ర మంత్రిమండలి నిర్ణయించింది.**
- ప్రభావం: అమృత్ కాల్ లో భాగంగా ప్రభుత్వం 2022 జూలై 15 నుంచి 75 రోజులపాటు 18 ఏళ్ళు పైబడ్డ పౌరులందరికీ ప్రభుత్వ టీకా కేంద్రాల్లో ఉచితంగా కోవిడ్ టీకా బూస్టర్ డోసులివ్వాలని నిర్ణయించింది. ఇప్పటిదాకా అది కోవిడ్ యోధులకు, సీనియర్ సిటిజెన్లకు మాత్రమే ఉచితం. బూస్టర్ డోస్ వలన రోగనిరోధకశక్తి పెరుగుతుంది.
- **నిర్ణయం: గుజరాత్ లోని వడోదరలో ఉన్న నేషనల్ రైల్ అండ్ ట్రాన్స్ పోర్టేషన్ ఇన్ స్టిట్యూట్ ను డీమ్డ్ యూనివర్శిటీ నుంచి సెంట్రల్ యూనివర్సిటీగా స్థాయి పెంచటానికి మంత్రిమండలి ఆమోద ముద్ర వేసింది.**
- ప్రభావం: సెంట్రల్ యూనివర్సిటీగా మారటం వలన ఈ సంస్థ సామర్థ్యం పెరుగుతుంది. రవాణా రంగంలో విద్య, శిక్షణ, నైపుణ్యంతో బాటు పరిశోధనకు అవకాశాలు మెరుగవుతాయి. ఇక్కడ మరిన్ని కొత్త కోర్సులు నేర్పుతారు. దీనివల్ల గుజరాత్ ప్రజలే కాకుండా, దేశ యువత మొత్తం ఎంతగానో ప్రయోజనం పొందే వీలుంది. ■



## ప్రధానమంత్రి సంగ్రహాలయం

# భూత, భవిష్యత్తు కాలాల అనుసంధానం

**ప్రతి దేశం తన వారసత్వ సంపదను పరిరక్షించి భవిష్యత్తు తరాలకు అందించటాన్ని తన బాధ్యతగా భావిస్తుంది. చరిత్ర అధ్యయనం చేసి భవిష్యత్తును నిర్వచించుకోవటంతోబాటు సుసంపన్నమైన తన వారసత్వ సంపదను పరిరక్షించుకునే మంత్రం పఠిస్తోంది నవభారతం. ఆ విధంగా వర్తమాన, భవిష్యత్తు తరాలు 75 ఏళ్ల ఉజ్వల చరిత్రను వీక్షించగలుగుతాయి. గత ఎనిమిదేళ్లలో ప్రభుత్వం 100 కు పైగా మ్యూజియాలను నిర్మాణం, పునర్నిర్మాణం చేపవట్టటమే కాకుండా వాటిలో 50 జాతికి అంకితం చేసింది. అదే విధంగా, 2022 ఏప్రిల్ 14 న ప్రారంభించిన ప్రధానమంత్రి సంగ్రహాలయం అత్యంత స్ఫూర్తిమంతం కావటంతో బాటు గొప్ప విజ్ఞాన కేంద్రంగా మారుతోంది.**



ప్రధానమంత్రి సంగ్రహాలయం మనల్ని స్ఫూర్తిమంతం చేస్తుంది. మన దేశం పట్ల మనలో పట్టుదల పెంచే బీజాలు నాటగల శక్తి ఈ మ్యూజియంకి ఉంది. భారత భవితవ్యాన్ని తీర్చిదిద్దుతున్న యువతలో సాధించాలనే దీక్షను నింపుతుంది ఈ మ్యూజియం.

**నరేంద్ర మోదీ,**

ప్రధానమంత్రి


దేశానికి గత 75 ఏళ్లలో ఎన్నో గర్వకారణమైన సందర్భాలున్నాయి. ఈ సందర్భాలకున్న చారిత్రక ప్రాధాన్యం అనుపమానం. అలాంటి అనేక ఘట్టాలను ప్రధానమంత్రి సంగ్రహాలయంలో చూడవచ్చు. స్వతంత్ర భారతదేశంలో ప్రతి ప్రభుత్వమూ భారతదేశం ఈనాటి సమున్నత స్థితికి చేరటానికి కృషి చేసింది. ప్రతి ప్రభుత్వ నాయకత్వం, వారి కాలంలో జరిగిన అభివృద్ధి, వారి వ్యక్తిగత నైపుణ్యాలు, సవాళ్లను సమర్థంగా ఎదుర్కొన్న తీరు, తోడ్పడిన సాంకేతిక పరిజ్ఞానం ఉమ్మడిగా ఈ ప్రధానమంత్రి సంగ్రహాలయంలో నిక్షిప్తం చేశారు. వర్తమాన, భవిష్యత్తు తరాలవారు దేశపు బంగారం లాంటి గతాన్ని తెలుసుకునే విధంగా దీన్ని తీర్చిదిద్దారు. ప్రజల సందర్శనార్థం తెరచిన రెండు నెలల లోపే దేశ రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి సహా 50 వేల మంది ఈ మ్యూజియం ను సందర్శించారు.

చాలామందికి తెలియని అనేక వాస్తవాలు ప్రధానమంత్రి సంగ్రహాలయంలో ఉన్నాయని 2022 ఏప్రిల్ 24 న ప్రధాని నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' ('మనసులో మాట') కార్యక్రమంలో చెప్పారు. మే 18న మ్యూజియం దినోత్సవం నాడు యువత తమ మిత్రబృందంతో కలసి స్థానిక మ్యూజియాలను సందర్శించాలని, తమ అనుభవాలు పంచుకోవాలని ప్రోత్సహించారు. మన యువతరం ఈ సజీవ చిహ్నాన్ని చూస్తే వాళ్ళకు నిజాలు తెలిశాయన్న భావన కలుగుతుంది.

ప్రధాని ఇప్పటికే ఇలాంటి పిలుపునిచ్చారు. మన ప్రధానమంత్రులు అనేక సవాళ్ళను ఎదుర్కొంటూనే దేశ సర్వతోముఖాభివృద్ధి కోసం ఎలాంటి బాటలు వేశారో సవివరంగా ప్రధానమంత్రి సంగ్రహాలయంలో రికార్డులున్నాయి.

భారతదేశపు నిజమైన గతాన్ని, వారసత్వ సంపదను, వర్తమానాన్ని వాస్తవరూపంలో చిత్రించాల్సిన అవసరాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ఎప్పుడూ నొక్కి చెబుతుంటారు. ఫలితంగా, ప్రస్తుత ప్రభుత్వం వారసత్వ సంపద పరిరక్షణకు పూనుకుంది. విదేశాల్లో ఉన్న మన వారసత్వ సంపదను కూడా తీసుకువచ్చి ప్రపంచ వేదిక మీద ప్రదర్శిస్తోంది. ఇందులో భాగంగానే మ్యూజియాల నిర్మాణం సాగుతోంది. జలియన్ వాలా బాగ్ స్మారకం, అంబేద్కర్ జాతీయ స్మారకం, నేతాజీ సుభాస్ చంద్ర బోస్ స్మారకం, భారత జాతీయ సైనిక మ్యూజియం, గిరిజన స్వాతంత్ర్య సమర యోధుల మ్యూజియం ఇందులో భాగాలే.

ప్రజాస్వామ్య దేశంగా భారత పురోగతిని, దేశ వైవిధ్యాన్ని చూడటానికి ఒక అద్భుతమైన చోటు ప్రధానమంత్రి సంగ్రహాలయం. అందుకే మొదటి మూడు నెలలలోనే ఈ మ్యూజియం రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు తదితర ప్రముఖులతో సహా 50 వేల మందికి పైగా సందర్శకులను ఆకట్టుకుంది. ఇందులోని గాథల ఖచ్చితత్వానికి ఋజువుగా నిజమైన ఫోటోలు, వీడియోలు మాత్రమే ఈ మ్యూజియంలో వాడారు. ఇప్పటికీ ఇంకా ఈ ప్రధానమంత్రి సంగ్రహాలయాన్ని సందర్శించకపోతే, వెళ్ళి మీకు నచ్చిన ప్రధానితో ఫోటోలు తీసుకోండి, లేదా ఆయనతో నడుస్తూ వీడియో రికార్డు చేసుకోండి.



## అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో

- న్యూ ఢిల్లీలోని సుప్రసిద్ధ తీన్ మూర్తి కాంప్లెక్స్ లో ఉన్న ఈ ప్రపంచ స్థాయి మ్యూజియంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉండటంతో బాటు ఇది భారతదేశపు అత్యాధునిక మ్యూజియం కూడా.
- తీన్ మూర్తి భవన్ లో ప్రధానమంత్రి సంగ్రహాలయం కోసం 15,600 చదరపు మీటర్లు పైగా కేటాయించగా దాన్ని రెండు బ్లాక్ లుగా విభజించారు. 43 గ్యాలరీలు ఉండగా అందులో ప్రతి ప్రధాని చేసిన సేవలను వర్ణించారు. 4000 మంది యాత్రికులు తిరుగుతూ చూసేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి.
- స్వాతంత్ర్యానికి ముందు జరిగిన ప్రధాన ఘట్టాలను కూడా ఈ మ్యూజియం వివరిస్తుంది. 18 వ శతాబ్ద కాలంలో భారత వైభవం, ఆ తరువాత బ్రిటిష్ పాలన, రాజ్యాంగ రూపకల్పన, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ మొదలు డాక్టర్ మన్మోహన్ సింగ్ దాకా 14 మంది ప్రధాన మంత్రులు తమ పాలనా కాలంలో ఎదుర్కొన్న సవాళ్ళు సంభాషణ రూపంలో పొందుపరచారు.


## ఈ అనుభూతులన్నిటినీ మీరు ప్రధానమంత్రి సంగ్రహాలయంలో చవిచూస్తారు

**అత్యాధునిక డిజిటల్ మౌలిక సదుపాయాలు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలగలిపి ఈ మ్యూజియం ను అభివృద్ధి చేశారు. మిమ్మల్ని అబ్బురపరచే కొన్ని ముఖ్యమైన అంశాలను ఇక్కడ మీరు అర్థం చేసుకోవచ్చు.**



### ప్రధానితో ఫోటోకు పోజివ్వండి


ఇక్కడ మీరు అగ్మెంటెడ్ రియాలిటీ సాయంతో మీ అభిమాన ప్రధానమంత్రితో ఫోటో తీసుకునే అవకాశం దక్కుతుంది.



### పార్లమెంట్ ఎదుట ప్రధానితో

అగ్మెంటెడ్ రియాలిటీ సాయంతో మీ అభిమాన ప్రధాన మంత్రితో పార్లమెంట్ ముందర మీరు నడుస్తూ వీడియో తీసుకునే అవకాశం లభిస్తుంది. అది మీరు తీసుకువెళ్ళొచ్చు.

### ఐక్యతా కుడ్యం




భిన్నత్వంలో ఏకత్వం మన బలం. ఐక్యతా కుడ్యం దగ్గర సాటి పౌరులతో భుజం భుజం కలిపి నిలబడి మన ఐక్యతను వేడుక చేసుకునే వీలుంది.



**ఎంతమాత్రమూ విసుగనిపించదు, గంటల తరబడి ఉండిపోతారు**


మీరు చిన్నప్పుడు స్కూల్లో చదివే రోజుల్లో మీ అమ్మానాన్నలతో కలిసి మ్యూజియంకి వెళ్ళే ఉంటారు. మ్యూజియంలు చాలా త్వరగా విసుగు అనిపిస్తాయి. తిరిగి ఇంటికెళ్ళాలనిపిస్తాయి. కానీ, ప్రధానమంత్రి సంగ్రహాలయం అందుకు భిన్నం. ఆకట్టుకునే విధంగా సమాచారం ఉంటుంది. మ్యూజియంకి వెళ్ళే పిల్లలు, యువత బాగా ఆనందిస్తారు. ఏ మాత్రమూ చిరాకనిపించదు.

- భారత జాతీయవాదాన్ని, ప్రజాస్వామ్యాన్ని ప్రతిబింబించేలా భారత ప్రజలు చేతులు కలిపి ధర్మ చక్రం ఆకృతి తీసుకురావటమే మ్యూజియం లోగో. సుస్థిర ఇంధన పరిరక్షణ విధానంలో నిర్మించిన ఈ మ్యూజియం కోసం ఒక్క చెట్టు కూడా కొట్టివేయటమో, తొలగించటమో జరగలేదు.



**మీ అభిమాన ప్రధాని సంతకంతో లేఖ**

మీ పేరుతో ఒక లేఖను ప్రధాన మంత్రి సంతకంతో ఇక్కడ పొందవచ్చు.



**భవిష్యత్తులో భారత్**

ఒక వర్చువల్ హెలికాప్టర్ లో కూర్చొని భవిష్యత్తులో భారతదేశంలో వచ్చే అద్భుతమైన మార్పులను అనుభూతి చెందవచ్చు. ఎత్తయిన వంతెనలు, సొరంగాలు, సోలార్ పార్కులు సంపూర్ణంగా చూడవచ్చు.

**టైమ్ మెషీన్**

అవసరానికి తగినట్టు నిర్మించిన కాలయంత్రంతో చరిత్రలోకి వెళ్ళవచ్చు.

**ప్రధాని చిరస్మరణీయ ప్రసంగాలు వినవచ్చు**

ఎర్రకోట నుంచి ఇచ్చిన చిరస్మరణీయమైన ప్రసంగాలను ఇక్కడ మీరు వినవచ్చు

**పిల్లల ప్రాంగణం**

ఆకట్టుకునే తెరల మీద ఇస్రో వారి మిషన్ మంగళ యాన్ ను అనుభూతి చెందవచ్చు. కొత్తగా గీసిన బొమ్మలు డిజిటల్ తెరమీద ప్రత్యక్షంగా చూడవచ్చు

# ప్రధానమంత్రుల గురించి మరింత తెలుసుకునేట్టు చేసే వాస్తవాలు

- ప్రధానమంత్రి సంగ్రహాలయంలో పాలన గురించి సమాచారంతోబాటు సవాళ్లను ఎదుర్కోవటం, వారి వ్యక్తిగత జీవిత విశేషాలు కూడా ఉన్నాయి. ప్రత్యేక సందర్భాలకు సంబంధించిన వస్తువులకూ స్థానం కల్పించారు. కొన్ని చదవండి.
- లాల్ బహదూర్ శాస్త్రి తన అత్తమామల నుంచి పెళ్ళి కానుకగా ఒక మగ్గం మాత్రమే స్వీకరించారు. ఆ మగ్గాన్ని, ఆయన నిజాయితీని చూపే నామమాత్రపు పొదుపు సొమ్ము ఉన్న పోస్టాఫీస్ పాస్ బుక్ ను మ్యూజియంలో ఉంచారు.
- మొరార్జీ దేశాయ్ స్వతంత్ర సమరంలో చేరక ముందు గుజరాత్ లో చాలా ఏళ్లపాటు డిప్యూటీ కలెక్టర్ గా పని చేశారు.
- చౌధురీ చరణ్ సింగ్ జమిందారీ వ్యవస్థ రద్దుకు గట్టిగా కట్టుబడ్డారు. జమీందారీ వ్యవస్థ రద్దు మీద ఆయన రాసిన పుస్తకం కూడా మ్యూజియంలో ఉంది.
- భారత యాత్ర పేరుతో ప్రధాని చంద్రశేఖర్ కన్యాకుమారి నుంచి ఢిల్లీ దాకా పాదయాత్ర చేసినట్టు చాలామందికి తెలియదు. 1983లో జనవరి 6 నుంచి జూన్ 25 దాకా దాదాపు 4,260 కిలో మీటర్లు నడిచారు.


## ఈ మ్యూజియంలు కూడా చూడండి

- **ఇండియన్ మ్యూజియం:** కోల్ కతా లోని ఈ మ్యూజియం 1814 లో స్థాపించారు. భారత్ లోనే కాదు, ఆసియా పసిఫిక్ ప్రాంతంలోనే ఇది పురాతనమూ, పెద్దదీ. అరుదైన పురాతత్వ వస్తువులు, ఆయుధాలు, ఆభరణాలు, శిలాజాలు, అస్థిపంజారాలు, భద్రపరచిన కళేబరాలు, మొఘల్ చిత్రకళారూపాలు ఇందులో ఉన్నాయి.
- **నేషనల్ రైల్ మ్యూజియం, న్యూ ఢిల్లీ:** భారతీయ రైల్వేల 140 ఏళ్ల చరిత్ర చూసి తెలుసుకోవటానికి ఇదొక అవకాశం. ఇక్కడ ఫెయిరీ క్వీన్ ను, స్టీమ్ ఇంజన్లను, బొగ్గుతో నడిచిన ఇంజన్ల నమూనాలను, మహారాజాల బగ్గీ చూడవచ్చు. 1855 లో తయారైన ఇంజన్ తో ఇప్పటికీ నడుస్తున్న ప్రపంచపు అతి పాత రైలును ఇక్కడ చూడవచ్చు.
- **ముంబయ్ లోని ఆర్.బి.ఐ ద్రవ్య మ్యూజియం:** నాణేలు, రూపాయల చరిత్రను, వికాసాన్ని ఈ మ్యూజియంలో చూడవచ్చు. 6 వ శతాబ్దపునాణేలు మొదలుకొని ఇప్పటి ఈ-మనీ దాకా అన్నీ ఇక్కడ ఉన్నాయి.
- **విరాసత్–ఎ-ఖల్సా:** పంజాబ్ లోని ఆనందపూర్ సాహిబ్ సిక్కు మత మ్యూజియానికి సంబంధించినది. 500 ఏళ్ల సిక్కు చరిత్ర, ఖల్సా 300వ వార్షికోత్సవం సందర్భంగా దీన్ని నిర్మించారు. పదవ, చివరి గురువైన గోబింద్ సింగ్ భాషణల మీద ఇది ఆధారపడింది. ఆసియాలో విశేష ఆదరణ పొందిన మ్యూజియం ఇది.
- **గాలిపటాల మ్యూజియం:** అహమ్మదాబాద్ లో ఉంది. దేశంలో మొదటిది, ప్రపంచంలో రెండోది. సంస్కార కేంద్రంగా పిలిచే ఈ మ్యూజియం ఫిబ్రవరి 6 న మొదలైంది. 22X6 సైజు ఉన్న అతి పెద్ద గాలిపటం ఉండటమే కాకుండా వాటి చరిత్రను, ప్రపంచం నలుమూలలా ఉన్న గాలిపటాలు ఇక్కడ ప్రదర్శించారు.
- **నేషనల్ మ్యూజియం ఆఫ్ ఇండియన్ సినిమా:** ముంబయ్ లోని గుల్షన్ మహల్ భవనంలో ఉంది. 2019 జనవరి 19 న ప్రధాని నరేంద్ర మోదీ దీన్ని జాతికి అంకితం చేశారు. సినీ ప్రముఖులు ఎదుర్కొన్న కష్టాలను, భారత వినోద పరిశ్రమ చరిత్రను ఈ మ్యూజియం తెలియజేస్తుంది.
- **కాలికో టెక్స్ టైల్ మ్యూజియం:** భారత దుస్తుల వారసత్వ సంపదను పరిరక్షించే ఈ మ్యూజియం అహమ్మదాబాద్ లో ఉంది. 1949 లో ప్రారంభమైంది. మొఘల్ కాలం నాటి దుస్తులనే కాకుండా, దేశ వ్యాప్తంగా జౌళి పరిశ్రమ అభివృద్ధి సమాచారం అందిస్తుంది. ■

- **నేషనల్ వార్ మెమోరియల్** న్యూ ఢిల్లీలో ఉంది. అత్యున్నత త్యాగం చేసిన సైనికుల స్మారకార్థం నిర్మించారు. అమర్ జవాన్ జ్యోతి వెలిగించారు.
- **నేషనల్ పోలీస్ మెమోరియల్** న్యూ ఢిల్లీలో ఉంది. ప్రధాని నరేంద్ర మోదీ పోలీసు, పార్లమెంటరీ దళాల జాతీయ స్మారకాన్ని 2018 అక్టోబర్ 21 న జాతికి అంకితం చేశారు. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలైనా దేశంలో జాతీయ పోలీసు స్మారకం లేదు.
- **జలియన్ వాలా బాగ్ మెమోరియల్:** ప్రస్తుత ప్రభుత్వం భవన సముదాయం పునర్నిర్మించి స్మారక గాలరీలు ప్రారంభించింది.
- **బిప్లొబి భారత్ గ్యాలరీ** కోల్ కతా లో ఉంది. ఇక్కడ విప్లవ చిహ్నాలను ఆధునిక పరిజ్ఞానంతో ఆకర్షణీయంగా చేస్తున్నారు. ఆజాద్ హింద్ ఫౌజ్ పాత్రను వెలికితీసే ప్రయత్నం జరిగిందిక్కడ.
- **భగవాన్ బిర్సా ముండా గిరిజన స్వాతంత్ర్య యోధుడి మ్యూజియం** ఝార్ ఖండ్ లో ఉంది. గుజరాత్ లోని నర్మదా జిల్లాలో జాతీయ గిరిజన స్వాతంత్ర్య యోధుల మ్యూజియం నిర్మిస్తున్నారు. ఇందులో 16 గాలరీలు దేశవ్యాప్తంగా గిరిజన స్వాతంత్ర్య యోధులకు అంకితం చేశారు. ఐక్యతా విగ్రహానికి 6 కి.మీ. దూరంలో ఈ మ్యూజియం ఉంది.

# నూతన విద్య, నూతన విధానం, నవభారత నిర్మాణం

శిశువు ఆరోగ్యవంతంగా ఎదగటానికి తల్లిపాలు ఒక్కటే పోషకాహారం ఎలాగో, పుట్టుక నుంచి మరణం దాకా అర్థవంతమైన జీవితం గడపటానికి ఆహారం లాగానే చదువు ఒక అత్యవసర అంశం. అయితే, విద్య లక్ష్యం పట్టభద్రులను తయారు చేయటం మాత్రమే కాదు, దేశాన్ని ముందుకు నడపటానికి అవసరమైన మానవ వనరులను అభివృద్ధి చేయటం. ఇదే కొత్త జాతీయ విద్యావిధానపు ప్రాథమిక లక్ష్యం. జులై 29 నాటికి కొత్త విద్యావిధానానికి రెండేళ్ళు నిండుతాయి. పాఠశాల విద్య మొదలు నైపుణ్యాభివృద్ధి దాకా ఈ రెండేళ్లలో ఎన్నో చొరవలు తీసుకున్నారు. ఇప్పుడు ఉన్నత విద్య వైపు దృష్టి పెట్టాల్సిన సమయం వచ్చింది. జులై 7 నుంచి 9 దాకా 9300 మంది దేశ విద్యారంగ నిపుణులు మత, ఆధ్యాత్మిక, జ్ఞాన కేంద్రమైన వారణాశిలో సమావేశమయ్యారు. ఈ లక్ష్యసాధన మీదనే చర్చించారు. జులై 7 న ప్రధాని నరేంద్ర మోదీ ఈ మేధోమథనాన్ని ప్రారంభించారు.



మనం దేశానికి ప్రతిభలో, మేధస్సులో ఎప్పుడూ కొరత లేదు. కానీ, బ్రిటిషువారి కాలంలో కేవలం ఉద్యోగమే లక్ష్యంగా బానిస చదువులు అలవాటయ్యాయి. బ్రిటిషర్ల లక్ష్యం తమకు అవసరమైన గుమస్తాలను తయారు చేసుకోవటమే. స్వాతంత్ర్యానంతరం కొన్ని మార్పులు వచ్చినా చేయాల్సింది చాలా మిగిలిపోయింది. అందుకే ఆశించిన ఫలితాలు రాలేదు. కొత్త విద్యా విధానం అమలుతో 2020 నుంచి ఈ వ్యవస్థ మారటం మొదలైంది. కొత్త విధానంతో చదువు అనేది యువతకు భవితను నిర్మించేదే తప్ప కేవలం ఉద్యోగాలిచ్చేది కాదు. జులై 7 న అఖిల భారతీయ శిక్షా సమాగమంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ, అల్ప బుద్ధి ఉండేవారిని 21 వ శతాబ్దపు ఆధునిక ఆలోచనలతో చదువు వైపు నడపడమే కొత్త విద్యావిధాన లక్ష్యమన్నారు.

**ప్రధాని మోదీ ప్రసంగంలోని ఆరు ముఖ్యాంశాలు**

1. జాతీయ విద్యా విధానం ప్రాథమిక లక్ష్యం విద్యకు సంకుచిత భావజాలం నుంచి విముక్తి కల్పించి 21 వ శతాబ్దం కోసం సమకాలీన ఆలోచనా విధానంతో సమీకృతం చేయటం. మన విద్యా విధానం కేవలం పట్టభద్రులను తయారు చేయటానికి పరిమితం కాకూడదు. దేశం ముందుకెళ్ళటానికి అవసరమైన మానవ వనరులను అందించటానికి కృషి చేయాలి. మన ఉపాధ్యాయులు, విద్యా సంస్థలు ఈ ఆలోచనను ముందుకు తీసుకువెళ్లాలి.
2. భారతదేశం ఇప్పుడు వేగంగా ఎదుగుతున్న అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలలో ఒకటి. స్టార్ట్-అప్ వ్యవస్థలలో మనది ప్రపంచంలో మూడో స్థానం. ప్రభుత్వమే అంతా చూసుకునే అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానం లాంటి అంశాల్లో ప్రైవేట్ రంగం ప్రవేశించి యువత కోసం కొత్త ప్రపంచాన్ని సృష్టిస్తోంది. ఒకప్పుడు మహిళలకు తలుపులు మూసేసిన రంగాలు కూడా ఇప్పుడు ఈ దేశ యువతులకు స్వాగతం పలుకుతున్నాయి.
3. కొత్త విద్యావిధానపు మొత్తం దృష్టి పిల్లలకు వాళ్ళ ప్రతిభ

# దైవికమైన, అద్భుతమైన, సరికొత్త కాశీ

లోక్ సభ ఎన్నికలలో పోటీ చేయటానికి ప్రధాని మోదీ మొదటిసారిగా కాశీ వచ్చినప్పుడు ఆయన తనవెంట గుజరాత్ అభివృద్ధి నమూనాను తెచ్చారు. అయితే, దైవిక, మతపరమైన, సాంస్కృతిక నగరానికి కొత్తగా కాశీ నమూనా ప్రవేశపెట్టారు. ఈ నమూనాలో సంప్రదాయం, ఆధునికత విలీనమైంది. దేశ పాలనాపగ్గాలు చేపట్టాక తన నియోజకవర్గాన్ని ఎప్పుడు సందర్శించినా కోట్ల కొద్దీ వరాలిచ్చేవారు. జులై 7 న మళ్ళీ 1800 కోట్లు ఇచ్చారు.

కాశీ యావత్ దేశానికీ వారసత్వ సంపదనీ, అభివృద్ధినీ ప్రదర్శించింది. వేలకోట్ల విలువచేసే పథకాలు, ప్రాజెక్టులు పూర్తయ్యాయి. మరెన్నో నిర్మాణంలో ఉన్నాయి. జులై 7 న ప్రధాని మోదీ దాదాపు రూ.1800 కోట్ల విలువ చేసే పనులను ప్రారంభించారు, శంకుస్థాపనాలు చేశారు. కాశీలో ఆధునిక మౌలిక సదుపాయాల వలన ప్రజల రాకపోకలు పెరుగుతాయన్నారు ప్రధాని. విద్య, నైపుణ్యం, పర్యావరణం, పరిశుభ్రత, వ్యాపారాన్ని ప్రోత్సహించి కొత్త సంస్థలను ఏర్పాటు చేస్తేనే అభివృద్ధి పురోగమిస్తుంది. విశ్వాసం, ఆధ్యాత్మికత కలబోసిన దైవిక, పవిత్ర స్థలాలకు ఆధునికత అద్దాలి. పేదలకు ఇళ్ళు, విద్యుత్, గ్యాస్, నీరు, మరుగుదొడ్లు లాంటి ప్రాథమిక వసతులు అందుబాటులో ఉంటే అభివృద్ధి ఫలాలు పడవనడిపేవాళ్ళు, నేతన్నలు, చేతివృత్తులవాళ్ళు, వీధి వర్తకులు, ఇల్లు లేనివారు సహా అందరికీ అందినట్టే.

## 1800 కోట్ల విలువ చేసే ప్రాజెక్టులు

- రూ.590 కోట్ల విలువ చేసే ప్రాజెక్టుయలు ప్రారంభించారు. వీటిలో వారణాసి స్మార్ట్ సిటీ, పట్టణ ప్రాజెక్టుల కింద అనేక కార్యక్రమాలున్నాయి
- అనేక రోడ్లు ప్రారంభించారు. వాటిలో బాబత్ పూర్-కాప్సేథీ-బహదోహాయి రోడ్డు మీద వంతెనను నాలుగు లేన్లుగా మార్చటం, 7 పి.ఎం.జి.ఎస్.వై రోడ్లు, ధరసౌనా-సింధౌరా రోడ్డు ఉన్నాయి.
- మురుగునీటి పారుదల, నీటి సరఫరా వ్యవస్థలకు సంబంధించిన కొన్ని పథకాలు కూడా ప్రారంభించారు.
- రూ.1200 కోట్ల విలువ చేసే పథకాలకు ప్రధాని శంకుస్థాపన చేశారు. రోడ్లు, రోడ్ల విస్తరణ పనులు వాటిలో ఉన్నాయి. వీటివల్ల నగరంలోనూ, గ్రామాల్లోనూ ట్రాఫిక్ రద్దీ తగ్గుతుంది.
- ఈ ప్రాంతంలో పర్యాటకాన్ని పెంచటానికి ప్రపంచ బ్యాంకు సాయంతో అనేక పథకాలు చేపట్టటానికి ప్రధాని శంకుస్థాపన చేశారు. ఇందులో ఉత్తరప్రదేశ్ పేదల అనుకూల పర్యాటకాభివృద్ధి ప్రాజెక్ట్ కూడా ఉంది.
- శీఘ్ర క్రీడా ప్రాంగణం పునరభివృద్ధి చేసే తొలిదశ పనులకు కూడా ప్రధాని శంకుస్థాపన చేశారు.



## వారణాశికి అక్షయపాత్ర వంటగది బహుమానం

వారణాసి పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ అక్షయపాత్ర వంటగదిని కూడా ప్రారంభించారు. ఇది దేశంలో 62 వ అక్షయ పాత్ర వంటగది కాగా ఉత్తరప్రదేశ్ లో నాలుగోది. అక్షయ పాత్ర ఒక స్వచ్ఛంద సంస్థ. అది ఉత్తరప్రదేశ్ సహా 12 రాష్ట్రాలలో స్కూలు పిల్లలకు మధ్యాహ్న భోజనం అందిస్తుంది. భారతదేశ ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అందించే పతాకంలో అక్షయపాత్రది చాలా కీలకమైన భాగస్వామ్యం. ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంది. ఈ సంస్థ దేశవ్యాప్తంగా 14702 పాఠశాలల్లో దాదాపు 17 లక్షల మంది స్కూలు పిల్లలకు మధ్యాహ్న భోజనం అందిస్తోంది. ఈ రోజు వారణాశిలో 62వ అక్షయపాత్ర వంటగది ప్రారంభమైంది. ఈ అక్షయపాత్ర వంటగదిలో లక్ష మందికి మధ్యాహ్న భోజనం తయారు చేస్తారు.

ఆధారంగా శిక్షణ ఇవ్వటం మీదనే ఉంది. మన యువత నైపుణ్యశిక్షణతో ఆత్మవిశ్వాసం పొందాలి. మన విద్యావిధానం దీనికి పునాదులు వేస్తోంది.

4. కొత్త విద్యావిధానం కోసం విద్యారంగ మౌలిక వసతులు కూడా గణనీయంగా పెరిగాయి. ఈ రోజు అనేక కొత్త కళాశాలలు, కొత్త విశ్వవిద్యాలయాలు, కొత్త ఐఐటీలు, ఐఐఎం లు ఏర్పాటవుతున్నాయి .

5. విద్యార్థులు తమ స్వంత భాషలో చదువుకోవటానికి జాతీయ విద్యావిధానం వీలు కల్పిస్తోంది. సంస్కృతం లాంటి పురాతన భారతీయ భాషలు కూడా ఈ క్రమంలో ముందుకు సాగుతున్నాయి.

6. వచ్చే కొన్ని సంవత్సరాలలో భారతదేశం అంతర్జాతీయంగా ఒక పెద్ద విద్యా కేంద్రంగా ఎదగవచ్చు. ముందుగా మనం మన విద్యావ్యవస్థ అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా ఉండేటట్లు చూడాలి. దేశం ఈ దిశలో కూడా స్థిరమైన ప్రయత్నాలు కొనసాగిస్తోంది. ■

# సమ్మిళితం: బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధి పథం




సమ్మిళిత అభివృద్ధి భావన భారతదేశానికి కొత్తకాదు. మన పురాతన లేఖనాలు చూస్తే అందరినీ కలుపుకుపోవటం పట్ల ప్రాధాన్యం అర్థమవుతుంది. సర్వే భవంతు సుఖినః అనే భారత తత్వం కూడా అదే నమ్మకాన్ని బలపరుస్తుంది. భారతదేశంలో గతంలో ఆర్థిక, సామాజిక సంస్కరణలు అనేకం మొదలయ్యాయి. కానీ, ఒక తేడా ఉంది. అదే.. ధోరణి. గతంలో భారతదేశంలో అప్పటి ప్రభుత్వాలు ప్రధాన సంస్కరణలు చేపట్టినప్పుడు కేవలం మరో మార్గం లేకనే అలా చేశారు. కానీ, ప్రస్తుత ప్రభుత్వం మాత్రం జాతీయ, ప్రజల ప్రయోజనాలకోసం విజయానికి తొలి అడుగుగా మాత్రమే సంస్కరణలను చేపట్టింది. అభివృద్ధిలో సమ్మిళిత ప్రాధాన్యాన్ని ప్రధాని నొక్కి చెప్పారు. జులై 8 న మాజీ ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ సంస్మరణ ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోదీ ఇదే అంశం ప్రస్తావించారు.

సమ్మిళిత అభివృద్ధి అంటే అందరికీ సామాన అవకాశాలు అందే అభివృద్ధి. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సమాజంలోని అట్టడుగు వర్గాలకు సైతం అందాలి. సమ్మిళిత అభివృద్ధిలో ప్రాధాన్యం అన్నీ వర్గాలకూ ప్రాథమిక వసతులు కల్పించటం మీద దృష్టి పెడుతుంది. అంటే నివాసం, ఆహారం, త్రాగునీరు, విద్య, ఆరోగ్యం, గౌరవ ప్రదంగా జీవించటానికి అనువైన జీవనోపాధి మార్గం చూపటం అందులో ఉంటాయి. వీటన్నిటితోబాటు సమ్మిళిత అభివృద్ధికి పర్యావరణ పరిరక్షణ కూడా చాలా అవసరం. ఎందుకంటే పర్యావరణానికి విఘాతం కలిగించే పురోగతిని సుస్థిరం అనిగాని సమ్మిళితం అనిగాని అనలేము.

సమ్మిళితం కానప్పుడు నిజమైన అభివృద్ధి సాధ్యం కాదు. అభివృద్ధి లేకపోతే సమ్మిళిత లక్ష్యం సాధించటం కుదరదు. ఈ అమృత కాలంలో దేశం 100 ఏళ్ల స్వతంత్ర భారతదేశానికి బాటలు వేస్తూ మార్గనిర్దేశనం చేసుకుంటోంది. అందుకే ఈ సమయంలో సమ్మిళితం చాలా ప్రాధాన్యం సంతరించుకుంది. అరుణ్ జైట్లీ స్మారకోపన్యాసం సందర్భంగా ప్రధాని 'సమ్మిళితి ద్వారా అభివృద్ధి, అభివృద్ధి ద్వారా సమ్మిళితి' అనే అంశం మీద ప్రసంగిస్తూ, కేంద్ర ప్రభుత్వ ఆలోచనను ఈ విధంగా ప్రజల ముందుంచారు.

# సమ్మిళితి ద్వారా అభివృద్ధి పథంలోకి భారత్ సాగింది ఇలా

## 45 కోట్లకు పైగా జన్ ధన్ ఖాతాలు

గత ఎనిమిదేళ్లలో భారతదేశం 45 కోట్లకు పైగా జన్ ధన్ బాంక్ ఖాతాలు తెరచింది. ఈ సంఖ్య మొత్తం జపాన్, జర్మనీ, బ్రిటన్, ఇటలీ, మెక్సికో దేశాల జనాభాకు సమానం.

## 209 కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణం

భారీ జనాభాకు ఆయుష్మాన్ భారత్ లాంటి ఆరోగ్య రక్షణ లభించినప్పుడు ఆరోగ్య మౌలికవసతులు బలంగా తయారయ్యాయి. గత 7-8 ఏళ్లలో నాలుగు రెట్లకు పైగా.. అంటే 209 కొత్త మెడికల్ కాలేజీలు కట్టారు. మెడికల్ కాలేజీలలో సీట్లు రెట్టింపయ్యాయి.

## రూ. 5 లక్షల దాకా ఉచిత చికిత్స

ఆయుష్మాన్ భారత్ కింద 50 కోట్లకు పైగా జనాభాకు ఏటా రూ.5 లక్షల వరకు ఉచిత చికిత్స లభిస్తోంది. గత 4 ఏళ్లలో 3.5 కోట్లకు పైగా జనం ఈ పథకం కింద ఉచిత చికిత్స పొందారు. ఈ విభాగం ప్రజలకు ఎంతో కాలంగా వైద్య సౌకర్యాలు లేవు.

## దేశ వ్యాప్తంగా 3.5 కోట్ల ఇళ్ళు

గత 8 ఏళ్లలో దేశం పేదలకు 3 కోట్ల ఇళ్ళు ఇచ్చింది. కొన్ని దేశాల జనాభా కూడా ఇంత లేదు. రవాణాలో కుళ్ళిపోయే ఆహార పంటలు ఇప్పుడు సకాలంలో చేరగలుగుతున్నాయి. రైతులు ఎన్నడూ ఊహించని విధంగా కిసాన్ రైల్, కృషి ఉడాన్ లాంటి పథకాలు దోహదపడుతున్నాయి.

- గత 8 ఏళ్ళలో భారత్ 9 కోట్ల మందికి పైగా మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇచ్చింది. ఈ సంఖ్య దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, సింగపూర్, న్యూజిలాండ్ దేశాల మొత్తం జనాభా కంటే ఎక్కువ.
- డిజిటల్ ఇండియా వలన 5 లక్షల కామన్ సర్వీస్ సెంటర్ల ద్వారా గ్రామాల్లో ఉండే పేదలకు సైతం ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చింది. భీమ్-యూపీఐ కోట్లాది మందికి డిజిటల్ చెల్లింపు సౌకర్యం అందుబాటులోకి తెచ్చింది.
- స్వనిధి పథకం వల్ల వీధి వ్యాపారులు బ్యాంకింగ్ వ్యవస్థలో భాగమయ్యారు. సమాజంలోని ఈ వర్గం హామీ లేకపోవటం వల్ల ఇలాంటి సౌలభ్యం పొందలేకపోయింది.
- అభివృద్ధిలో వెనుకబడ్డ 100 జిల్లాలను మిగతా జిల్లాలతో సమానంగా తీసుకురావటానికి ఆకాంక్షాపూరిత జిల్లాలుగా మార్చారు.
- ఉడాన్ పథకం కింద వైమానిక కేంద్రాలు అనేకం పునరుద్ధరించారు. టైర్ 2, టైర్ 3 నగరాలకు సైతం అందుబాటులోకి తెస్తూ కొత్తవి నిర్మించారు. నిర్దిష్ట మొత్తానికే విమాన ప్రయాణం అందుబాటులోకి రావటంతో స్లిప్పర్లు వేసుకునేవాళ్ళు కూడా విమానం ఎక్కుతున్నారు.
- కొత్త జాతీయ విద్యావిధానం మాతృభాషలో చదువుకు ప్రాధాన్యం ఇస్తోంది. ఇంగ్లీష్ రానివాళ్ళు ఇప్పుడు మాతృభాషలో చదువుకోవచ్చు.
- జల్ జీవన మిషన్ వల్ల దేశంలో ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా నీరందిస్తారు. కేవలం మూడేళ్లలో ఈ మిషన్ ద్వారా 6 కోట్ల ఇళ్ళకు కుళాయిలొచ్చాయి. సామాన్యుడి జీవితం సులభమైంది.
- స్వామిత్వ యోజన ద్వారా గ్రామీణ ప్రాంత ఇళ్ళు, భవనాలు పెద్ద ఎత్తున మ్యాపుల్లో నిక్షిప్తమవుతున్నాయి. ఇప్పటిదాకా డ్రోన్లతో 1.5 లక్షల గ్రామాల పని పూర్తయింది. 80 లక్షల మందికి పైగా ఆస్తి కార్డులు తయారయ్యాయి.
- ప్రజల జీవితాల్లో అనవసరంగా జోక్యం చేసుకుంటున్న 1500 చట్టాలను ప్రభుత్వం రద్దు చేసింది. సులభతర వ్యాపారానికి, జీవనానికి అవరోధంగా ఉన్న 30,000 నిబంధనలను తొలగించింది.

సమ్మిళిత అభివృద్ధి కోసం గడిచిన ఎనిమిదేళ్లలో భారత్ కృషి చేసిన వేగం, అది సాధించిన స్థాయి ప్రపంచంలో మరెక్కడా సరిపోలేదు. నేటి భారతదేశం సంస్కరణలను బలవంతంగా కాకుండా, అంకిత భావంతో చేపడుతోంది. వచ్చే పాతికేళ్ళకోసం ఒక బ్లూ ప్రింట్ సిద్ధం చేస్తోంది. మన విధాన రూపకల్పన ప్రజలనాడి ఆధారంగా జరుగుతుంది. మరింత మంది ప్రజల మాటలు మనం వింటాం. వాళ్ళ అవసరాలూ, ఆకాంక్షలూ అర్థం చేసుకుందాం. ప్రజాకర్షక సెంటిమెంట్ వలన వచ్చే వత్తిడితో విధానాల రూపకల్పన జరగకుండా చూశాం. ■

# ఎక్స్ ప్రెస్ వేతో త్వరితమవనున్న అభివృద్ధి




ఎక్స్ ప్రెస్ వే కేవలం రెండు ప్రదేశాల మధ్య దూరం తగ్గించటమే కాదు, తన ద్వారా కొత్త అభివృద్ధి గాథను మోసుకెళుతుంది. అందుకే ఎక్స్ ప్రెస్ వే తో పెరిగేది వాహన చక్రాల వేగమే కాదు, పరిసర ప్రాంతాల ఆర్థికాభివృద్ధి కూడా. ఒకప్పుడు బీడు భూములు, కుంటలు, లోయలతో గుర్తింపు పొందిన బుందేల్ ఖండ్ ప్రాంతం ఇప్పుడు ఈ తరహా అభివృద్ధితో వేగం పుంజుకుంది. అది కెన్ – బేత్వా అనుసంధాన ప్రాజెక్ట్ కావచ్చు, జులై 16 న ప్రారంభించిన ఎక్స్ ప్రెస్ వే రూపంలో కొత్త ఆర్థికాభివృద్ధికి ఇచ్చిన వేగం కావచ్చు, బుందేల్ ఖండ్ ఇంకెంత మాత్రమూ విస్మృత ప్రాంతం కాదు, దేశ అభివృద్ధి వేగంతో దీటుగా ఉంది.

శ్రీరాముడు బుందేల్ ఖండ్ గుండా వెళ్ళాడంటారు. మాతృభూమి కోసం ప్రాణాలర్పించిన అల్హా ఉదాల్, మహారాజా ఛత్రసాల, లక్ష్మీబాయ్ లాంటి ఎంతోమంది యోధులకు జన్మనిచ్చిన నేల ఇది. ఇసూరి, కవి పద్మాకర్, తులసీదాస్, మైథిలీ శరణ్ గుప్త, డాక్టర్ హరిసింగ్ గౌర్ లాంటి పేరుమోసిన ప్రముఖులతో గుర్తింపు పొందిన ఈ నేలే మేజర్ ధ్యాన్ చంద్ లాంటి హాకీ వీరుణ్ణి అందించింది. కానీ, బుందేల్ ఖండ్ ఎంతోకాలంగా వెనుకబడిన ప్రాంతంగానే ఉండిపోయింది.

అయితే, ఇప్పుడా గుర్తింపు మారిపోతోంది. ప్రధాని మోదీ అంకితభావమే అందుకు కారణం. నీటిపారుదల ప్రాజెక్టులకు ఆమోదముద్ర వేశాక హర్ ఘర్ జల్, రక్షణ రంగ కారిడార్, కెన్-బెత్వా లింక్ తోబాటు బుందేల్ ఖండ్ ఎక్స్ ప్రెస్ వే ను ప్రధాని బహుమతిగా ఇచ్చారు. జులై 16 న జలౌన్ ప్రాంత కైతేరి గ్రామం దగ్గర ప్రారంభించారు. ఈ నాలుగు వరుసల హైవే చిత్రకూట్ (ఎన్.హెచ్-35), బాందా, మహోబా, హమీర్ పూర్, జలౌన్, ఔరయా, ఎటావా ను అనుసంధానం చేస్తుంది.

ఎటావాలోని ఎక్స్ ప్రెస్ వే కుద్రైల్ దగ్గర లక్నో-ఆగ్రా ఎక్స్ ప్రెస్ వే లో కలుస్తుంది. ప్రధాని నరేంద్ర మోదీ ఈ ఎక్స్ ప్రెస్ వే కి 2020 ఫిబ్రవరి 29 న శంకుస్థాపన చేశారు. రికార్డు సమయంలో కేవలం 28 నెలల్లో దీన్నిపూర్తి చేసి ప్రారంభించిన సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ "బుందేల్ ఖండ్ ఎక్స్ ప్రెస్ వే వలన చిత్రకూట్ నుంచి ఢిల్లీ ప్రయాణ సమయం 3-4 గంటలు తగ్గింది. కానీ, దాని లాభాలు అంతకంటే చాలా ఎక్కువ" అన్నారు. ఈ ఎక్స్ ప్రెస్ వే కేవలం వాహన చక్రాల వేగం పెంచటానికే కాదు, మొత్తం బుందేల్ ఖండ్ ప్రాంత పారిశ్రామికాభివృద్ధిని వేగవంతం చేస్తుంది. ఈ ఎక్స్ ప్రెస్ వే కి ఇరువైపులా అనేక పరిశ్రమలు ఏర్పాటు కాబోతున్నాయి. గిడ్డంగులు, శీతల గిడ్డంగులు నిర్మించబోతున్నారిక్కడ.

# ఉత్తరప్రదేశ్ ఇప్పుడు దేశంలో అత్యధిక ఎక్స్ ప్రెస్ వే లు ఉన్న రాష్ట్రం




## కనెక్టివిటీ మెరుగుపడటంతో బాటు ఆర్థికాభివృద్ధికి ప్రోత్సాహం

- 296 కిమీ నాలుగు లేన్ల బుందేల్ ఖండ్ ఎక్స్ ప్రెస్ వే నిర్మాణానికి రూ.14,850 కోట్లు ఖర్చయింది. ప్రధాని మోదీ 2020 ఫిబ్రవరిలో శంకుస్థాపన చేశారు. దీన్ని ముందు ముందు ఆరు లేన్లకు పెంచవచ్చు.
- ఈ ఎక్స్ ప్రెస్ వే నిర్మాణ లక్ష్యం 36 నెలలు కాగా కేవలం 28 నెలల్లో పూర్తయింది. బాందా, జలౌన్ జిల్లాల్లో ఎక్స్ ప్రెస్ వే పక్కనే పారిశ్రామిక కారిడార్ నిర్మాణం కూడా మొదలైంది.

### వాడకంలో 1225 కిమీ ఎక్స్ ప్రెస్ వే

పూర్వాంచల్ రూపురేఖల్ని మార్చేసిన పూర్వాంచల్ ఎక్స్ ప్రెస్ వే 341 కిమీ తో రాష్ట్రంలోనే పొడవైనది. ● ఆగ్రా-లక్నో ఎక్స్ ప్రెస్ వే 302 కిమీ ● యమునా ఎక్స్ ప్రెస్ వే 165 కిమీ. ● ఢిల్లీ-మీరట్ ఎక్స్ ప్రెస్ వే 96 కిమీ ● నోయిడా-గ్రేటర్ నోయిడా ఎక్స్ ప్రెస్ వే 25 కిమీ

### నిర్మాణంలో ఉన్న ఎక్స్ ప్రెస్ వే 1974 కిమీ

గోరఖ్ పూర్ లింక్ ఎక్స్ ప్రెస్ వే 91 కిమీ ● గంగా ఎక్స్ ప్రెస్ వే 594 కిమీ ● లక్నో-కాన్పూర్ ఎక్స్ ప్రెస్ వే 63 కిమీ ● ఫుజియాబాద్-కాన్పూర్ ఎక్స్ ప్రెస్ వే 380 కిమీ ● గోరఖ్ పూర్-సిలిగురి ఎక్స్ ప్రెస్ వే 519 కిమీ ● ఢిల్లీ-సహరాన్ పూర్-డెహ్రాడూన్ ఎక్స్ ప్రెస్ వే 210 కిమీ ● ఘాజిపూర్-బలియా-మంజీఘాట్ ఎక్స్ ప్రెస్ వే 117 కిమీ

## ఆధునిక సౌకర్యాలతో కూడిన బుందేల్ ఖండ్ ఎక్స్ ప్రెస్ వే

- ఈ ఎక్స్ ప్రెస్ వే ఇరువైపులా 110 మీటర్ల రైట్ ఆఫ్ వే నిర్మించారు. అక్కడ సౌర విద్యుత్ ఉంటుంది. ప్రవేశానికి, దిగిపోవటానికి 13 పాయింట్లున్నాయి.
- ఈ దారిలో కీలకమైన నాలుగు రైల్వే ఓవర్ బ్రిడ్జీలు, 19 ఫ్లై ఓవర్లు, 224 అండర్ పాస్ లు కట్టారు. నాలుగు చోట్ల పెట్రోల్ స్టేషన్లు, ప్రజా సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారు. వీటితోబాటు స్థానికుల కోసం సర్వీస్ రోడ్లు నిర్మిస్తున్నారు.
- ఎక్స్ ప్రెస్ వే ప్రాంతమంతా చిక్కగా చెట్ల పెంపకం చేపడతారు. ఇన్వెస్ట్ మెంట్ పార్కులు, ఫాక్టరీలు ఏర్పాటవుతాయి. మొత్తం ఉత్తరప్రదేశ్ ఆకాంక్షలను దేశ ఆకాంక్షలను ఈ బుందేల్ ఖండ్ ఎక్స్ ప్రెస్ వే వేగవంతం చేస్తుందని భావిస్తున్నారు. ఎక్స్ ప్రెస్ వే ప్రయాణీకుల భద్రతకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

## రవాణా పద్ధతుల్లో 'పెద్ద నగరాల హక్కు' దృక్పథంలో మార్పు

ఆధునిక రవాణా సౌకర్యాల కల్పనలో తొలి హక్కు ప్రధాన నగరాలదే అనే అభిప్రాయం ఒకప్పుడు ఉండేది. అది అన్నీ సౌకర్యాలూ ఉండే ముంబై, చెన్నై, కోల్ కతా, బెంగళూరు, హైదరాబాద్ లేదా ఢిల్లీ కావచ్చు. కానీ గత ఎనిమిదేళ్లలో ప్రభుత్వ ఆలోచన మారింది. ఉత్తరప్రదేశ్ దీనికో ఉదాహరణ. బుందేల్ ఖండ్ ఎక్స్ ప్రెస్ వే చిత్రకూట్, బాందా, మహోబా, హమీర్ పూర్, జలౌన్, ఔరయా, ఎటావా ను అనుసంధానం చేస్తుంది. పూర్వాంచల్ ఎక్స్ ప్రెస్ వే లక్నోను బారాబంకీ, అమేథి, సుల్తాన్ పూర్, అయోధ్య, అంబేద్కర్ నగర్, అజంఘర్, మావు, గహాజీపూర్ ను కలుపుతుంది. అంబేద్కర్ నగర్, సంత్ కబీర్ నగర్, ఆజమ్ ఘర్ ను గోరఖ్ పూర్ లింక్ ఎక్స్ ప్రెస్ వే కలుపుతుంది. మీరట్, హాపూర్, బులంద్ షహర్, అమ్రోహా, బదౌన్, షాజహాన్ పూర్, హారదోయ్, ఉన్నావ్, రాయ్ బరేలి, ప్రతాప్ ఘర్, ప్రయాగ రాజ్ లను కొత్తగా కట్టిన గంగా ఎక్స్ ప్రెస్ వే కలుపుతుంది.

బుందేల్ ఖండ్ ఎక్స్ ప్రెస్ వే వలన ఈ ప్రాంతంలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు నెలకొల్పటం సులభం. కొత్త మార్కెట్లకు వ్యవసాయ ఉత్పత్తుల రవాణా కూడా సులభం. బుందేల్ ఖండ్ లో నిర్మిస్తున్న డిఫెన్స్ కారిడార్ కూడా ఎంతగానో సహాయపడుతుంది. ఒక మాటలో చెప్పాలంటే ఈ ఎక్స్ ప్రెస్ వే బుందేల్ ఖండ్ ను స్వయం ఉపాధి, కొత్త అవకాశాల వంటి అన్ని రకాల అభివృద్ధితో అనుసంధానం చేస్తుంది. ■




## పిఎం దక్ష్ పథకం

# నైపుణ్యం నుంచి ఉద్యోగం దాకా..

సమానత్వం అనేది విలువ, హక్కు కూడా. అయినప్పటికీ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ సమాజంలో అధిక భాగం సమానత్వపు ప్రయోజనానికి దూరంగా ఉంది. ఈ వర్గానికి అందాల్సిన అన్నీ కేంద్ర ప్రభుత్వ పథకాలూ అందలేదు. ప్రధాని నరేంద్ర మోదీ 2014 లో దేశ బాధ్యతలు స్వీకరించాక అంత్యోదయ సూత్రాన్ని అనుసరిస్తూ, ప్రతి పథకం ప్రయోజనాలూ సమాజంలోని చిట్టచివరి వ్యక్తికి అందేట్టు చేశారు. 2021 ఆగస్టు 7న ప్రధానమంత్రి 'దక్ష్ యోజన' ఒక కొత్త ప్రారంభానికి నాంది పలికింది. చెత్త ఏరుకునేవాళ్లకు, వెనుకబడిన తరగతులకు, షెడ్యూల్డ్ కులాలకు, డీ-నోటిఫైడ్ గిరిజన తెగలు, ఆర్థికంగా వెనుకబడిన లక్షిత వర్గాలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వటం దీని లక్ష్యం. ఐదేళ్లలో 2.7 లక్షల మంది యువతకు లబ్ధి చేకూర్చటం ఈ పథకం ఉద్దేశ్యం.

ఈరోజు అత్యవసరంగా దృష్టిపెట్టాల్సిన అంశం నైపుణ్యాభివృద్ధి. స్కిల్ డెవలప్‌మెంట్ మిషన్, జాతీయ విద్యా విధానం రూపుదిద్దటంలో ప్రధాన లక్ష్యం యువతలో విద్య, నైపుణ్యాభివృద్ధి ప్రోత్సహించటమే. అయితే, ఇప్పటికీ సమాజంలో ఒక వర్గానికి నైపుణ్యాభివృద్ధిలో ప్రాధాన్యం లేదు. ఈ వర్గం వారి ఆర్థికాభివృద్ధి కలను సాకారం చేయటానికి ప్రధాన మంత్రి దక్ష్ యోజన ప్రారంభమైంది. ఈ వర్గం కోసం నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాన్ని నాలుగు విభాగాలుగా విభజించారు.

**మొదటిది:** గ్రామీణ చేతివృత్తి పనివారికి, పారిశుద్ధ్య పనివారికి నైపుణ్యం పెంపు, పునర్ నైపుణ్య శిక్షణ ద్వారా డిజిటల్ అక్షరాస్యత అందించటం. దీంతోబాటు వాళ్ళకు కుండల తయారీ, నేత, వడ్రంగం, ఇంటిపనిలో కూడా శిక్షణ ఇస్తారు. ఈ శిక్షణ కార్యక్రమం వ్యవధి 32 నుంచి 80 గంటలు.

**రెండవది:** స్వల్ప కాలిక శిక్షణ కింద 200 నుంచి 600 గంటల శిక్షణ ఇస్తారు. టైలరింగ్, ఫర్నిచర్ తయారీ, ఆహార శుద్ధి లాంటి విభాగాలలో స్వయం ఉపాధికి వీలుగా 6 నెలలు శిక్షణ ఉంటుంది.

# ప్రధానమంత్రి దక్ష్ యోజన కింద తీసుకున్న చొరవలు

- సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ 'ప్రధానమంత్రి దక్ష్ పోర్టల్' ను, ప్రధాన మంత్రి దక్ష్ మొబైల్ యాప్ ను ఈ పథకానికి సంబంధించిన పూర్తి సమాచారంతో ప్రారంభించింది. ఆసక్తి ఉన్నవారు గూగుల్ ప్లే స్టోర్ నుంచి మొబైల్ యాప్ పిఎం దక్ష్ ను డౌన్ లోడ్ చేసుకొని pmdaksh.dosje.gov.in లో స్వయంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.
- దరఖాస్తుదారు భారతదేశంలో శాశ్వత నివాసి అయి ఉండాలి. వయసు 18-45 ఏళ్ల మధ్య ఉండాలి.
- దరఖాస్తు దారు షెడ్యూల్డ్ కులం, లేదా షెడ్యూల్డ్ జాతి లేదా వెనుకబడిన తరగతి, ఆర్థికంగా వెనుకబడిన, లేదా సఫాయి కర్మచారీ, సంచార జాతులవారై ఉండాలి.
- దరఖాస్తుదారు ఇతర వెనుకబడిన తరగతులకు చెందిన వాడైతే కుటుంబ వార్షికాదాయం 3 లక్షల లోపు ఉండాలి.
- దరఖాస్తుదారు ఆర్థికంగా వెనుకబడిన వర్గానికి చెందిన వాడైతే కుటుంబ వార్షికాదాయం లక్ష లోపు ఉండాలి.
- ఈ పథకం లబ్ధి పొందటానికి దరఖాస్తుదారులు ఎలాంటి రుసుమూ చెల్లించనక్కర్లేదు. దీని లబ్ధి ఒకసారి మాత్రమే పొందే వీలుంది.
- శిక్షణ పొందినవారికి ఇచ్చే సర్టిఫికెట్ ఆధారంగా ఉపాధి అవకాశాలు పొందటంలో సాయపడుతుంది.

## పిఎం దక్ష్ పోర్టల్: సమాచారంతో బాటు పర్యవేక్షణ

- షెడ్యూల్డ్ కులాలు, వెనుకబడిన తరగతులు, సఫాయీ కర్మచారీల నైపుణ్యాభివృద్ధి సమాచారమంతా పిఎం దక్ష్ పోర్టల్ లో ఒకే చోట లభిస్తుంది.
- పైగా, ఏ లబ్ధిదారు అయినా తనకు దగ్గరలో జరుగుతున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ గురించి ఒక్క క్లిక్ లో తెలుసుకునే వీలుంది. తన పేరు నమోదు చేసుకోవచ్చు. తన వ్యక్తిగత సమాచారాన్నీ, డాక్యుమెంట్లనూ అప్ లోడ్ చేయవచ్చు.
- శిక్షణ తీసుకుంటున్నవారి హాజరును ముఖ్యం, కళ్ల స్కానింగ్ ద్వారా నమోదు చేసే వీలుంది.
- శిక్షణ కాలంలో పర్యవేక్షణ కోసం ఫోటోలు, వీడియోలు వాడతారు.
- సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ కింద ఉన్న మూడు కార్పొరేషన్లు ఈ పథకాన్ని అమలు చేస్తాయి. అవి: జాతీయ షెడ్యూల్డ్ కులాల ఆర్థికాభివృద్ధి సంస్థ, జాతీయ వెనుకబడిన తరగతుల ఆర్థికాభివృద్ధి సంస్థ, జాతీయ సఫాయి కర్మచారీల ఆర్థికాభివృద్ధి సంస్థ

## పిఎం దక్ష్ యోజన ప్రయోజనాలు



**చేతివృత్తులవారు:** తమ వ్యాపారంలో శిక్షణ పొందటం, మరింత ఆదాయం సంపాదించుకోవటం



**మహిళలు:** స్వయం ఉపాధి పొందవచ్చు. కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసుకోవచ్చు.



**లక్షిత వర్గాల యువత:** దీర్ఘకాల శిక్షణతో ప్రావీణ్యం సంపాదించి మెరుగైన ఉద్యోగాన్నిచ్చే వృత్తిలో చేరవచ్చు

**మూడవది:** వ్యాపార ఆలోచనాధోరణి ఉన్న షెడ్యూల్డు కులాలు, ఇతర వెనుకబడిన తరగతులవారికి వ్యాపారాభిలాషుల అభివృద్ధి కార్యక్రమం ద్వారా నైపుణ్య శిక్షణ ఇస్తారు. ఈ కార్యక్రమ వ్యవధి 80-90 గంటలు, లేదా 10 నుంచి 15 రోజులు.

**నాలుగోది:** మార్కెట్లో డిమాండ్ ఉన్న ప్రొడక్షన్ టెక్నాలజీ, ప్లాస్టిక్ ప్రాసెసింగ్, దుస్తుల తయారీ టెక్నాలజీ, ఆరోగ్యరక్షణ రంగం తదితర అంశాలలో దీర్ఘకాల కార్యక్రమం ద్వారా శిక్షణ. దీని వ్యవధి 5 నెలలు లేదా అంతకంటే ఎక్కువ, లేదా ఏడాది (1000 గంటలు). ఈ పథకం కింద శిక్షణార్థులకు స్టైపెండ్ కూడా ఇస్తారు. నైపుణ్యం పెంపు, పునర్ నైపుణ్య శిక్షణ తీసుకునేవారి హాజరు 80% ఉంటే రూ.2500 ఇస్తారు. వ్యాపారాభిలాషుల అభివృద్ధి కార్యక్రమం కింద కనీసం 80% హాజరు ఉంటే, రోజుకు రూ.100 చొప్పున ఇస్తారు. షెడ్యూల్డు కులానికి చెందిన శిక్షణార్థుడికి స్వల్పకాలిక, దీర్ఘకాలిక శిక్షణా కార్యక్రమాలకు నెలకు రూ.1500 చొప్పున ఇస్తారు. ■



# నా మిత్రుడు, షింజో అబే

భారత పౌర పురస్కారం 'పద్మభూషణ్' గ్రహీత, జపాన్ మాజీ ప్రధాని షింజో అబే అకాల మరణంతో ప్రపంచం అద్భుతమైన ఒక అంతర్జాతీయ నేతను కోల్పోయింది. జపాన్ ను మెరుగైన దేశంగా తీర్చిదిద్దటానికి తన జీవితాన్ని అంకితం చేసిన సమర్థుడైన పాలకుడు ఆయన. షింజో అబే పట్ల ఉన్న గౌరవానికి చిహ్నంగా ఆయన చనిపోయిన మారుసటి రోజు జులై 9న భారత ప్రభుత్వం ఒక రోజు సంతాప దినం పాటించింది. ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలోనే షింజో అబే తో ఆయన మైత్రి ప్రారంభమై క్రమంగా పెరుగుతూ వచ్చింది. ప్రధాని మోదీ తన మిత్రుడు షింజో అబే మరణానంతరం ఆయన గురించి ఒక ఉద్విగ్నభరితమైన బ్లాగ్ పోస్ట్ రాశారు.

షింజో అబే ఒక అసాధారణమైన జపాన్ నాయకుడు, అంతర్జాతీయ రాజనీతిజ్ఞుడు, భారత్-జపాన్ స్నేహానికి చిహ్నం - ఇప్పుడు మన మధ్య లేరు. జపాన్, ప్రపంచం ఒక పెద్ద దార్శనికుణ్ణి, నేనొక ప్రియమిత్రుణ్ణి కోల్పోయాం.

గుజరాత్ ముఖ్యమంత్రిగా 2007లో జపాన్ వెళ్ళినప్పుడు నేను ఆయనను మొదటిసారిగా కలుసుకున్నా. మొదటి సమావేశంలోనే మా స్నేహం అధికారిక ప్రోటోకాల్ శృంఖలాలు తెంచుకుంది.

క్యోటోలో తోజీ ఆలయ సందర్శన, షింకన్సేన్ రైలు ప్రయాణం, అహమ్మదాబాద్ లో సబర్మతీ ఆశ్రమ సందర్శన, కాశీలో గంగా హారతి, టోక్యోలో విస్తృతమైన తేనేటి విందు.. ఇలా మా జ్ఞాపకాల జాబితా చాలా సుదీర్ఘమైనది.

యమనషి లోని తన సొంత ఇంటికి నన్ను ఆహ్వానించటం, ఫూజీ పర్వత సానువుల్లో తిరగటం నేను మరువలేని జ్ఞాపకం.

2007-2012 మధ్య ఆయన ప్రధానమంత్రిగా లేని కాలంలోనూ, ఇంకా చెప్పాలంటే ఈ మధ్యనే 2020 తరువాత కూడా వ్యక్తిగతంగా మా మధ్య బంధం చాలా బలంగా ఉంది.

అబే శాన్ తో ప్రతి సమావేశమూ మేధస్సుకు ప్రేరణగా నిలిచేది. ఎప్పుడూ సరికొత్త ఆలోచనలతో ఉండేవాడు. పాలన, ఆర్థిక వ్యవహారాలు, సంస్కృతి, విదేశాంగ విధానం లాంటి అనేక అంశాల మీద ఆయనకు అమూల్యమైన అభిప్రాయాలు ఉండేవి.

గుజరాత్ ఆర్థిక నిర్ణయాలలో ఆయన సలహాలు నాకు స్ఫూర్తినిచ్చాయి. జపాన్ తో గుజరాత్ భాగస్వామ్యం చురుగ్గా సాగటానికి ఆయన అండగా నిలిచారు.

ఆ తరువాత కాలంలో భారత్-జపాన్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కనీవినీ ఎరుగని రీతిలో మార్చటానికి ఆయనతో కలిసి పని చేయటం నాకు ప్రతిష్ఠాత్మకం. అంతంత మాత్రంగా ఉన్న ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాన్ని విస్తృతంగా, సమగ్రంగా తీర్చిదిద్దటంలో అబే శాన్ చేసిన సాయం మరువలేనిది. అది ప్రతి రంగాన్నీ ప్రభావితం చేయటంతోబాటు రెండు దేశాలకూ అత్యంత కీలకంగా మారి ఈ ప్రాంత భద్రతకూ దోహదం చేసింది. రెండు దేశాల ప్రజలకూ, ప్రపంచానికీ ఈ బంధం ఆయన దృష్టిలో కూడా ఎంతో కీలకం. వాళ్ళ దేశానికి చాలా క్లిష్టమైనప్పటికీ, భారత్ తో పౌర అణు ఒప్పందం మీద చర్చించటంలో ఆయన చాలా పట్టుదలతో వ్యవహరించారు. భారత్ లో హైస్పీడ్ రైలు ఒప్పందం షరతులలోనూ ఆయన ఉదారంగా వ్యవహరించారు. స్వతంత్ర భారతదేశపు అత్యంత ముఖ్యమైన మైలురాళ్లలో జపాన్ కూడా పక్కనే ఉండేలా చూస్తూ నవ భారతదేశం ఎదుగుదల వేగవంతం కావటానికి దోహదపడ్డారు.

భారత్-జపాన్ సంబంధాలలో ఆయన పాత్రకు గుర్తింపుగా 2021 లో ఆయనకు ప్రతిష్ఠాత్మక పద్మ విభూషణ్ పురస్కారం ఇచ్చి గౌరవించాం.

ప్రపంచంలో వస్తున్న అనేక సంక్లిష్టమైన మార్పుల పట్ల అబే శాన్ కు లోతైన అవగాహన ఉంది. ఆయన దార్శనికత ఎప్పుడూ చాలా ముందస్తు ఆలోచనలతో ఉండేది. రాజకీయాలు, సమాజం, ఆర్థిక వ్యవస్థ, అంతర్జాతీయ సంబంధాలు అంచనావేసి తగిన నిర్ణయాలు తీసుకోగలిగేవారు. స్పష్టమైన, సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోగలగటం అందువల్లనే సాధ్యమయ్యేది. తన ప్రజలను, ప్రపంచాన్ని సైతం వెంట నడిపించుకుపోగల అరుదైన ద్రష్ట ఆయన. దూరదృష్టితో కూడిన విధానాలు, ఆయన ఆర్థిక తత్వం, జపాన్ ఆర్థికవ్యవస్థను చైతన్యవంతం చేసి ప్రజల్లో నవకల్పనల స్ఫూర్తిని, వ్యాపార దక్షతను రగిల్చాయి.

మనకు ఆయన ఇచ్చిన అతిగొప్ప వారసత్వమే పెద్ద బహుమతి. అందుకు ప్రపంచం ఎప్పుడూ ఆయనకు ఋణపడి ఉంటుంది. మార్పులను ముందే అంచనావేసి దీటుగా ఎదుర్కొడ్డటం ఆయన మనకు నేర్పిన నాయకత్వ లక్షణం. చాలామంది కంటే ముందే 2007 లో ఆయన భారత పార్లమెంటులో చేసిన ప్రసంగం ఇండో పసిఫిక్ ప్రాంతం ఒక సమకాలీన రాజకీయ వ్యూహాత్మక ఆర్థిక వాస్తవికతగా ఎదగటానికి ప్రాతిపదిక అయింది. ఈ శతాబ్దంలో ప్రపంచాన్ని తీర్చిదిద్దటంలోనూ కీలకమవుతుందనే భావన కల్పించగలిగారు.

సుస్థిరమైన, సురక్షితమైన, శాంతియుతమైన, సుసంపన్నమైన భవిష్యత్తుకోసం ఒక నిర్మాణాన్ని తీర్చిదిద్దటంలో ఆయన ముందున్నారు. అందులో ఆయన నమ్మిన విలువలకు ఎంతగానో ప్రాధాన్యమిచ్చారు. సార్వభౌమత్వం పట్ల గౌరవం, ప్రాంతీయ సమగ్రత, అంతర్జాతీయ చట్టాలకు కట్టుబడి ఉండటం, అంతర్జాతీయ సంబంధాలకు ప్రాధాన్యమిస్తూ సమానత్వ సూత్రాలకు కట్టుబడటం ఆర్థికపరమైన అంశాలలో సంపద పంచుకోవటం లాంటివి ఆయన వ్యక్తిత్వాన్ని, నాయకత్వాన్ని తెలియజెబుతాయి.

క్వాడ్, ఆసియాన్ ఆధ్వర్యంలోని వేదికలు, ఇండో పసిఫిక్ మహాసముద్రాల చొరవ , ఇండో పసిఫిక్ లో భారత్-జపాన్ అభివృద్ధి సహకారం, వైపరీత్యాల నుంచి కోలుకునే మౌలిక సదుపాయాల సంకీర్ణం కూడా ఆయన వల్ల లబ్ధి పొందాయి. ఎలాంటి హడావిడీ లేకుండా నిశ్శబ్దంగా ఇంటా బయటా మెప్పు పొందిన నాయకుడాయన. ఇండో పసిఫిక్ ప్రాంతమంతటా రక్షణ, అనుసంధానతల్లో, మౌలిక సదుపాయాలు, సుస్థిరత జపాన్ వ్యూహాత్మక పాత్రను ఆయన గణనీయంగా మార్చివేశారు. అందుకే ఈ ప్రాంతమంతా దాని భవితవ్యం మీద మరింత ఆశాజనకంగానూ, ప్రపంచం అత్యంత విశ్వాసంతోనూ ఉన్నాయి.

ఈ ఏడాది మే లో నా జపాన్ పర్యటన సందర్భంగా అబే శాన్ ను కలిసే అవకాశం వచ్చింది. అంతకుముందే ఆయన భారత్-జపాన్ సంఘానికి అధ్యక్షులయ్యారు. ఎప్పట్లాగే బాగా హుషారుగా నవ్వుతూ చలాకీగా ఉన్నారు. భారత్-జపాన్ స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేయటం మీద ఆయనకు సరికొత్త ఆలోచనాలున్నాయి. ఆరోజు ఆయనకు వీడ్కోలు చెప్పినప్పుడు అదే మా ఆఖరి సమావేశమవుతుందని ఊహించలేకపోయా.

ఆయన సహృదయతకు, తెలివితేటలకు, ఔదార్యానికి, స్నేహానికి, మార్గదర్శకానికి ఎప్పటికీ ఋణపడి ఉంటా. ఆయన లేని లోటు పూడ్చలేనిది.

భారతదేశంలో మనం సొంత మనిషిని కోల్పోయిన విషాదంలో మునిగిపోయాం. ఆయన మనల్ని హృదయ పూర్వకంగా కౌగిలించుకున్నారు. ప్రజలను స్ఫూర్తిమంతుల్ని చేయటమనే ఇష్టమైన పనిలో ఉండగానే ఆయన ప్రాణాలు విడిచారు. ఆయన జీవితం అర్థాంతరంగా ముగిసినా ఆయన వారసత్వం మాత్రం ఎప్పటికీ నిలిచి ఉంటుంది.

భారత దేశ ప్రజల తరపున, నా తరపున జపాన్ ప్రజలకు నా హృదయ పూర్వక శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను. ముఖ్యంగా ఆయన శ్రీమతి అకీ అబే కి కుటుంబ సభ్యులకు నా సానుభూతి. ఓం శాంతి. ■




**PMO India** @PMOIndia · 2d
दुनिया के लिए 21वीं सदी भारत की सदी है।

और भारत के लिए ये सदी कर्तव्यों की सदी है।

हमें इसी सदी में, अगले 25 सालों में नए भारत के स्वर्णिम लक्ष्य तक पहुँचना है।

इन लक्ष्यों तक हमें हमारे कर्तव्य ही लेकर जाएंगे।

इसलिए, ये 25 साल देश के लिए कर्तव्य पथ पर चलने के साल हैं: PM



**Rajnath Singh** @rajnathsin...
The 'Dunagiri' will be a world class stealth frigate with multidimensional capabilities to destroy enemies from sea, sky, and underwater.

The successful launch of 'Dunagiri' has helped in realizing the Nation's quest for self-reliance with regard to warship



**Amit Shah** @AmitShah
Matter of immense pride for every Indian, especially the people of Gujarat that India's first UNESCO World Heritage City, Ahmedabad has now been included in the list of "World's 50 Greatest Places of 2022" by Time Magazine.

Congratulations to everyone!

Since 2001, @NarendraModi Ji's visionary ideas laid the foundation for creating the world-class infrastructure in Gujarat.

Be it Sabarmati riverfront or Science city, Ahmedabad, Modi Ji has always stressed upon creating next-gen infrastructure and making India future ready.



**Nitin Gadkari** @nitin_gadkari
GoI under the visionary leadership of Hon'ble PM Shri @narendramodi Ji is bringing the connectivity gap in the country each day and transforming #NewIndia by building excellent infrastructure capacities.
#PragatiKaHighway #GatiShakti



**Ashwini Vaishnaw** @Ashwini...
गुजरात में श्री अंबाजी माताजी शक्तिपीठ और जैन समाज के तीर्थ स्थल तारंगा के श्रद्धालुओं एवं आबू, राजस्थान के पर्यटकों को अब रेल सुविधाओं का लाभ मिलेगा।
इस महत्वपूर्ण निर्णय के लिए पीएम @narendramodi जी का हार्दिक आभार।



**G Kishan Reddy** @kishanred...
Commemorating India's 75 years of Independence & as part of Azadi ka Amrit Kaal, #Cabinet chaired by PM Sh @NarendraModi decided that for next 75 days starting 15th July 2022, citizens above 18 years of age will be given booster doses free of cost
#AmritMahotsav
#CabinetDecisions

## I2U2 agenda is progressive, practical: Modi



Prime Minister Narendra Modi addressing the I2U2 virtual Summit in New Delhi on Thursday

**SHINZO ABE 1954-2022** Prime Minister Narendra Modi on the passing of Japan's outstanding leader

## MY DEAR FRIEND, ABE SAN



Narendra Modi



His far-reaching policies – Abenomics – reinvigorated the Japanese economy and reignited the spirit of innovation and entrepreneurship of his people

## Modi pushes for natural farming

## PM greets Islamic bloc nations on Id

## Our Policy is Driven by Conviction Not by Populist Compulsion: Modi


PM says India's recovery from the pandemic is reflective of people-centric policy



**Policy Plank**

## Prime Minister Narendra Modi inaugurates Deoghar Airport and other development projects worth over ₹16,800 crore





## Varanasi: PM to launch projects worth ₹558 cr

## Blessings of Goddess Kali always with India: PM Modi



## Cabinet approves rail line linking Rajasthan, Gujarat

ఆర్ఎన్ఐ దరఖాస్తు నంబర్ :
DELTEL/2020/78829
ఆగస్టు 1-15, 2022

న్యూ ఇండియా
సమాచార్
పక్షపత్రిక


RNI Registered No DELTEL/2020/78829, Delhi Postal License No DL(S)-1/3546/2020-22, WPP NO U (S)-94/2020-22, posting at BPC, Meghdoot Bhawan, New Delhi - 110 001 on 26-30 advance Fortnightly (Publishing July 19, 2022, Pages -56)

# విభజన విభీషక స్మృతి దివస్

**ఆగస్టు 14**

ప్రపంచంలో అత్యంత బాధాకరమైన విషయం తమ ప్రియమైనవారి నుంచి వేరుపడటం. దాదాపు ఏడు దశాబ్దాల క్రితం దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు అలాంటి బాధలోనే చాలామంది వేరు పడాల్సి వచ్చింది. ఆ సమయంలోభారత్, పాకిస్తాన్ లలో ఇరువైపులా చెలరేగిన హింసలో లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయారని, లక్షలాది మంది ఇళ్ళు కోల్పోయారని చెబుతారు. వారి గౌరవార్థం ప్రధాని నరేంద్ర మోదీ ఆగస్టు 14ను 'విభజన విభీషక స్మారక దినం'గా ప్రకటించారు. దీనివల్ల మన భావితరాలు వివక్ష, పగ అనే విషాన్ని నిర్మూలించే అవసరాన్ని గుర్తు చేసుకుంటారనే ఈ నిర్ణయం తీసుకున్నారు.

> 'విభజన విభీషక స్మృతి దివస్' సామాజిక వివక్ష, అసమానతలను నిర్మూలించడంతో పాటు ఐక్యత, సామరస్యత, మానవీయతల యొక్క ప్రాముఖ్యతను మనకు గుర్తు చేస్తూనే ఉంటుంది.
>
> నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి



**Editor**
**Jaideep Bhatnagar**, Principal Director General, Press Information Bureau, New Delhi

**Published & Printed by:**
**Satyendra Prakash**, Principal Director General, on behalf of **Central Bureau Of Communication**

**Published from:**
**Room No-278, Central Bureau Of Communication, 2nd Floor, Soochna Bhawan, New Delhi -110003**

**Printed at:**
Infinity Advertising Services Pvt. Ltd. FBD-one Corporate Park, 10th Floor, New Delhi- Faridabad Border, NH-1, Faridabad- 121003 (Haryana)

Telugu Vol. 3
Issue 03